WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం, 30 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 151
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా అంగన్‌వాడీ కేంద్రాలు

తొలి బడి అమ్మ ఒడి .. మలి బడి అంగన్‌వాడీ
సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క

భద్రాద్రి కొత్తగూడెం,మే29(సాక్ష్యం): తొలి బడి అమ్మ ఒడి అయితే... .. మలి బడి అంగన్‌వాడీ బడి అని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు,సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. జిల్లా పర్యటనలో

మిగతా 2 లో..



## 2న అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ

ధరణి కష్టాలు రిపీట్ కాకుండా భూమాత
భూసమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

ఖమ్మం,మే29(సాక్ష్యం): జూన్2 న భూమి లేని నిరుపేద రైతులు ఎవరైతే అసైన్డ్ భూములను సేద్యం చేస్తున్నారో వారికి పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మిగతా 2 లో..



దేశ భద్రత విషయంలో రాజకీయాలకు తావులేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సైన్యం విజయవంతంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించిందని కొనియాడారు. ఏఐసీసీ ఆదేశం మేరకు మేడ్చల్‌లో నిర్వహించిన జైహింద్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పహల్గాంలో ఉగ్రవాదులు అమాయకులను పొట్టనపెట్టుకున్నారని, సైన్యానికి మద్దతుగా జైహింద్ ర్యాలీలు నిర్వహించాలని ఏఐసీసీ ఆదేశించిందని, ఖర్గే, రాహుల్ ఆదేశాలతో జైహింద్ ర్యాలీ నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇవాళ సీఎంగా మీముందు ఉన్నానంటే అది మల్కాజ్‌గిరి ప్రజల చలవేనని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆపరేషన్ సిందూర్‌కు మద్దతు ఇచ్చామని, ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా నెక్లెస్ రోడ్డులో ర్యాలీ చేశాని తెలిపారు.

# అర్ధాంతరంగా యుద్ధం ముగింపా?



- మేము మోదీకి వీరతిలకం దిద్దిపంపాం
- ఆయన యుద్ధం మధ్యలో ఆపేశారు
- పాక్‌తో యుద్ధం అర్ధంతరంగా ఎందుకు ఆపారు?
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తడికి ఎందుకు తలొగ్గారు
- యుద్ధం ఆపి అఖిలపక్షానికి ఎందుకు చెప్పలేదు
- గుండెధైర్యం ఉన్నవారే యుద్ధాన్ని గెలిపిస్తారు
- ఇందిరాగాంధీ పాక్‌పై అలాగే గెలిచారు
- జైహింద్ ర్యాలీలో సిఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

మేడ్చల్,మే29(సాక్ష్యం): పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలను కున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. ఉగ్రవాదులను తుదముట్టించేవరకు సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు. ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో గురువారం జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి జైహింద్ యాత్ర కొనసాగింది. జై హింద్ యాత్ర అనంతరం నిజాంపేట కొలన్ గోపాల్‌రెడ్డి కన్వెన్షన్‌లో ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ.. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధంతరంగా ఆపేశారా అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తుచేశారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేశారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు

మిగతా 2 లో..

ఎమ్మెల్సీ కవిత మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. %దీ=హా%ను బీజేపీలో కలపాలని చూస్తున్నారని సంచలన కామెంట్స్ చేశారు. బీజేపీలో పార్టీని విలీనం చేయవద్దని చెప్పానని తెలిపారు. తనకు నీతులు చెబుతున్న బీఆర్ఎస్ నేతలు.. తెలంగాణ కోసం ఏం చేశారో చెప్పాలన్నారు. కేసీఆర్ నీడలో పని చేస్తున్న వాళ్లు.. తనపై ప్రతాపం చూపిస్తున్నారని విమర్శించారు. తనకు వెన్నుపోటు రాజకీయాలు చేయడం రాదన్నారు. పార్టీని బలోపేతం చేసే తీరు ఇదేనా అని కవిత ప్రశ్నించారు. తాను రాసిన లేఖను బయట పెట్టింది ఎవరో తేల్చాలన్నారు. కేసీఆర్‌లానే తాను ఎవరికి భయపడేది లేదని కవిత తేల్చి చెప్పారు.

# తారాస్థాయికి విభేదాలు

## ముదిరి పాకాన పడ్డ కేసీఆర్ కుటుంబ రాజకీయాలు

- కల్వకుంట్ల కుటుంబంలో రాజకీయ తుఫాన్
- బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేసే కుట్రలు
- తనపై లేనిపోని కథనాలు..పెయిడ్ ఆర్టికల్స్
- కొందరు నేతలు పనిగట్టుకుని విమర్శలు
- కేసీఆర్ మాత్రమే మా నాయకుడు
- ఆయనను నడిపించే మొగోళ్లా మీరు
- కేసీఆర్ తప్ప మరొకరి నాయకత్వాన్ని అంగీకరించం
- కేసీఆర్‌కు నోటీసులు వచ్చినా స్పందించని నేతలు
- కావాలనే నిజామబాద్‌లో నన్ను ఓడించారు
- నా జోలికి వస్తే.. నేనసలే మంచిదాన్ని కాదు
- కేసీఆర్ లక్ష్యంగా నిప్పలు చెరిగిన సోదరి కవిత




హైదరాబాద్,మే29(సాక్ష్యం): కెసిఆర్ కుటుంబ రాజకీయం ముదరి పాకాన పడింది. రాజీకయ తుఫాన్ చెలరేగింది. తీవ్ర వాయుగుండంగా మారింది. తీరం ఎక్కడ ఎలా దాటుతుందో కానీ..అలజడి సృష్టిస్తోంది. గాలిబుడగలా ఉన్న ఐక్యత పేలింది. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ హైజాక్ చేసి గుప్పిట్లో పెట్టుకున్న తీరుపై సోదరి కవిత బాంబు పేల్చారు. కెసిఆర్ నాయకత్వం తప్ప ఎవరి నాయకత్వాన్ని అంగీకరించేది లేదని సోదరుడు కెటిఆర్‌కు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీని ఇష్టారీతిన నడుపుతూ...బిజెపికి గొడుగు కిందకు చేరుస్తు న్నారంటూ

మిగతా 3 లో..

# ప్రజల్లోకి విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు

- రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి.. సేకరణ
- ధాన్యం సేకరణలో భద్రాద్రి, ఖమ్మం రికార్డు
- ఎప్పుడూ లేని విధంగా ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షలు
- అధికారులతో సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి




ఖమ్మం,మే29(సాక్ష్యం): అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మంలో ప్రభుత్వ పథకాల అమలుతీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా రానంత ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు. రికార్డు స్థాయిలో వస్తే.. అంతే స్థాయిలో సేకరిస్తున్నాం.

మిగతా 2 లో..

## ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

మూడ్రోజుల్లో ఇండియాకు రావాల్సిందే
మాజీ ఐపిఎస్ ప్రభాకర్ రావుకు ఆదేశం

న్యూఢిల్లీ,మే29(సాక్ష్యం): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులోఐపీఎస్ అధికారి, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంలో కాస్త ఊరట లభించింది. ఈ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్‌రావు.. ముందస్తు బెయిల్ కోసం సుప్రీంలో పిటిషన్ వేయగా.. గురువారం విచారణ జరిగింది. ప్రభాకర్ రావుకు తాత్కాలిక ముందస్తు

మిగతా 2 లో..

## యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్ అరెస్ట్

చెన్నై,మే29(సాక్ష్యం): యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్‌ను ఎన్ఐఏ అధికారులు అరెస్ట్ చేశారు. చెన్నై విమానాశ్రయంలో అధికారులు

మిగతా 3 లో..

# పులకరించిన ‘కృష్ణమ్మ’

- ‘మే’లోనే జూరాల ప్రాజెక్టుకు భారీ వరద
- వేసవికాలం ముగియకముందే నైరుతి
- రుతువపనాల ప్రవేశంతో భారీ వర్షాలు



హైదరాబాద్,మే29(సాక్ష్యం): వేసవికాలం ముగియకముందే నైరుతి పవనాలు తెలంగాణలోకి ప్రవేశించాయి. రుతువపనాల ప్రవేశంతో తెలంగాణలో భారీ వర్షాలు పడుతున్నాయి. అకాల వర్షాలకు తోడు వర్షాకాలం పడడంతో భారీ వరద పోటెత్తుతోంది. కృష్ణానదిలోకి వరద చేరుతుండడంతో జూరాల ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంటోంది. ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న జలాలతో జూరాల ప్రాజెక్టుకు వరద భారీగా చేరుతోంది. జూరాల ప్రాజెక్టుకు జలకళ ఏర్పడింది. ఈ వర్షాకాలం ఎగువ ప్రాంతాల్లో కురుస్తోన్న భారీ వర్షాలతో జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల జలాశయానికి భారీగా వరద నీరు

మిగతా 3 లో..

# కమిటీల నియామకానికి పచ్చ జెండా



## తెలంగాణ కాంగ్రెస్‌లో ఐదు కమిటీలు ఏర్పాటు

- లిస్ట్‌కు సుముఖంగా ఏఐసీసీ అధినాయకత్వం
- 22 మందితో పొలిటికల్ అఫైర్స్ కమిటీ
- 15మందితో అడ్వైజరీ కమిటీ ఏర్పాటు

హైదరాబాద్,మే29(సాక్ష్యం): తెలంగాణలో అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాదిన్నర అవుతున్నప్పటికీ మంత్రివర్గ విస్తరణ, కాంగ్రెస్ పార్టీలో కీలకమైన కమిటీల ఏర్పాటు చేయలేకపోయారు. దీని కోసం ఢిల్లీ వెళ్తున్నారు వస్తున్నారు కానీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఇన్ని రోజుల నిరీక్ష ఫలించింది. ముందుగా పార్టీలో కమిటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ముందుగా ఐదు కమిటీలు ఏర్పాటు చేస్తూ ఏఐసీసీ ముందడుగు వేసింది. దీంతో మిగతా వాటిపై కూడా ఆసక్తి ఏర్పడింది. 22 మందితో పొలిటికల్ అఫైర్స్ కమిటీ, 15మందితో అడ్వైజరీ కమిటీ, ఏడుగురితో డీలిమిటేషన్ కమిటీ, 16మందితో సంవిధాన్ బచావో ప్రోగ్రామ్ కమిటీ, ఆరుగురితో క్రమశిక్షణా చర్యల కమిటీ ఏర్పాటు చేస్తూ


మిగతా 2 లో..

## గద్దర్ అవార్డుల ప్రకటన

- ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ
- ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్
- ఉత్తమ నటిగా నివేదా థామస్
- ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్
- అవార్డుల వివరాలు ప్రకటించి జయసుధ, దిల్‌రాజ్
- ఇదొక గౌరవంగా భావిస్తున్నా: అల్లు అర్జున్
- గద్దర్ అవార్డులపై చిరంజీవి హర్షం
- అవార్డు దక్కిన వారికి శుభాకాంక్షలు

హైదరాబాద్,మే29 : గద్దర్ అవార్డుల విభాగంలో ఉత్తమ చిత్రంగా కల్కి, ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా నివేదా థామస్, ఉత్తమగాయనిగా శ్రేయా ఘోషల్ ఎంపికలయ్యారు. తెలంగాణ ప్రభుత్వం

మిగతా 3 లో..



# సంపాదకీయం

## కులమతాలే రాజకీయ ఎజెండా !

దశంలో కుల రాజకీయాలు మళ్లీ ఊపందుకున్నాయి. కులాల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నది మాత్రరం..అగ్రకులాల వారే. ఇతర కులాల వారికి ఓ బొక్కేసి...వారిపేరు చెప్పి అధికారం చెలాయిస్తున్నారు. అంతే తప్ప వారికి రాజ్యాధికారం మాత్రం అప్పగించడం లేదు. ఎస్సీ,ఎస్టీలకు అధికారం చెలాయించే పదవులు లేనేలేవు. రాష్ట్రపతిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్ము ఉన్నా... ఆ పదవి ఓ ఉత్సవ విగ్రహం లాంటిదే. పార్టీ అధ్యక్ష పదవులు మొదలు సిఎంలు, ప్రధానులు, ఇలా అంతా అగ్రకులాల పెత్తనమే నడుస్తోంది. బిసిలు, ఎస్సీలు, ఎస్టీలను కేవలం ఓటు బ్యాంక్ చేసుకుని రాజకీయాలు చేస్తూ..అధికార పెత్తనం చెలాయిస్తూ దేశాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టకుండా అడ్డుకుంటున్నారు. కులాల కుంపట్లు రగిల్చి సాధించేదేమీ లేదు. అవతల అన్ని దేశాలు అభివృద్ధిలో దూసుకుపోతుంటే మనం మాత్రం కులాలు, వర్గాలు అంటూ కొట్టుకు చస్తున్నాం. దీనికితోడు సిద్ధాంత నిబద్ధత లేని రాజకీయాలు సాగుతున్నాయి. విద్వేషాలు, విభేదాలతో రాజకీయాల్లో నెగ్గుకు కావడం కుదరదు. దేశంలో అనేక తప్పిదాలకు కారణమైన కాంగ్రెస్ ఇప్పుడు ఎదుటి పార్టీని విమర్శిస్తూ అధికరాం కోసం అర్రులు చాస్తోంది. ఇకపోతే అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతృత్వంలోని యూపిఎ పదేళ్ల కాలంలో చేసినన్ని తప్పులు లెక్కించడానికి సమయం సరిపోదు. పదేళ్లలో దేశాన్ని వెనక్కి నెట్టిన ఘనులు వీరు. ఆపరేషన్ సిందూర్‌ను విమర్శించడం దారుణం కాక మరోటి కాదు. గతంలో సర్జికల్ స్ట్రయిక్స్‌ను సైతం విమర్శించారు. ఇవన్నీ ప్రజలు ఇంకా మరచిపోలేదు. వీటిని విస్మరించి బిజెపి చేస్తున్న పాలనపై విమర్శలు చేయడం ద్వారా తమ తప్పులను కప్పిపుచ్చు కోవడం కుదరదు. దమ్ముంటే తాము చేసి తప్పులను, తప్పుడు నిర్ణయాలపై చర్చకు రావాలి. ఇకపోతే ఎంతసేపు విభజించు పాలించు అన్న రీతిలో కులమతాలను రెచ్చగొట్టి అధికారంలోకి రావడం కూడా కుదరకపోవచ్చు. కేవలం బిజెపి హిందుత్వాన్ని ప్రోత్సహింస్తోందని చెప్పడం ద్వారా మైనార్టీ ఓట్ల కోసం వెంపర్లాడే రాజకీయాలను అన్ని పార్టీలు దూరం పెట్టాలి. నిజానికి మైనార్టీల సంతుష్టీకరణతో విభజన రేఖలు గీస్తున్నది రాజకీయ పార్టీలే. అన్ని వర్గాలను సమానంగా చూసే రాజకీయాలు దేశానికి అవసరం. ఇప్పటికే మత ప్రాతిపదికన దేశం విచ్ఛిన్నం అయ్యింది. దేశ విభజన జరిగింది. ఇంకా ఆ పీడకల నుంచి మనం బయటపడలేదు. ఈ క్రమంలో సమాజంలో జరుగుతున్న అకృత్యాలను ఎవరు చేసినా..చేపట్టినా నిర్ద్వందంగా ఖండించాల్సిందే. అఘాయిత్యాలను ఎత్తి చూపాల్సిందే. ప్రజా సంక్షేమానికి పోరాడాల్సిందే. ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని మంచి పాలన అందించేందుకు అసవరమైన సూచనలు ఇవ్వాల్సిందే. కానీ ఇంకా దేశంలో సగం జనాభాగా అవుతున్న వారిని కూడా మైనార్టీలుగా చూపుతూ.. ఓటు బ్యాంకుగా చూసే దుస్థితి పోవాలి. వారిని ఈ దేశ సంస్కృతి లో భాగంగా చూడాలి. అలాగే సమస్యలను అజెండాగా చేసుకుని పోరాడితే తప్ప ప్రజలు నమ్మరని గుర్తించాలి. ప్రధానంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు ఇంకా మేల్కోవడం లేదు. పడికట్టు పదాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి రాజకీయ పబ్బం గడపాలనుకోవడం వారి దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. ప్రజల్లో ఐక్యతా నినాదాన్ని తీసుకుని రావాలి. కలసి పనిచేయాలన్న సంకల్పంతో ముందుకు సాగితే తప్ప ప్రజలు నమ్మరు. సమస్యలపై పోరాటం ప్రాతిపదికగా కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలి. అంతేగాని హిందుత్వ పేరుతో హిందువులను కించపరిచే రాజకీయాలు చేయడం మానాలి. ఎంతసేపు ఆర్‌ఎస్‌ఎస్ చేతుల్లో కేంద్రం కీలుబొమ్మగా మారిందనీ..మోదీ సర్కారు నియంతృత్వ విధానాలను అవలంబిస్తోందని, హిందుత్వ విధానాలు అవలంబిస్తోందని కాంగ్రెస్, వామపక్ష నేతలు చేస్తున్న విమర్శలు హిందువులను అవమానించడం తప్ప మరోటి కాదు. మతోన్మాదం విషయంలో లెఫ్ట్ రెండు నాల్కల ధోరణితో ఉంది.హిందువులు ఏదైనా చేస్తే దానిని భూతద్దంలో చూపించి హిందూ మతోన్మాదం అన్న ముద్ర వేస్తున్నారు. ముస్లిం తీవ్రవాదాన్ని మాత్రం గట్టిగా ఖండించడంలో నాలుకలు మడతపడే స్తున్నారు. ఇందుకు మొన్నటి పహల్గామ్ దాడి తరవాత ముస్లిం టెర్రరిజాన్ని గట్టిగా కడిగి పారేయడంలో రాజకీయ పార్టీలు వెనకంజ వేశాయి. అందుకే ఈ జాడ్యం నుంచి వారు బయటపడక పోవడంతో హిందువుల్లో కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ టెర్రరిజం విషయంలో కఠినంగా లెఫ్ట్ ఉండలేక పోతోంది. మతోన్మాద రాజకీయాలను భాజపా సర్కారు ప్రోత్సహిస్తోందని.. అంటున్న వారు ఇస్లామిక్ ఉగ్రవాదుల ఊచకోతను తీవ్రంగా వ్యతిరేకించి అందుకు అనుగుణంగా ఉద్యమించ లేకపోతున్నారు. వామపక్షాల ఐక్యత అన్నది నినాదంగా మారుతోంది. ఏళ్లుగా ఈ విషయంలో తర్జనభర్జనలే తప్ప కార్యాచరణ లేకుండా పోవడానికి వారి పిడి వాదాలే కారణం. ప్రపంచం అంతా మారుతోంది. ఏ దేశమైనా సమస్యలతోనే పోరాడుతోంది. వీరు నమ్ముతున్న చైనా కూడా ప్రజల సమస్యలను ఎజెండా చేసుకునే పోరాడుతోంది. అయినా అక్కడ ఇస్లాంకు స్థానం లేకుండా అణచి వేస్తున్నారు. దీనిని ఇక్కడి కమ్యూనిస్టులు గుర్తించరు. ప్రస్తావించరు. చైనా తీరును ఎండగట్టరు. కానీ భారతదేశంలో కలసిమెలసి జీవించే విధంగా ప్రజలు ముందుకు సాగుతున్నా..వీరు ఆజ్యం పోస్తుంటారు. ఈ ప్రయత్నాల నుంచి వారు బయటపడాలి. విపక్షాలు కూడా ప్రజల ఎజెండాతో ముందుకు సాగాలి. అప్పుడే ప్రజలు కూడా ఆదరిస్తారు. కులమతాలను పక్కన పెట్టి పేదల ఆర్థిక అభివృద్ధికి ముందుకు సాగాలి. పేదలు లక్ష్యంగా ప్రణాళికలు ఉండాలి. అప్పుడే దేశం బాగుడపుతుంది.

# అర్ధాంతరంగా యుద్ధం ముగింపా?

మొదటిపేజీ తరువాయి..

గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను బెదిరింపులకు లొంగలేదు. నాటి ఇందిర యుద్ధతంత్రాన్ని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. ఇందిరాగాంధీని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలి. 1967 చైనా, 1971లో పాకిస్థాన్‌ని భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు- పెడతారా. యుద్ధం అంటే ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. భారతదేశ భద్రత విషయంలో అందరం




ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. భారత్ వైపు ఎవరు కన్నెత్తి చూసినా కనుగుడ్లు పీకేస్తామని.. చైనాకు ఇందిరాగాంధీ వార్నింగ్ ఇచ్చారు. గతంలో యుద్ధం ఆపాలని ఇందిరాగాంధీని అప్పటి అమెరికా అధ్యక్షుడు బెదిరించారు. ఇందిరాగాంధీ అమెరికా ఓడించినందుకా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్థాన్‌పై యుద్ధం చేయాలని చెబితే.. ఎందుకు వెనుకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలి. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. మీ సొంత వ్యవహారం కాదు. ఏకమవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్ణయాలకు అండగా నిలిచామని ఉద్ఘాటించారు. దేశంపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడిస్తే.. 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరిలో ఎంపీగా గెలిపించారని ఉద్ఘాటించారు. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికయ్యానని.. ఇప్పుడు తెలంగాణ సీఎంగా ప్రజల ముందుకువచ్చానని గుర్తుచేసుకున్నారు. మేం నిర్వహించిన ర్యాలీ ఎన్నికలు, ఓట్ల కోసం కాదు..సైనికుల ఆత్మ స్థయిర్యం, ఆత్మగౌరవం నిలబెట్టడానికి. కాలం చెల్లిన రూపాయి ప్రధాని మోదీ. దేశానికి రాహుల్‌గాంధీ నాయకత్వం అవసరం. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమన్నాం. ఇది చేతకాదు కానీ.. కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. యుద్ధంలో ఎన్ని రఫెల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పండి. పాక్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో..నడవాలని ప్రధాని మోదీకి సూచించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# కమిటీల నియామకానికి పచ్చ జెండా


మొదటిపేజీ తరువాయి..

జాబితాలను ప్రకటించింది. గురువారం రాత్రి ఈ వివరాలు వెల్లడించింది. తెలంగాణలో తొలిసారిగా అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ. ఇటు పార్టీ, అటు ప్రభుత్వానికి సమన్వయం చేసుకుంటూ నడుస్తున్న వివాదాల పరిష్కారానికి ఈ కమిటీ సహాయపడుతుంది. ఇందులో 15 మంది సభ్యులుగా ఉంటారు. ప్రత్యేక ఆహ్వానితులుగా సీఎం రేవంత్‌రెడ్డి, కొందరు మంత్రులు ఉంటారు. దీనికి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ సారథ్యం వహిస్తారు. మీనాక్షి నటరాజన్‌తోపాటు సీఎం రేవంత్ రెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్, వి.హనుమంతరావు, జానారెడ్డి, కె.కేశవరావు, మధుయాష్కీ గౌడ్, జి.చిన్నారెడ్డి, జె.గీతారెడ్డి, ఎం. అంజన్‌కుమార్ యాదవ్, టి.జయప్రకాశ్ రెడ్డి, జాఫర్ జావేద్, టి. జీవన్ రెడ్డి, సిరిసిల్ల రాజయ్య, రాములు నాయక్ ఈ అడ్వైజరీ కమిటీలో ఉంటారు. కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీలో కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ బి.మహేశ్‌కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, చల్లా వంశీచంద్ రెడ్డి, జి.రేణుకా చౌదరి, బలరాం నాయక్, డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, షబ్బీర్ అలీ, అజహరుద్దీన్, ఆది శ్రీనివాస్, శ్రీహరి ముదిరాజ్, బీర్ల ఐలయ్య, పి.సుదర్శన్ రెడ్డి, కె.ప్రేమ్‌సాగర్ రావు, జెట్టి కుసుమ్ కుమార్, ఎరవర్తి అనిల్ కుమార్ సభ్యులుగా ఉన్నారు. ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఏఐసీసీ కార్యదర్శులు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు ఉంటారు. క్యాబినెట్ మంత్రులు ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు.డీలిమిటేషన్ కమిటీకి చల్లా వంశీచంద్‌రెడ్డి అధ్యక్షత వహిస్తారు. ఇందులో గద్వాల విజయలక్ష్మి, ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, డా. శ్రవణ్ కుమార్ రెడ్డి, పవన్ మల్లాది, డి.వెంకటరమణ సభ్యులుగా ఉంటారు. సంవిధాన్ బచావో ప్రోగ్రామ్ కమిటీకి పి. వినయ్ కుమార్ ఛైర్మన్‌గా ఉంటారు. ఇందులో అద్దంకి దయాకర్, కె.శంకరయ్య, ఎన్.బాలు నాయక్, ఎ.నర్సిరెడ్డి, ఆత్రం సుగుణ, రాచమళ్ల సిద్ధేశ్వర్, సంతోష్ కొలకొండ, డా.పులి అనిల్ కుమార్, జూలూరి ధనలక్ష్మి, మజీద్ ఖాన్, జి.రాములు, అర్జున్ రావు, శౌరి, కొల్లం వల్లభ్ రెడ్డి, వి.శ్రీకాంత్ రెడ్డి సభ్యులుగా ఉంటారు. క్రమశిక్షణా చర్యల కమిటీకి ఛైర్మన్‌గా ఎంపీ మల్లు రవి వ్యవహరిస్తారు. వైస్ ఛైర్మన్‌గా ఎ.శ్యామ్ మోహన్ ఉంటారు. సభ్యులుగా ఎం.నిరంజన్ రెడ్డి, బి.కమలాకర్‌రావు, జాఫర్ జావేద్, డా.జీవీ రామకృష్ణ ఉన్నారు.

# ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు


మొదటిపేజీ తరువాయి..

బెయిల్‌ను సుప్రీం కోర్టు మంజూరు చేసింది. అలాగే ఇండియా వచ్చేందుకు పాస్ పోర్ట్‌ను కూడా సుప్రీం ధర్మాసనం మంజూరు చేసింది. మూడు రోజుల్లో ఇండియా రావాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా విచారణకు పూర్తిగా సహకరించాలని ప్రభాకర్ రావుకు న్యాయస్థానం ఆదేశించింది. మూడు రోజుల్లో ఇండియా వచ్చి దర్యాప్తునకు సహకరిస్తా అని వెంటనే అండర్ టేకింగ్ ఇవ్వాలని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ సతీష్



చంద్ర శర్మ ధర్మాసనం ఆదేశించింది. ఇప్పటికిప్పుడు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశించింది. ఇలాంటి కేసుల్లో ముందస్తు బెయిల్ అంశంపై తదుపరి విచారణ చేపడతామని సుప్రీంకోర్టు వెల్లడించింది. కాగా.. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ గతంలోనే తెలంగాణ కోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ ఇస్తే ఇండియాకు తిరిగి వస్తానని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. ప్రభాకర్ రావుకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ క్రమంలో మే 9న హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు ప్రభాకర్ రావు. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే భారత్‌కు తిరిగి వస్తానని పిటిషన్‌లో వెల్లడించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారించిన సుప్రీం ధర్మాసనం.. ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో పాటు- వెంటనే ఇండియాకు తిరిగి రావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. . తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలంటూ అమెరికాలో ప్రభాకర్ రావు పిటిషన్ వేయగా.. అందుకు అమెరికా ప్రభుత్వం తోసిపుచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు జూన్ 20 లోపు కోర్టులో హాజరుకావాలని లేదంటే ప్రకటిత నేరస్థుడిగా ప్రకటిస్తామంటూ నాంపల్లి కోర్టు ఇటీ-వల స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు ఇంటి గోడకు పోలీసులు నోటీ-సులు కూడా అంటించారు. ఇలా ప్రకటిస్తే ప్రభాకర్ రావు ఆస్తులను కూడా జప్తు చేసే అధికారం దర్యాప్తు సంస్థకు ఉంటు-ంది.

# ప్రజల్లోకి విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు




మొదటిపేజీ తరువాయి..

సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంలో ఎలాంటి లోపాలు జరగవద్దు. పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. పేదల ఇంటి నిర్మాణానికి గత భారాస ప్రభుత్వం కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం కొనుగోలులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందజలో ఉంది.. వారం రోజుల్లో నగదు కూడా వారి అకౌంట్లలో జమ,ఏశాం.. గతంలో 2, 3 నెలలు అమ్మేవారికి జిల్లాలో పుట్టగతులు ఉండవు అని ఉప ముఖ్యమంత్రి భట్టి వార్నింగ్ ఇచ్చారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారు తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. ఇక, ధరణి పోర్టల్ ను పదేళ్లు చూశాం.. ధరణిలో




రూ.5 లక్షలు ప్రకటించింది. కానీ పదేళ్లలో ఒక్కరికి కూడా ఇవ్వలేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి. పూర్తిస్థాయిలో భూభారతి అమలుకు సిద్ధం అవుతున్నాం. ధరణిని రద్దు చేస్తామని ఎన్నికల అజెండాలోనే పెట్టాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అధికారులతో డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని జిల్లాలకు సంబంధించిన ఇంఛార్జ్ మంత్రులు సమావేశాలు ఏర్పాటు- చేసుకుంటున్నారు.. 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, అయిన నగదు వేసేవారు కాదు అని ఆరోపించారు. దీనికి అధికారులకు అభినందనలు.. అలాగే, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి.. దేశంలో ఎక్కడ లేని విధంగా 5 లక్షల రూపాయలతో ఇళ్లు శాంక్షన్ చేశాం.. నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించడం గొప్ప విషయం.. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి హౌసింగ్ మంత్రి కసరత్తు చేస్తున్నారు.. 4 లక్షల 56 వేల ఇళ్లకు నిర్మాణాలు చేపడుతున్నాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అలాగే, సీజన్ మొదలైంది కాబట్టి విత్తనాల పంపిణీ మంచిగా జరగాలి.. నకిలీ విత్తనాలు బంధించిన వాటిని బయటకు తీసుకుని వచ్చేది, ప్రజలకు సరళమైన, న్యాయమైన హక్కులన్నింటినీ కాల రాసిన చట్టం ధరణి అని ఆరోపించారు. ధరణినీ తొలగిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం, దానికి తగ్గట్టు-గానే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కసరత్తు చేశారు.. అందుకే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం పేదలకు అనుకూలంగా ఇది పని చేస్తుందని డిప్యూటీ- సీఎం విక్రమార్క పేర్కొన్నారు. ఇక, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్లు జాగ్రత్తగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి అన్నారు. ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలి.. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి లిస్ట్ మొత్తం ఇంఛార్జ్ మంత్రికి అప్పగించాలి అని సూచించారు. అధికారులు ఎక్కడ కూడా ఉదాసీనత వ్యక్త పర్చొద్దు.. గతంలో ఉన్న ప్రభుత్వం అన్ని విభాగాలను గాలికి వదిలి వేసింది.. బడ్జెట్ పరంగా ఏ ఇబ్బంది లేదు, పూర్తి స్థాయిగా నిధులు విడుదల చేస్తామన్నారు. సీజన్ వ్యాధులకు సంబంధించి కలెక్టర్లు సీరియస్ గా పని చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు.

తాగునీరు లీకేజీలపై శ్రద్ధ వహించాలని, ఆసుపత్రుల్లో సేవలు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. గతంలో ప్రభుత్వాలు విభాగాలను గాలికి వదిలేశాయి. కానీ ప్రస్తుతం బడ్జెట్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేదు, నిధులు విడుదల చేస్తాం అన్నారు. పదేళ్లు వెనుకపడ్డాం. ఇప్పుడు పరుగులు పెట్టక తప్పదు. లక్ష్యాలను చేరుకోవాలంటే ఇదే మార్గం అంటూ భట్టి స్పష్టమైన సందేశం ఇచ్చారు.

కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# 2న అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. అధికారులతో జరిగిన సమావేశంలో పొంగులేటి కీలక సూచనలు చేశారు. ధరణిలో ఏర్పడ్డ ఇబ్బందులు మళ్ళీ రిపీట్ కావద్దని, ఎట్టి పరిస్థితుల్లో పొరపాట్లు- జరగొద్దని తెలిపారు. చిన్న చిన్న భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు సరదాల కోసం ఉద్యోగాలు చేయొద్దని స్పష్టం చేశారు. ఇది పేదల ప్రభుత్వం, అలసత్వం వహిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూలో ఎవరికీ సెలవులు ఇవ్వొద్దని సూచించారు. ఫారెస్ట్ అధికారులు సంయమనం పాటించాలని తెలిపారు. గిరిజన రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు, ఒక్క కొత్త చెట్టు- కూడా నరక నివ్వొద్దని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇదే అదును చూసుకొని అటవీ అధికారులు చాలా ఇబ్బందులు గురిచేస్తున్నారని.. ఇక నుంచి పోడు సాగుగూర్చి బానర్ ఐటమ్ కథనాలు రావొద్దన్నారు. పోడు భూముల విషయంలో ప్రభుత్వం చాలా క్లియర్ గా ఉందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారం ఉన్నా రాష్ట్రాల్లో కూడా ఇంటికి 5 లక్షలు ఇవ్వడం లేదని.. పేదవాడికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, పైరవీలు చేయొద్దని తెలిపారు. ఒకటికి పది సార్లు చెప్తున్న అనర్హులకు కాకుండా ఇల్లు ఇస్తే సస్పెండ్ కాదు, అంతకన్నా పెద్ద శిక్ష ఉంటుందని హెచ్చరించారు. ఒక్క రూపాయి లంచం తీసుకున్న సహించేది లేది... ఇందిరమ్మ ఇళ్ల ముసుగు లో ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూసుకోవాలన్నారు. నియోజక వర్గానికి 3500 ఇల్లు కాకుండా ఐటిడిఎ పరిధిలో ఇంకా పెంచుదామని తెలిపారు.

# ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా అంగన్‌వాడీ కేంద్రాలు

మొదటిపేజీ తరువాయి..

భాగంగా ముందుగా మంత్రి పాత కొత్తగూడెం నుంచి పెనుబల్లి రోడ్డు వద్ద 6.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జి పనులకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి



శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు- చేసిన ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిని ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చడం జరిగిందని, పిల్లలందరికీ నర్సరీ పాటలతో పాటు- ఆహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి తల్లిదండ్రుల కష్టాలు వృధా చేయకుండా అంగన్‌వాడీ కేంద్రాలు, కార్పోరేట్ పాఠశాలలకు ధీటు-గా తయారు చేస్తున్నామన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు ఆడుకోవడానికి 57 రకాల ఆట వస్తువులను అందుబాటు-లో ఉంచామన్నారు. త్వరలోనే గర్భిణులు కింద కూర్చోకుండా అన్ని కేంద్రాల్లో బల్లలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పథకం కింద మంజూరైన రూ.74.64 లక్షల చెక్కులను మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ వారు ఏర్పాటు- చేసిన స్టాల్స్‌ను మంత్రి పరిశీలించి వేస్ట్ నుంచి బెస్ట్ రూపొందించిన కళాకృతులను చూసి అభినందించారు. ఆడపిల్లలకు శక్తినిద్దాం... ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ అమృతం పథకాన్ని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, మహిళా శిశు సంక్షేమశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అనిత రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, ఐటీ-డీఏ పీవో రాహుల్‌తో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... కౌమార బాలికల్లో రక్తహీనత నివారించేందుకు ఇందిరమ్మ అమృతం పేరుతో ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా భద్రాద్రి కొత్తగూడెం, కొమరంభీం ఆసీఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు- తెలిపారు. ఈ పథకం ద్వారా మూడు జిల్లాలో 50,269 మంది బాలికలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో నాగలక్ష్మి, సీపీవో సంజీవరావు, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి స్వర్ణలత లెనీనా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పులకరించిన 'కృష్ణమ్మ'

మొదటిపేజీ తరువాయి..

పోటెత్తుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు 10 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. 18 ఏళ్ల కాలంలో మే నెలలో జూరాల గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం ఇదే తొలిసారి అని గణాంకాలు చెబుతున్నాయి. భారీ వరదతో పరీవాహక గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.కర్ణాటక, మహారాష్ట్రలలో కృష్ణా పరీవాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జూరాల ప్రాజెక్టులో గురువారం ఉదయానికి 6,900 క్యూసెక్కుల వరకు వరద చేరింది. మధ్యాహ్నానికి 80 వేల క్యూసెక్కులకు పెరిగింది. ఈ ప్రాజెక్టు గరిష్ఠ నీటినిల్వ 9.657 టీఎంసీలు కాగా.. మధ్యాహ్నం 3 గంటల సమయానికి జలాశయంలో నీటినిల్వ 7.682 టీఎంసీలకు చేరింది. సాయంత్రం ఆరు



గంటలకు వరద 66 వేల క్యూసెక్కులకు వరద పెరిగింది. దీంతో అధికారులు ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. మహారాష్ట్రలోని ఉజని డ్యాం పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా జలాశయంలోకి వరద పోటెత్తుతున్నట్లు అధికారులు భావిస్తున్నారు. గురువారం రాత్రి వరకు జూరాలకు వచ్చే వరద లక్ష క్యూసెక్కుల వరకు పెరిగే అవకాశం ఉందని జూరాల ప్రాజెక్టు ఈఈ జుబేర్ ఆహ్మద్ తెలిపారు. అరేబియా సముద్రంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో కర్ణాటక, మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలతో మే నెలలోనే కృష్ణానదికి భారీ వరద రావడం విశేషం. మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద మొదలైంది. గురువారం సాయంత్రం 12గేట్లను 2మీటర్ల మేర ఎత్తి అధికారులు దిగువకు నీటిని విడుదల చేశారు. జూరాలకు 82 వేల క్యూసెకుల వరద నీరు చేరుతోంది. ఈ నేపథ్యంలో మత్స్యకారులు, పరిసరాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ ముందుకు సాగుతోంది.

## వరుస సంక్షోభాలతో బెంగాల్ సతమతం

కోల్‌కతా,మే29(సాక్ష్యం): ప్రస్తుతం బెంగాల్ రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఉద్దేశించి ప్రధాని తీవ్ర విమర్శలు చేశారు. ముర్షిదాబాద్, మాల్దాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. గురువారం పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్‌దువార్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఇండియా... విక్షిత్ భారత్‌గా మారాలంటే.. పశ్చిమ బెంగాల్‌ను కూడా విక్షిత్ పశ్చిమ బెంగాల్‌గా మార్చడం ముఖ్యమని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌కు కొత్త శక్తిని నింపాల్సిన అవసరం ఉందని.. జ్ఞానం.. విజ్ఞాన కేంద్రంగా 'మేక్ ఇన్ ఇండియా' కేంద్రంగా మార్చాల్సిన



అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'నిర్మమత (దయలేని) ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఆ రాష్ట్రంలో నిర్వహించిన ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు ప్రధాన రహదారులు, రైల్వే ట్రాక్‌లను దిగ్బంధించారు. ఈ క్రమంలోనే పోలీసులపైనా ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో లాఠీఛార్జికి దారితీసింది. ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పు పెట్టడం వంటి ఘటనలతో అక్కడ విధ్వంసానికి దారితీసింది. ఈ ఘర్షణలపై కలకత్తా హైకోర్టు నియమించిన నిజనిర్ధారణ కమిటీ- ఇచ్చిన నివేదికతో ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ చట్ట వ్యతిరేక నిరసనల ఫలితంగా చెలరేగిన మతపరమైన ఘర్షణలకు స్థానిక ఎమ్మెల్యే, నాయకులు కారణమని నివేదిక ప్రస్తావించింది. ఆ సమయంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఎత్తిచూపింది. ఈ వ్యవహారం భాజపా చేతిలో అస్త్రంగా మారింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో తాజా ర్యాలీలో మమత ప్రభుత్వాన్ని మోదీ ఎండగట్టారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ వ్యక్తులు కొన్ని ఇళ్లను గుర్తించి తగులబెడుతుంటే, పోలీసులు దానిని అడ్డుకోకుండా చూస్తూ ఉంటే.. అది ఎంతటి భయానక పరిస్థితో అర్థంచేసుకోండి. ఇక్కడి ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం లేదు. ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా..? బుజ్జగింపు రాజకీయాల పేరిట గూండాలకు స్వేచ్ఛనిచ్చారు. ఇక్కడ ప్రతి సమస్యకు కోర్టు జోక్యం చేసుకోవాల్సి వస్తుంది. లేకపోతే ఏదీ పరిష్కారం కాదని మోదీ దుయ్యబట్టారు. ఈ ర్యాలీలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఆ ఆపరేషన్ ఇంకా పూర్తికాలేదని బెంగాల్ గడ్డ మీద నిలబడి, 140 కోట్ల మంది భారతీయుల తరపున ప్రకటిస్తున్నాను. ఏప్రిల్ 22 జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై బెంగాల్‌లో కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. సిందూరం శక్తి ఏంటో మన ఆర్మీ ఉగ్రవాదులకు రుచి చూపించింది. మనం వారి ఇంట్లోకి ప్రవేశించి, మూడుసార్లు దాడులు చేశామని పాకిస్థాన్ అర్థం చేసుకోవాలని అన్నారు. 2016లో జరిగిన సర్జికల్ స్ట్రయిక్స్, 2019లో జరిగిన బాలాకోట్ దాడులు, ఇప్పటి ఆపరేషన్ సిందూర్‌ను ఉద్దేశించి మోదీ పరోక్షంగా ప్రస్తావించారు. భారత్, పాకిస్తాన్‌ల మధ్య జరిగిన యుద్ధంలో ఇండియన్ ఆర్మీ ధైర్య సాహసాలు, తిరుగులేని వ్యూహాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇండియన్ ఆర్మీ మిస్సైల్స్ దాడులపై తాజాగా, పాకిస్తాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ తమను ఊహించని దెబ్బ కొట్టిందని అన్నారు. మే 10వ తేదీన తమ ఆర్మీ భారత్‌పై దాడి చేయడానికి అంతా సిద్ధం చేసుకుందని, ఈలోపే భారత్ బ్రహ్మోస్ మిస్సైల్స్‌తో దాడి చేసిందని తెలిపారు. కీలక మిలటరీ బేస్‌లతో పాటు- ఎయిర్‌పోర్టుపై దాడి చేసిందన్నారు. పాకిస్తాన్ మిత్ర దేశం అజర్‌బైజాన్‌లో పర్యటిస్తున్న షహబాజ్ షరీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అజర్‌బైజాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో షరీఫ్ మాట్లాడుతూ.. ' మే 10వ తేదీ ఇండియాపై దాడులు చేయడానికి ఎ÷-లాన్ చేశాం. పాకిస్తాన్ ఆర్మీ దాడులు చేయడానికి అంతా సిద్ధం చేసుకుంది. ప్రార్థనలు పూర్తయిన తర్వాత .. తెల్లవారుజామున 4.30 గంటలకు దాడి చేద్దామని అనుకున్నాం. పాకిస్తాన్ దాడి చేయడానికి ముందే ఇండియా దాడులు మొదలెట్టింది. పాకిస్తాన్‌లోని పలు ప్రాంతాల్లో లాంగ్ రేంజ్ సూపర్ సోనిక్ బ్రహ్మోస్ క్రూయిస్ మిస్సైల్స్‌తో దాడులు చేసింది. రావల్‌పిండిలోని ఎయిర్‌పోర్టుపై కూడా దాడి చేసిందని అన్నారు.

# తారాస్థాయికి విభేదాలు

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. వందిమాగధులతో విమర్శలు చేయిస్త ఊరుకునేది లేదని ఘాటు హెచ్చరికలు చేశారు. తనను సవాల్చేయాలనకుంటే ఉఫ్న ఊదేస్తానని హెచ్చరించారు. ట్విట్టర్ రాజకీయాలను సహించేది లేదని తేల్చారు. మొత్తంగా అన్న కెటిఆర్‌పై కవిత యుద్ధం ప్రకటించారు. పట్టుతప్పుతున్న పార్టీని కాపాడుకోవడమే తన లక్ష్యమని చెప్పకనే చెప్పారు. ఈ మేరకు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం కవిత మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తనకు నీతులు చెబుతోన్న బీఆర్‌ఎస్ పార్టీ నేతలు.. తెలంగాణ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలంటూ సూచించారు. కేసీఆర్ నీడలో పని చేస్తోన్న వారు.. తనపై ప్రతాపం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు.బీఆర్‌ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని ఆమె తెలిపారు. తాను జైలులో ఉన్నప్పుడే కుట్ర మొదలైందన్నారు. ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా అని పరోక్షంగా కెటిఆర్ మండిపడ్డారు. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని తెలిపానని అన్నారు. పార్టీ సోషల్ అంగీకరించనని నిర్మొహ మాటంగా తేల్చేసారు. మా నాన్నకు తాను లేఖ రాస్తే తప్పేంటి? అయినా నీకు నొప్పి ఏందిరాబయ్? అంటూ ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత తన అన్న కెటిఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. ఇంటి ఆడబిడ్డపై ఎటు పడితే అటు మాట్లాడితే సరి కాదన్నారు. దమ్ముంటే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీపై మీ ప్రతాపం చూపించాలంటూ ఈ సందర్భంగా పార్టీ నేతలకు ఆమె సవాల్ విసిరారు. తాను అసలే మంచి దాన్ని కాదని.. తాను నోరు విప్పితే తట్టుకోలేరంటూ బీఆర్‌ఎస్ నేతలను హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేయకుండా.. ట్విట్టర్‌లో మెసేజ్‌లు పెడితే సరిపోతాయా? అంటూ ఆమె ప్రశ్నించారు. తనను రేవంత్ రెడ్డి కోవర్ట్ అనటం కరెక్టేనా అని నిలదీశారు. పెయిడ్ ఆర్టిస్ట్‌లతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్‌ఎస్ పార్టీ నేతలపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదన్నారు. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందన్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ చేయడం మాత్రమే కాదు, కార్యాచరణ చూపించాలి. పార్టీ నడిపించే సత్తా మీకు లేదని నన్ను తప్పుబడుతున్నవారు ముందుగా వాళ్లు ఏం చేశారో చెప్పాలని అంటూ తీవ్రంగా ధ్వజమెత్తారు.తమపై కుట్రలు జరుగుతున్నాయని, తనను బీఆర్‌ఎస్ నుంచి బయటకు నెట్టాలని ప్రయత్నాలు జరుగు తున్నాయని కవిత ఆరోపించారు. నాకు ఒక్క నాయకుడు మాత్రమే ఉన్నాడు..ఆయన కేసీఆర్. కొత్త పార్టీలు ఎందుకు..ఉన్న బీఆర్‌ఎస్‌ను, కేసీఆర్‌ను కాపాడితే చాలు. తెలంగాణ జాగృతి ద్వారా నేను పార్టీకి, రాష్ట్రానికి సేవ చేస్తున్నా,అని స్పష్టం చేశారు. నేను పదవులు అడిగినవాళ్లలోని కాదు. కేసీఆర్ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవిలో పని చేస్తున్నా. నా కడుపులో బిడ్డ ఉన్నప్పుడు కూడా తెలంగాణ కోసం పోరాడిన నేను.మామూలు నాయకురాలు కాదు. నాతో పెట్టుకుంటే తీపిగా ఉండదని ఇప్పటికైనా గ్రహించాలి,అంటూ కవిత మరోసారి వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ నేతలకు చెందిన హాస్పిటల్స్ ప్రారంభోత్సవాలకు వెళ్ళింది ఎవరో అందరకీ తెలుసునంటూ పార్టీలోని అగ్రనేతలను ఆమె పరోక్షంగా విమర్శించారు. తన లేఖ లీక్ చేసిందెవరు తేల్చమంటే.. తనపై పడి ఏడుస్తున్నారంటూ మండిపడ్డారు. పదవులు కోరినట్లు తనపై పత్రికల్లో తప్పుడు వార్తలు రాయించారన్నారు. కేసీఆర్ లెక్క.. తాను చాలా తిక్కదానినని ఆమె పునరుద్ఘాటించారు. వెన్నుపోటు రాజకీయాలు తనకు రావని.. సూటిగా మాట్లాడుతానని కుండ బద్దలు కొట్టారు. సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానన్నారు. మావాళ్ళు కొందరు..సోషల్ మీడియాలో మహాభారతం క్యారెక్టర్లు వేస్తున్నారంటూ వ్యంగ్యంగా అన్నారు. వారు స్థాయికి మించి ఊహించుకుంటు న్నారంటూ ఎద్దేవా చేశారు. వరంగల్ సభ తమ వలనే సక్సెస్ అయిందని కొందరు ఊహించు కుంటున్నారన్నారు. కేసీఆర్‌ను మోసేంత పెద్ద వాళ్ళు అయిపోయామని వారంతా భావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే నిజామాబాద్ ఎంపీగా తనను ఓడించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంగా ఉండగా చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్నారన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు ఏమి చేసినా.. కేంద్రం అడ్డుకోవటం లేదని ఒకింత అసహనాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఇప్పటికీ గోదావరి నదీ జలాలు పంపకం సరిగా జరగలేదన్నారు. ఏపీ చేపట్టనున్న బనకచర్ల ప్రాజక్టుతో తెలంగాణకు తీరని నష్టం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్‌లో కేసీఆర్ మాత్రమే తన నాయకుడని ఆమె స్పష్టం చేశారు. కేసీఆర్ తప్ప.. ఇతర నేతల నాయకత్వంలో తాను పనిచేయనని కుండ బద్దలు కొట్టారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న వారిని గౌరవిస్తానని కవిత పేర్కొన్నారు.




మీడియాలో తనను టార్గెట్ చేశారని, తన లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందేనని మండిపడ్డారు. లీకు వీరులను పట్టుకోమంటే, గ్రీకువీరులు దండెత్తారని మండిపడ్డారు. తన జోలికి వస్తే బాగుండదని అంటూనే తానసలే మంచిదానిని కాదన్నారు. కేసీఆర్‌ను తామే నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారని, కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు..అని ప్రశ్నించారు. తనపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదని, ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా చేశారని ప్రశ్నించారు. తాను వాళ్లలా చిల్లర రాజకీయాలు చేయనని, హుందాగా ఉంటానని పేర్కొన్నారు. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున చేస్తున్నానని, కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కన పెట్టడం లేదని అన్నారు. బీఆర్‌ఎస్‌లో కేసీఆర్ ఒక్కరే నాయకుడని, పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. పార్టీని బీజేపీలో కలపాలని చూస్తున్నారు. బీజేపీలో విలీనం చేయొద్దని చెప్పాను. బీజేపీలో బీఆర్‌ఎస్ విలీనంపై.. నేను జైల్లో ఉన్నప్పుడే అడిగితే చెప్పాను. 101 శాతం బీజేపీలో కలిపే ప్రయత్నం చేస్తున్నారు. నేను ఉంటే బీజేపీలో కలపడం కుదరదని.. అందుకే నన్ను కేసీఆర్‌కు దూరం చేయాలని చూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనపై, తన రాజకీయ భవిష్యత్తుపై జరుగుతున్న కుట్రలపై స్పష్టంగా మాట్లాడారు. బీఆర్‌ఎస్‌లోనే ఉన్న కొందరు కోవర్టులు నన్ను ఓడించేందుకు ప్రయత్నించారని, పేయిడ్ న్యూస్‌లు వేసి, లేఖల్ని లీక్ చేసి, బీజేపీలోకి బీఆర్‌ఎస్‌ను కలిపే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉండాలంటే ట్వీట్లు-

## యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్ అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

అదుపులోకి తీసుకున్నారు. ఇటీవలే సన్నీ యాదవ్ బైక్‌పై పాకిస్థాన్ వెళ్లి వచ్చాడు. దీంతో పాకిస్థాన్ పర్యటనకు సంబంధించిన వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. పాకిస్థాన్‌లో ఎవరితోనైనా సంబంధాలు కలిగి ఉన్నాడా? ఎలాంటి గూఢచర్యం చేశాడన్న విషయాలపై ఆరా తీస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్‌కు గూఢచర్యం చేసిన జ్యోతి మల్హోత్రాతో సహా పలువురిని జాతీయ దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. జ్యోతి మల్హోత్రా.. పాకిస్థాన్ అధికారులతో చాలా క్లోజ్‌గా తిరిగింది. పాకిస్థాన్ ఐఎస్ఐతో కూడా మంచి సంబంధాలు ఉన్నట్లు-గా గుర్తించారు. ఇక జ్యోతి మల్హోత్రాకు సంబంధించిన యూట్యూబ్‌లో పాకిస్థాన్‌కు సంబంధించిన అనేక వీడియోలు ఉన్నాయి. ఆమె పాకిస్థాన్‌కు మూడు సార్లు వెళ్లి వచ్చింది. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్ర దాడికి ముందు కూడా జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌కు వెళ్లినట్లు-గా గుర్తించినట్లు- సమాచారం. పహల్గామ్‌కు సంబంధించిన వీడియోలను జ్యోతి మల్హోత్రా.. పాక్ అధికారులకు చేరవేసినట్లు-అనుమానించారు. ప్రస్తుతం ఆమె హర్యానా జైల్లో ఉంది. 9 రోజుల పాటు- ఆమెను దర్యాప్తు అధికారులు ప్రశ్నించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదులు 26 మందిని హతమార్చారు. అనంతరం భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలు నిలిపేసింది. పాక్ వీసాలను రద్దు చేసింది. అటారీ సరిహద్దును మూసేసింది. అనంతరం మే 7న భారత్.. పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ ఘటనలో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు కూడా ధ్వంసమయ్యాయి.

## ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో అలసత్వం తగదు

హైదరాబాద్,మే29(సాక్ష్యం): ఇందిరమ్మ ఇళ్ల జాబితా రూపకల్పనలో అలసత్వం తగదని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నిబంధనల మేరకు జాబితా సిద్ధంచేయాలన్నారు. నిర్దేశిత సమయానికి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్ల తీరుపై మంత్రి పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ అనుమతుల మంజూరులో నిర్లక్ష్యం తగదన్నారు. జూన్ 6లోపు లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. లబ్ధిదారుల జాబితాతో ప్రొసీడింగ్స్ కాపీలను అందించాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.

## గద్దర్ అవార్డుల ప్రకటన

మొదటిపేజీ తరువాయి..

గద్దర్ అవార్డులను ప్రకటించింది. ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో 2024కు సంబంధించిన అవార్డులను ప్రకటించారు. మొత్తం 1248 నామినేషన్లను పరిశీలించిన కమిటీ-.. విజేతలను ఎంపిక చేసింది. తెలంగాణ యుద్ధ నౌక, దివంగత ఉద్యమ నేత గద్దర్ పేరు మీద.. సినీ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈ అవార్డులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. గతంలో ఉన్న నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా తొలిసారి గద్దర్ అవార్డులు అందజేయనున్నారు. ఉత్తమ నటుడిగా అల్లుఅర్జున్, ఉత్తమ చిత్రంగా కల్కి సినిమాను కమిటీ ఎంపిక చేసింది. ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో సినీ అవార్డుల జూరి ఏర్పాటు- అయ్యింది. ఈ క్రమంలో గురువారం ఉదయం గద్దర్ తెలంగాణ సినిమా అవార్డుల వివరాలను అవార్డుల కమిటీ- చైర్మన్ జయసుధ ప్రకటించారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం అవార్డులను ఇవ్వబోతోందని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు లేకుండా పారదర్శకంగా అవార్డులను ఎంపిక చేశామని జయసుధ చెప్పారు. అవార్డులు తమకు బూస్ట్ ఇస్తాయని.. ప్రభుత్వం తమకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2024పై అగ్ర కథానాయకుడు చిరంజీవి హర్షం వ్యక్తం చేశారు. అవార్డులు దక్కించుకున్న ప్రతి ఒక్కరికీ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. అవార్డుల సంప్రదాయాన్ని పునరుద్ధరించిన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్‌కు ఎంపి-కై-న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు నిజంగా ఎంతో విలువైనది. సృజనాత్మక రంగంలో ఉన్న ప్రతి నటు-డు, -టె-క్నీషియన్‌కు ఎంతో ప్రేరణనిస్తుంది. అద్భుతమైన సంప్రదాయాన్ని తెలంగాణ ప్రభుత్వం పునరుద్ధరించటం, ఎంతో గొప్ప ప్రోత్సాహాన్నిస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సంబంధితశాఖ మంత్రులు, అధికారులకు, అవార్డుల కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చిరంజీవి తెలిపారు. గద్దర్ అవార్డుల ప్రకటనపై అగ్ర కథానాయకులు అల్లు అర్జున్, ఎన్టీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. 'కమిటీ- కుర్రోళ్లు' చిత్ర నిర్మాత నిహారిక కొణిదెల, చిత్ర బృందం సైతం సంతోషం వ్యక్తం చేసింది. ఈ చిత్రానికి జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డు వచ్చింది.

గద్దర్ అవార్డులు దక్కిన వివరాలు ఇలా ఉన్నాయి.

ఉత్తమ చిత్రం – కల్కి
ఉత్తమ రెండో చిత్రం – పొట్టేల్
ఉత్తమ మూడో చిత్రం – లక్కీభాస్కర్
ఉత్తమ నటుడు – అల్లు అర్జున్ (పుష్ప–2)



రేవంత్ రెడ్డి , భట్టి విక్రమార్క , కోమటిరెడ్డి , దిల్ రాజుకు ధన్యవాదాలు తెలియజేశారు. 14 ఏళ్ల అనంతరం అవార్డులు ఇవ్వటం సంతోషమన్నారు. బెస్ట్ ఆఫ్ బెస్ట్ కే అవార్డులు వస్తున్నాయని అన్నారు. జూన్ 14న హైటెక్స్‌లో అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. అలాగే 2014–23 సంవత్సరాలకు సంబంధించిన అవార్డులను త్వరలో ప్రకటిస్తామన్న జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ వెల్లడించారు.

దీనిపై తాజాగా అల్లు అర్జున్ ఎక్స్ వేదికగా స్పందించారు. తనకు ఈ అవార్డును ఇవ్వడాన్ని గౌరవంగా భావిస్తున్నట్టు తెలిపాడు. పుష్ప–2 సినిమాకు గాను తొలిసారి బెస్ట్ యాక్టర్ అవార్డు తీసుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ గౌరవాన్ని నాకు కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఉత్తమ నటుడిగా అవార్డు పొందిన ఘనత అంతా మా డైరెక్టర్ సుకుమార్, ప్రొడ్యూసర్లు, మా మూవీ టీమ్ కే దక్కుతుంది. ఈ అవార్డు నా ఫ్యాన్స్ కు అంకితం చేస్తున్నాను. అభిమానులు చూపించే అవాజ్యమైన ప్రేమ, మద్దతు నాలో స్ఫూర్తిని నింపుతూనే ఉంటాయి' అంటూ అల్లు అర్జున్ రాసుకొచ్చారు. ఆయన చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గతంలో పుష్ప మొదటి పార్టుకు జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం

ఉత్తమ నటి – నివేదా థామస్ (35 చిన్న కథకాదు)
ఉత్తమ డైరెక్టర్ – నాగ్ అశ్విన్ (కల్కి)
ఉత్తమ సహాయ నటుడు – ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ సహాయ నటి – శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్‌బ్యాండ్)
ఉత్తమ హాస్యనటుడు – సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా)
ఉత్తమ సంగీత దర్శకుడు – భీమ్స్ (రజాకార్)
ఉత్తమ స్టోరీ రైటర్ – శివ పాలడుగు
ఉత్తమ స్క్రీన్ ప్లే – వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ గాయకుడు – సిద్ద్ శ్రీరామ్ (ఊరుపేరు భైరవకో)
ఉత్తమ గాయని – శ్రేయా ఘోషల్ (పుష్ప–2)
ఉత్తమ కొరియోగ్రాఫర్ – గణేష్ ఆచార్య (దేవ)
స్పెషల్ జ్యూరీ అవార్డు – దుల్కర్ సల్మాన్ (లక్కీభాస్కర్)
స్పెషల్ జ్యూరీ అవార్డు – అనన్య నాగళ్ల (పొట్టేల్)
బెస్ట్ డెబ్యూ ఫిల్మ్ డైరెక్టర్ – యధువంశీ (కమిటీ- కుర్రాళ్లు)
2024 ఉత్తమ బాలల చిత్రం – 35 చిన్న కథకాదు
బెస్ట్ ఎన్విరాన్‌మెంట్ – హెరిటేజ్–హిస్టరీ విభాగం – రజాకార్
నేషనల్ ఇంటెగ్రిటీ- సోషల్ అప్‌లిఫ్ట్ విభాగం – కమిటీ- కుర్రాళ్లు


## ఆంధ్ర ప్రదేశ్ టన్నేరీస్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: లెదర్ కాంప్లెక్స్ ఏరియా, నెల్లిమర్ల, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535217
CIN: L19110AP1974PLC001711, Email: csaptl12@gmail.com
టెలి నం: 022-24934923, ఫ్యాక్స్ నం: 022-24934924, వెబ్‌సైట్: www.aptl.net.in

మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాల ప్రకటన యొక్క సంగ్రహం

[రూ. లక్షల్లో EPS కాకుండా ]

| క్ర. సం. | వివరాలు | త్రైమాసిక ముగింపు | | | ఇయర్ టు డేట్ | |
|---|---|---|---|---|---|---|
| | | మార్చి 31, 2025 (ఆడిట్ చేయని) | డిసెంబర్ 31, 2024 (ఆడిట్ చేయని) | మార్చి 31, 2024 (ఆడిట్ చేయని) | మార్చి 31, 2025 (ఆడిట్ చేసిన) | మార్చి 31, 2024 (ఆడిట్ చేసిన) |
| 1 | కార్యకలాపాల ద్వారా మొత్తం ఆదాయం (నికరం) | 0.00 | 0.50 | 1.00 | 1.50 | 1.00 |
| 2 | పన్ను తర్వాత కాలానికి నికర లాభం /(నష్టం) (ఎక్స్‌ట్రా ఆర్డినరీ ఐటమ్స్ తర్వాత) | (12.64) | (2.48) | (7.34) | (27.29) | (27.13) |
| 3 | ఆ కాలానికి పన్ను తర్వాత మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) కాలానికి లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత)) | (12.64) | (2.48) | (7.34) | (27.29) | (27.13) |
| 4 | చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ఒక్కొక్కటి ముఖ విలువ రూ. 10/-) | 220.84 | 220.84 | 220.84 | 220.84 | 220.84 |
| 5 | ఇతర ఈక్విటీ | | | | | |
| 6. | ఒక్కో షేరుకు ఆదాయం (ఒక్కొక్కటి రూ. 10/-) (కొనసాగించే మరియు తగ్గింపు కార్యకలాపాల కోసం) (వార్షికమైనది కాదు) (ఎ) బేసిక్ (బి) డైల్యూటెడ్ | (0.57) | (0.11) | (0.33) | (1.24) | (1.23) |

గమనిక:
1. పై ఫలితాన్ని ఆడిట్ కమిటీ సమీక్షించింది మరియు 29 మే 2025న జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు ఆమోదించింది
2. పైన పేర్కొన్నది SEBI (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు దాఖలు చేసిన త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారం. త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మాట్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లలో (www.bseindia.com)అందుబాటులో ఉంది.

ప్రదేశం: ముంబై
తేది: 29.05.2025

బోర్డు ఆర్డర్ ద్వారా
ఆంధ్రప్రదేశ్ టన్నెరీస్ లిమిటెడ్ కోసం
సం/-
నరసింహ రెడ్డి అక్కినేని
DIN No. 09435476
హోల్‌టైం డైరెక్టర్

# భూ భారతిలో సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకం

**లైసెన్స్ సర్వేయర్ల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి**

**లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమం పరిశీలించిన కలెక్టర్**

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 29 మే: పౌరుల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి భూమి హక్కుల రికార్డు చట్టం - 2025ను అమల్లోకి తీసుకొచ్చినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఐటిఐ దగ్గర ఉన్న ఆర్ట్స్ కళాశాలలో లైసెన్సు సర్వేయర్ ల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లైసెన్సు సర్వేయర్ శిక్షణలో భాగంగా , వీరందరికీ అనుభవజ్ఞులైన వారిచే సర్వే శిక్షణను 50 రోజుల పాటు అందిస్తారని, ఈ లైసెన్స్ సర్వేయర్లకు భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు, తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తారని తెలిపారు. భూముల లావాదేవీలు జరిగినప్పుడు సర్వే చేసి, హద్దులను నక్షాలో పొందుపరిచిన తర్వాత రిజిస్ట్రేషన్లు చేసే విదంగా రానున్న రోజులో చర్యలు తీసుకోబడుతాయని, దీంతో తగాదాలకు చోటు ఉండదని వివరించారు. సర్వేయర్ లు శ్రద్ధగా ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వారికి పరీక్ష పెట్టి, అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ధ్రువీకరణ పత్రం ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భూములు, సర్వే ఏడీ. శ్రీనివాస్ ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గతంలో కంటే భిన్నంగా ఈ సీజన్లో సుమారు 25,000 వేల మెట్రిక్ టన్నుల అదనంగా ధాన్యం కొనుగోలు: కలెక్టర్

జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 29 మే: రబి సీజన్ కు ధాన్యం సేకరణ రికార్డు స్థాయిలో కొనుగోలు జరుగుతుందని గత సీజన్ లో ఈ రోజుతో పోలిస్తే ఈ రబీ సీజన్లో ఈ రోజు వరకు 25,000 మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేసి అతివేగంగా రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం హవేలీఘనపూర్ మండలం బూరుగుపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తాసిల్దార్ సింధు రేణుక తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి సీజన్ వద్ద సేకరణ కోసం మొత్తం 496 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, గతంలో కంటే కొనుగోలు సమర్థవంతంగా నిర్వహించి జిల్లాలో రైతులకు వేగంగా



చెల్లింపులు జరిగాయనీ, తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు తుది దశలో ఉన్నాయని మరో వారం రోజుల్లో జిల్లాలో అన్నీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించటం జరుగుతుందని అన్నారు. బూర్గుపల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుధి దశలో ఉన్నందున త్వరితగతిన కేంద్రంలో ఉన్నధాన్యాన్నికొనుగోలు పూర్తి చేసి మిల్లుకు ధాన్యం తరలించాలని నిర్వహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రబీ 2023-24 సీజన్లో ఈరోజు వరకు 2,60,381.440 మెట్రక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 448.18 కోట్లు చెల్లింపులు జరిగాయని 61,108 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. . 2024 -2025 సంవత్సరం రబీ సీజన్లో 29-5-2025 వ తేదీ నాటికి జిల్లాలో2,85,446,960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 579.96. కోట్ల రూపాయలు రైతులకు చెల్లింపులు జరిగాయన్నారు. 68,588 మంది రైతులకు లబ్ధి చేకూరింది అన్నారు గత సీజన్ తో పోలిస్తే ఈ రబీ సీజన్లో25,000 మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేశామని తెలిపారు. చివరి గింజ వరకు ధాన్యం సేకరిస్తామని స్పష్టం చేశారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. తడిసిన ధాన్యం సైతం సేకరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హవేలీఘన్పూర్ తాసిల్దార్ సింధు రేణుక సంబంధిత కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ బస్టాండ్ లో తనిఖీలు చేసిన పోలీసులు

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ : ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో గురువారం పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో జరిపిన ఈ తనిఖీలలో ఎలాంటి మాదకద్రవ్యాలు కానీ మత్తు పదార్థాలు కానీ లభించలేవని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి సమాచారం అందిన అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే తమకు సమాచారం ఇయ్యాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాగ్స్ స్క్వాడ్ తో బస్టాండ్ లోని పలువురి బ్యాగులను తనిఖీ చేశారు.



# జర్నలిస్టుల పక్షాన పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్

-సంఘాన్ని బలోపేతం చేయండి :రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



వనపర్తి, మే 29: రాష్ట్రంలోని జర్నలిస్టులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సంఘం నిరంతరం అండగా ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాత్రికేయుల సమస్యల పై సమిష్టి పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి సంఘంలో సభ్యత్వం పొందడం ద్వారా సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. బుధవారం వనపర్తిలోని టీఎన్ జీవో భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. సమస్యలపై పోరాడేందుకు జర్నలిస్టులంతా కలిసి రావాలని, రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు.

అలాంటి సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మాసాల్లో అన్ని జిల్లా మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు. విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. వనపర్తి జిల్లా మహాసభలు త్వరలో విజయవంతంగా జరపాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు అంబటి స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

### సన్నాహక కమిటీ ఏర్పాటు

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వనపర్తి జిల్లా మహాసభ నిర్వహణకు తొమ్మిది మంది సభ్యులతో జిల్లా సన్నాహక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో అంబటి స్వామి(దిశ),శేఖర్ (ఆంధ్రప్రభ), రాములు(నవతెలంగాణ), పోరుగంటి చెన్నయ్య(ప్రజాజ్యోతి), హుస్సేన్(తెలుగుసత్తా), శివన్నయాదవ్(పోలీస్ నిఘా),కుమారస్వామి(జోగులాంబ టీవీ),రామకృష్ణారెడ్డి (ఆంధ్రప్రభ),బాలరాజు(నగరనిజం)తదితరులు సన్నాహక కమిటీలో ఉన్నారు.

# మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే డెయిరీ ఏర్పాటు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : పరకాల నియోజకవర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే పాల డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి మహాజన సభను నిర్వహించారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చినప్పటి నుంచి రెండు జిల్లాల కలెక్టర్ల దృష్టికి తీసుకువెళ్లగా, ప్రారంభం నుండి అంచనాకు మించి కలెక్టర్లు కోఆర్డినేట్ చేస్తున్నారని అన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటుకు కృషి చేస్తున్న రెండు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి చెందడం ద్వారా ఆ కుటుంబాలు ముందుకెళ్తాయన్నారు. మహిళలు ఐక్యమత్యంగా ఉండి అనేక రంగాలలో విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళలు పరస్పర సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్న ములుకనూరు మహిళా డెయిరీ మహిళా శక్తికి నిదర్శనం అని పేర్కొన్నారు. ములుకనూరు డెయిరీ మాదిరిగానే పరకాల మహిళా డెయిరీ కూడా రానున్న రోజుల్లో విజయవంతంగా నడవాలన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటుతో మహిళలు అభివృద్ధి సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పరకాల మహిళ పాల డెయిరీ ని విజయవంతంగా నిర్వహిస్తూ జిల్లాతో పాటు ఇతర జిల్లాలకు కూడా మార్గదర్శకంగా నిలవాలన్నారు. మహిళలు తమను తాము నిరూపించుకోవడానికి ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించిందుకే డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డెయిరీ ఏర్పాటు ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని నమ్మకం పెట్టుకున్నామని అన్నారు. పాల డెయిరీ నిర్వహణకు పట్టుదలతో పని చేసి స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. ములుకనూర్ మాదిరిగా పరకాల మహిళా డెయిరీ విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ లేదన్నారు. తపన, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. డెయిరీ ఏర్పాటుకు జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ(ఎన్డిడి) సహకారం ఉంటుందన్నారు. అధికారులు అండగా ఉంటారని, మహిళలు ధైర్యంగా డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక విజన్ తో మహిళలు అభివృద్ధి చెందడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పాల డెయిరీ మాదిరిగానే కొత్తగా ఏర్పడుతున్న పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సమితిని ముందుకు తీసుకెళ్తామని పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు



ముందుకెళ్లాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విజయవంతంగా శిక్షణను పొందాలని అన్నారు. డెయిరీ నిర్వహణలో ప్రారంభంలో కొంత కష్టం ఉంటుందని, హార్డ్ వర్క్ చేసి డెయిరీని విజయవంతంగా నిర్వహించాలన్నారు. డెయిరీని విజయవంతంగా నిర్వహించేందుకు సమర్థవంతమైన లీడర్లను ఎన్నుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే రుణాలను డెయిరీ సంబంధిత యూనిట్లకు ఎక్కువగా వినియోగించుకోవాలన్నారు. పాల ఉత్పత్తి రంగానికి అనుబంధంగా ఉన్న రంగాలను కూడా ఎంచుకోవాలన్నారు. వరంగల్ కలెక్టర్ నిర్వహణను మహిళలు ఛాలెంజ్ గా తీసుకోవాలని అన్నారు. మహిళలు క్రమశిక్షణ, అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు మాట్లాడుతూ ఇటీవల ములుకనూరు పాల డెయిరీ ని సందర్శించామని, అక్కడ డెయిరీ నిర్వహణ, పాల సేకరణ, అభివృద్ధిపథంలో సాగుతున్న డెయిరీ గురించిన ఎన్నో విషయాలు తెలుసుకుని స్ఫూర్తిని పొందామని పేర్కొన్నారు. మహిళల ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా విజయపథంలో కొనసాగుతున్న ములుకనూర్ డెయిరీ పేర్కొన్నారు. పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు కు ప్రత్యేక చొరవ తీసుకుంటున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మేన శ్రీను, కౌసల్య దేవి, నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ అధికారులు లత, సుందర్ రావు, ఇతర అధికారులతో పాటు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ నియోజకవర్గం మే 29( సాక్ష్యం న్యూస్ ) సిర్గాపూర్ మండల పరిధిలోని 1. లక్ష్మణ్



నాయక్ తాండ 2. విఠల్ నాయక్ తండ మరియు 3.సిర్గాపూర్ మండల కేంద్రంలో మరియు4.కడ్పల్ గ్రామంలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి రాత్రి పేదవాడికి ఇందిరమ్మ ఇండను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పేదవాడి కళ్ళల్లో చిరునవ్వు చూడాలని కాస్త ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని వారు అన్నారు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు పోతుందని ఎమ్మెల్యే అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వలన ఆర్థిక అవరోధాలు ఉన్న ప్రతి ఇంట సౌభాగ్యాన్ని నింపాలనే మహా సంకల్పంతో రూపొందించిన అభయ హస్త మహనీయులన్నీ తూచా తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త నాయకుడు ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చినవని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాతనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని లబ్ధిదారులు ఎమ్మెల్యే తో అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు పాటు హౌసింగ్ డిప్యూటీ సతీష్ తివారి, హౌసింగ్ ఏ ఈ అంకుష్ ,గారు మరియు %ఎజూఎశీ% మల్సూర్ నాయక్,పంచాయతీ కార్యదర్శులు,యాదవ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రీమతి స్వప్న మాజీ సర్పంచ్,విట్టల్ రెడ్డి,కృష్ణ %ంఎ% సేల్ నాయకులు,శీను పాటిల్ మాజీ



సర్పంచ్,తుకారాం నాయక్, సంగ్రామ్ నాయక్, శీను నాయక్, జమీల్ మైనార్టీ నాయకులు,సందీప్ సెట్,సాయిలు, కాశీనాథ్,మరియు కడ్పల్,సిర్గపూర్,మరియు తండాలకు సంబంధించిన ముక్య నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు, మహిళలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతను మెరుగుపరచడం ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడవచ్చు : కలెక్టర్

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 29 మే: సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రహదారి భద్రతపై జిల్లా స్థాయి నెలవారి సమీక్ష సమావేశంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా రహదారి భద్రత ప్రమాదాలు జరుగు బ్లాక్ స్పాట్స్ నేషనల్ హైవే ద్వారా చేపట్టే ప్రణాళికలను చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రమాదాలు నివారణ ప్రజలను రక్షించడంలో భాగంగా ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.రహదారి ప్రమాదాలను తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై పక్కా ప్రణాళికతో క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు కఠినంగా అమలు చేస్తున్నామని, తనిఖీలు నిర్వహిస్తూ వాహన చోదకులు నిబంధనలు పాటించాలని ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు.



## వర్గ పోరాటాలను ఉధృతం చేయాలి...!

శిక్షణ తరగతులు ముగింపు సమావేశంలో సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యు లు వీరయ్య

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 29 (సాక్ష్యం న్యూస్): కమ్యూనిస్టు కార్యకర్తలు నిరంతరం ప్రజల మధ్య ఉండాలని వారి కోసమే జీవించాలని ,పాలకవర్గాలు ప్రజా వ్యతిరేక విధానాలను వారు చేస్తున్న తప్పిదాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ నిలదీస్తూ వర్గ పోరాటాలను ఉదృతం చేయాలని సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ



పట్టణ కేంద్రంలోని స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న గురువారం 5 వ రోజు జిల్లా స్థాయి శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టు పోరాటం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వారికి మేము ఉన్నామని ప్రజలకు భరోసా కల్పించాలన్నారు. గత ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఆశ చూపెడుతూ లబ్ధిదారులను గందరగోళానికి గురి చేస్తున్నాయన్నారు. అర్హులైన పేదలకు ఇల్లు రాకుండా చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అర్హులైన వారికి ఇండ్లు ఇవ్వకపోతే ప్రభుత్వ భూములు పేదల గుడిసెలు వేసి సిపిఐ (ఎం) పార్టీ ఇండ్లు నిర్మిస్తుందని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు సూర్నపు సోమయ్య గునుగంటి రాజన్న, ఆకుల రాజు, కుంట ఉపేందర్, కందనూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి మధుసూదన్, రాజన్న, , లచ్చయ్య, రాజశేఖర్, ఉప్పలయ్య, తదితరులు ఉన్నారు.

## ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

తొర్రూరు తహశీల్దార్ శ్రీనివాస్

సాక్ష్యం న్యూస్ మే 29 తొర్రూరు ప్రతినిధి

తొర్రూరు ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని తొర్రూరు తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రగతి సేవా సమితి మరియు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి హైదారాబాద్ వారి సహకారంతో స్తానిక లయన్స్ క్లబ్ లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్తానిక తహశీల్దార్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా మరియు అతిథులుగా లయన్స్ క్లబ్ బాద్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డి, క్లబ్ చైర్మన్ సి హెచ్







నవీన్ , ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారి కోసం శంకర్ కంటి,హాస్పిటల్ హైదరాబాద్ వారి సహకారంతో ఎంతోమంది పేద నిరుపేదలకు, కంటి సమస్యలు ఉన్న,ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయించడం ఆనందకరమణి, కొనియాడారు. డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..గతంలో కూడా ఎంత మంది పేదలకు కంటి ఆపరేషన్లు ఇతర,జనరల్ హెల్త్ క్యాంపులు పెట్టామని పేదవారి కోసం ముందు వరుసలో లైన్స్ క్లబ్ ఎప్పుడు ఉంటదని అన్నారు. ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు, గద్దల జాను మాట్లాడుతూ..ఇప్పటివరకు 8 మండలాలలో శంకర కంటి ఆస్పత్రి వారి సహకారంతో పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్ లు సుమారు 1000 మందికి పైగా చేయించామని ఇంకా ఎన్నో పేదల కోసం కార్యక్రమాలు చేపడతామని,గత 30 సంవత్సరాలుగా వికలాంగుల కోసం, రైతుల కోసం, మహిళా సంఘాలతో కలిసి పని చేసామని కొనియాడారు, లైన్స్ క్లబ్ చైర్మన్ సిహె,చ్ నవీన్ పేద నిరుపేదల కోసం లైన్స్ క్లబ్ ప్రతి పేదవాడికి సహాయ సహకారాలు చేస్తూ ఇలాంటి సామాజిక కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేస్తామని అన్నారు. ఈరోజు క్యాంపులో 97 మంది పరీక్షలు చేయించుకోగా 38 మంది శంకర కంటి ఆసుపత్రికి ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు.కార్యక్రమంలో వెంకట్ రెడ్డి , లైన్స్ క్లబ్, జనరల్ సెక్రెటరీ,తమ్మినేని రమేష్, ట్రెజరర్, బోనగిరి శంకర్, లైన్స్ క్లబ్ మెడికల్ హెల్త్ ఇన్చార్జి ,ఎం,కోటయ్య,ప్రగతి సేవా సమితి ,తొర్రూరు మండల కోఆర్డినేటర్ మరియు క్యాంపు నిర్వహణ అధికారి చెడపాక వెంకన్న, కొడకండ్ల మండల,కోఆర్డినేటర్ వేల్పుగొండ,ఉపేందర్, ప్రగతి సేవా సమితి ,విలేజ్ కోఆర్డినేటర్లు అంజయ్య, సువర్ణ,సంతోష, శ్రీలత, వాలంటీర్స్,మురళి,అశోక్, శంకర కంటి హాస్పిటల్, వారి బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు సోసైటీ పర్సన్ ఇంఛార్జీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన రామస్వామి

ఖానాపురం మే29 (సాక్ష్యం న్యూస్ ) : ఖానాపురం రైతు పరస్పర సహకార సంఘం( సోసైటీ ) పర్సన్ ఇంఛార్జీ చైర్మన్ గా రామస్వామి నాయక్ ,మాజీ డైరక్టర్ లు పర్సన్ ఇంచార్జీ మెంబర్లుగా గురువారం బాధ్యతలు స్వీకరించారు.

హై కోర్టు ఆదేశాల మేరకు ఎట్టకేలకు సోసైటీ సీఈఓ అంజనేయులు సమక్షంలో మాజీ చైర్మన్ గుగులోత్ రామ స్వామి పర్సన్ ఇంఛార్జీ చైర్మన్ గా పర్సన్ ఇంచార్జీ మెంబర్లుగా వేములపల్లి సునీత , నీలం సాంబయ్య, ఆబోతు అశోక్ ,దేవినేని వేణుకృష్ణ ,బత్తిని భాగ్యమ్మ , భాషబోయిన రాజు ,సొంటి లక్ష్మణ్ , మేకల కుమారస్వామి , బద్దె తిరుపతి, గంగాధరి రమేష్ , అన్నమనేని రవీందర్ రావు, బాధ్యతలు స్వీకరించారు. 2025 ఫిబ్రవరి21న రాష్ట్రంలో సోసైటీల పాలకవర్గం పదవీకాలం ముగిసింది. నాటి నుండి పర్స న్ ఇంఛార్జీలుగా ఆరు నెలల పాటు పాలకవర్గ కమిటి కొనసాగాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కాగా నర్సంపేట నియోజకవర్గంలోనే సొసైటీ చైర్మన్ లలో అత్యధిక స్థానాల్లో బీఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు ఉ oడడంతో ఒకింత అసహనానికి గురైన అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు పలు కారణాలు చూపుతూ బీఆర్ఎ స్ పార్టీ కైవసం చేసుకున్న నర్సంపేట నియోజకవర్గం లోని ఖానాపురం, నల్లబెల్లి, నాచినపల్లి, నెక్కొండ, చెన్నారావుపేట సొసైటీ పాలకవర్గాలను రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ప్రభుత్వ ప్రత్యేక జీవోద్వారా పర్సన్ ఛార్జీలను రద్దు చేస్తూ స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. దీంతో బిఆర్ ఎస్ నాయకత్వం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ధి సుదర్శన్ రెడ్డి సహాకారంతో ఓడీసీఎంఎస్ ఛైర్మన్ ,ఖానాపురం సోసైటీ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్ ,రద్ధుకాబడిన సోసైటీ తాజా మాజీ ఛైర్మన్ లు అధికారుల అదేశాలను సవాల్ చేస్తూ మార్చి2న హైకోర్టును ఆశ్రయించారు. రాష్ట్రంలోని అన్ని సోసైటీలకు వర్తించిన నిబంధనలే నర్సంపేట ప్రాంత సోసైటీలకు వర్తిస్తుంది. రద్దు చేయబడిన ఐదు సోసైటీలకు పర్సన్ ఇంఛార్జీ ఛైర్మన్ లుగా మెంబర్లుగా కొనసాగవచ్చునని ఆదేశాలు జారీ



చేసింది. అధికార పార్టీ ఎత్తుగడలు పై ఎత్తులతో ఈనెల 26న డీసీఓ ద్వారా ఆదేశాలు అందాయి. ఇప్పటికి మరో మూడు నెలల గడువు కాలం ఉంది.



ఈమేరకు తాజా మాజీ పాలకవర్గం బాధ్యతలు స్వీకరించారు. సీఈఓ అంజనేయులు , మేర్గు రాజు ,వినయ్ లు బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ కమిటిని శాలువాలతో సత్కరించారు. అనంతరం బీఆర్ ఎస్ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు.

**హైకోర్టు ఉత్తర్వులు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు లాంటిది**
**సోసైటీ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గుగులోత్ రామస్వామి**

ఖానాపురంమండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలోని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో సోసైటీ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్ మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వులు కాంగ్రెస్ పార్టీకి చెంప పెట్టు లాంటిది అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 921 సహకార సంఘలు ఉండగా గత పాలకవర్గాన్నే పర్సన్ ఇంచార్జ్ చైర్మన్లను డైరెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా రాష్ట్రవ్యాప్తంగా 921 సహకార సంఘాలు ఉండగా ఇందులోని ఉ మ్మడి వరంగల్ జిల్లాలోని ఐదు సహకార సంఘాల మాత్రమే నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరెడ్డి ప్రోద్భలంతో ఐదు సంఘాలను పక్కకు పెట్టి ఐదు సంఘాల ఆపడం కాంగ్రెస్ పార్టీ అవివేకమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి హైకోర్టు చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. సోసైటీ వ్యవస్థ రైతు సంక్షేమం కొసం పని చేస్తుందని ,అంతేగాని రాజకీయం కాదని విమర్శించారు. అధికార పార్టీ ఎమ్మెల్యే , నాయకులు అధికార వ్యామెహంతో సోసైటిపై రాజకీయ కుట్రను చూపెట్టారని రానున్న రోజులలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. సోసైటీల పదవీకాలం ముగిస్తే ఎన్నికలు పెట్టే దమ్ము ధైర్యం ప్రభుత్వానికి లేదని ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు విమర్శించారు. సోసైటీ వ్యవస్థను రాజకీయ కుట్రతో నిర్వీర్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఎన్నో ఏళ్ళుగా సోసైటి పరిధిలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రద్దు చేసి అధికారులపై ఒత్తిడి చేసి కాంగ్రెస్ లీడర్లకు కొనుగోలు కేంద్రాలను అప్పగించారని విమర్శించారు. రిజిస్ట్రేషన్ లేని సంఘాలు కాంగ్రెస్ లీడర్లు కొనుగోలు కేంద్రాలను నడిపిస్తూ కమిషన్ ల రూపంలో రైతు సోమ్మును మింగేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. సోసైటీ ఇంఛార్జీ పాలకవర్గంను ఎందుకు రద్దు పరిచారో ,ఎక్కడ అవినీతి జరిగిందో ప్రజల ముందు కాంగ్రెస్ నాయకులు బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలో ఉత్తమ సోసైటీగా గుర్తింపు ఉన్న ఖానాపురం సోసైటీని సంఘ సభ్యులను నష్టపరిచేవిధంగా కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారని రైతులు ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ వేములపల్లి ప్రకాష్ రావు ,బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహలక్ష్మి వెంకటనర్సయ్య , సోసైటి డైరెక్టర్స్ వేములపల్లి సునీత , నీలం



సాంబయ్య, ఆబోతు అశోక్ ,దేవినేని వేణుకృష్ణ ,బత్తిని భాగ్యమ్మ , భాషబోయిన రాజు ,సొంటి లక్ష్మణ్ , మేకల కుమారస్వామి , బద్దె తిరుపతి, గంగాధరి రమేష్ , అన్నమనేని రవీందర్ రావు, మాజీ ఎంపీటీసీలు ,సర్పంచ్ లు ప్రవీణ్ , సోమయ్య ,మంద్రి రామస్వామి,పూల్య నాయక్ , భూషఆశోక్ ,మచ్చిక అశోక్ , బాలు ,ఐలయ్య ,మాచర్ల కొమ్మాలు ,గుడిపూడి నాగేశ్వర్ రారు , బందారపుశ్రీను , రాజు ,మేడి సమ్మయ్య ,సత్యం రైతులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విత్తన చట్టంపై అవగాహన సదస్సు

– పాల్గొన్న డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 29(సాక్ష్యం న్యూస్) నూతన విత్తన చట్టంను రూపొందించి రాష్ట్రంలోని పలు జిల్లాలలో రైతులతో సమావేశాలు నిర్వహించి ముసాయిదా తీర్మానాన్ని జూన్ 30 లోపు ప్రభుత్వానికి పర్యటించి రైతుల సూచనలు,వ్యవసాయ నిపుణుల సలహాలు తీసుకోనున్నట్లు తెలిపారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా





నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నూతన విత్తన చట్టంపై ముసాయిదా సమావేశాన్ని గురువారం మరిపెడలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో 1966 లో ఏర్పాటుచేసిన విత్తన చట్టం అమలులో ఉందని,ఈ విత్తన చట్టం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉందని పేర్కొన్నారు. ఈ చట్టంలోని కొన్ని లొసుగుల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.దీనిని అరికట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం సమగ్ర విత్తన చట్టం తెచ్చేందుకు నిర్వహించిందన్నారు. అందులో భాగంగా ఏడుగురు సభ్యులతో కూడిన డ్రాఫ్టింగ్ కమిటీని నియమించిందని తెలిపారు. డ్రాఫ్టింగ్ కమిటీ లోని సభ్యులు అందజేయనున్నట్లు వివరించారు. రాష్ట్రంలో సమగ్ర విత్తన చట్టం అమల్లోకి వస్తే రైతులకు నాణ్యమైన వంగడాలు అందుబాటులోకి రావడమే కాకుండా, నకిలీ విత్తనాల బాధ తప్పుతుందని, పంట నష్టపరిహారం త్వరగా అందుతుందని వివరించారు.అనంతరం ప్రముఖ న్యాయవాది,రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ సంఘం సభ్యులు మేక సునీల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పరిచిన ముసాయిదా కమిటీ క్షేత్ర స్థాయిలో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని, సమగ్ర విత్తన చట్టంతో అన్నదాతలకు ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సమగ్ర విత్తన చట్టం బిల్లును ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దొంతి నరసింహ రెడ్డి, వెర్మరెడ్డి ప్రవీణ్ రెడ్డి, జీవన్ రెడ్డి, రెడ్డి,మల్లేష్ యాదవ్,లక్ష్మ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ముదిరెడ్డి గోపాల్ రెడ్డి,కుడితి వెంకట రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రురులో ఉచిత వైద్య శిబిరం

జూన్ 1న వైద్య సేవలు ప్రారంభం

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: మే 29
ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, హెచ్ఆర్ జె ఆర్ ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ మరియు అజరా హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీన తొర్రురులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు, ఈ శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తొర్రురు లోని జడ్పి హైస్కూల్ ప్రాంగణంలో జరగనుంది.
ఈ వైద్య శిబిరంలో సీనియర్ వైద్యులు వివిధ విభాగాల్లో సేవలు





అందించనున్నారు. జనరల్ మెడిసిన్, షుగర్, బీపీ, ఈసీజీ, థైరాయిడ్ పరీక్షలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు, పిల్లల వైద్యం, కంటి పరీక్షలు మరియు ఉచిత కళ్లద్దాల పంపిణీ, చర్మ, నరాల సంబంధిత చికిత్సలు, క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. అలాగే అవసరమైన మందులు ఉ చితంగా పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు హెచ్ ఆర్ జె ఆర్ ట్రస్ట్ ఫౌండర్ %డ% ఛైర్పర్సన్ హనుమాండ్ల ఝూన్సి రాజేందర్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించనున్నారు.ప్రజలందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని, మరిన్ని వివరాల కోసం 80969 82081, 93910 09739 నంబర్లకు సంప్రదించవచ్చు:

## ఇంటిగ్రేటెడ్ గురుకులం మంజూరు చేయడం హర్షణీయం

–సీఎం,డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే పటాలకు పాలభిషేకం

సాక్ష్యం న్యూస్ మే 29 తొర్రూరు ప్రతినిధి
పాలకుర్తి నియోజకవర్గానికి ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని మంజూరు



చేయడం హర్షనీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు.పాలకుర్తి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలను ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి లా చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద బిడ్డలకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలని సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తుందన్నారు.ప్రజా ప్రభుత్వంలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేయలేదని విమర్శించారు.
కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే నియోజకవర్గ అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని, ఝాన్సీ రెడ్డిలు 18 నెలల కాలంలోనే వందల కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మేకల కుమార్,చెవిటి సధాకర్,పింగిలి ఉష,బూర్గుల ప్రశాంతి, బిక్షం గౌడ్,దొంగరి శంకర్,నల్లపు రాజు, వెన్నెం సోమిరెడ్డి,సహదేవ్,ఇమ్మడి శ్రీనివాస్,రాజేష్ యాదవ్,ప్రవీణ్ యాదవ్,రమేష్ నాయక్,మహేష్ యాదవ్, బానోత్ సాగర్, గిరిధర్,వెలుగు మహేశ్వరి,తాటికాయల రాణి, అనిత,నల్ల మాస మహేష్,చిదిరాల రవి, వెంకటయ్య, అభిరామ్,రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మీరెడ్ బుక్ బెదిరింపులు భయపడేది లేదు

రాష్ట్రానికి ఏం చేశారో చెప్పండి చూద్దాం
టిడిపికి గడికోట్ శ్రీకాంత్ సవాల్

కడప,మే29(సాక్ష్యం): చంద్రబాబు పదహారేళ్ళ పాలనలో ఒక్క మెడికల్ కాలేజీ తెచ్చారా అని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ హయంలోనే ఫ్యాక్షన్ క్రియేట్ చేశారు.. రాయలసీమలో వైఎస్ఆర్ ఫ్యాక్షన్ అరికట్టేందుకు కొత్త నేతలను తీసుకు వచ్చారు.. మీ దుష్ట శక్తుల సాయంతో జగన్ ను ఓడించినంత మాత్రాన మీరు సాధించింది ఏమీ లేదన్నారు. ప్రజలకు మంచి చేయటం అంటే వైఎస్సార్, ఎన్టీఆర్ లాంటి నేతలు గుర్తుకు రావాలి.. కడపలో మహానాడు అనగానే జిల్లాకు ఉన్న పేరును కూడా మార్చిన చంద్రబాబు.. మీకు బుద్ధి చెప్పే రోజు వస్తుంది.. మీరు కడపలో సక్సెస్ అవ్వాలంటే మీరు ఇచ్చిన హామీలు అమలు చేస్తేనే అవుతారు.. మీ హామీలు అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేయటం తప్ప మీరు చేసేదేమీ లేదు.. జగన్ ప్రజానాయకుడు.. ఆయన ఎక్కడకు వెళ్ళినా తండోపతండాలుగా జనం వస్తారు.. ఫైనల్ గా కడప మహానాడు ఫెయిల్.. మీ రెడ్ బుక్ చూసి ఎవరూ భయపడటం లేదు అని గడికొట శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు. కడప నేతలు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి.. కడప జిల్లా సహా రాష్ట్రానికి ఎవరి హయాంలో మంచి జరిగిందో ఆలోచన చేయాలి అన్నారు. వ్యవసాయం దండగ అని పుస్తకంలో రాసుకున్నది ఎవరు.. పోలవరాన్ని ఈ దశకు తెచ్చిందెవరు.. శ్రీశైలం ప్రాజెక్టుకు నీరు నిలుపుకునే ఆలోచన చేయరు.. ఏపీలో జలయజ్ఞం కింద వైఎస్సార్ ఎన్ని ప్రాజెక్టులు తెచ్చారో అందరికీ తెలుసు.. ఈ ఏడాదిలో ఎన్ని రాజకీయ హత్యలు జరిగాయని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, మేలు చేయాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబే వైసీపీ వాళ్లకు పనులు చేయొద్దు టీ-డీపీ వాళ్ళకే పనులు చేయాలని పిలుపు ఇచ్చారు అని గడికొట శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. వైసీపీ వాళ్లను ఆఫీస్ కి రావొద్దంటారా.. వైసీపీ వాళ్లంటే ఏమనుకుంటారు.. ఇవాళ నరేంద్ర మోడీని పొగుడుతున్న చంద్రబాబు ఐదేళ్ల క్రితం ఆయనను ఎలా తిట్టారో అందరూ చూశారు.. అంత ధైర్యం ఉంటే ఒంటరిగా పోటీ- చేయటానికి ఎందుకు భయపడ్డారు అని అడిగారు. ఎన్టీఆర్, చంద్రబాబును పొగిడినట్లు- ఏఐ వీడియోలు తయారు చేయించి చూపిస్తున్నారు.. అదే ఎన్టీఆర్ చనిపోయే ముందు చంద్రబాబు గురించి మాట్లాడిన మాటలు కూడా వేయాలి కదా అన్నారు. మీరు రాష్ట్రానికి ఏ ప్రాంతానికి మేలు చేశారు.. మీ పేరు చెబితే గుర్తుకు వచ్చే ఒక్క పథకం గురించి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఇక, మాట్లాడితే నేను హైదరాబాద్ నిర్మించా అంటారు.. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వైసీపీ నేత గడికొట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి.. వైసీపీ కోవర్టులు టీడీపీలోకి వెళ్ళి హత్యలు చేస్తున్నారు అంటున్నారు.. ఇంతకన్నా దుర్మార్గం ఉంటుందా..అని ప్రశ్నించారు.

## సిట్ కస్టడీకి లిక్కర్ కేసు నిందితులు

అమరావతి,మే29(సాక్ష్యం): లిక్కర్ స్కామ్‌లో నిందితులను సిట్ కస్టడీకి అప్పగించాలన్న సిట్ వినతిని ఎసిబి కోర్టు అనుమతించింది. కస్టడీ కోసం ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని మూడు రోజులు.. అలాగే ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను వారం రోజులపాటు- తమ కస్టడీకి అప్పగించాలంటూ పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషన్‌పై వాదనలు పూర్తికావడంతో ఏసీబీ కోర్టు గురువారం తీర్పు వెల్లడించింది. నలుగురు నిందితులను రెండ్రోజులపాటు- కస్టడీకి అనుమతించింది. ఈనెల 30, 31 తేదీల్లో ఉదయం 8 గంటల నుంచీ సాయంత్రం 6 గంటల వరకూ విచారించేందుకు సిట్ అధికారులకు అనుమతించింది. కాగా, ఏపీ లిక్కర్ స్కాంపై పూర్తిగా దర్యాప్తు చేయాలని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు- చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగానే కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అతడు చెప్పిన వివరాలు ఆధారంగా విశ్రాంతి ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిలతోపాటు- బాలాజీ గోవిందప్పను పోలీసు అధికారులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. అయితే, వీరిని తమ విచారణకు అప్పగించాలంటూ సిట్ అధికారులు ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. అయితే, ఇప్పటికే కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని సిట్ అధికారులు ఒకసారి కస్టడీకి తీసుకుని విచారించారు. మరోసారి అతడిని కస్టడీకి అప్పగించాలంటూ సిట్ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో రెండ్రోజుల కస్టడీకి అనుమతినిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా గండికోట

78 కోట్ల పర్యాటక శాఖ నిధులను కేటాయించాం
గండికోటను సందర్శించిన కేంద్రమంత్రి పెమ్మసాని

కడప,మే29(సాక్ష్యం): గండికోటను ఒక అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోని గండికోటకు సుమారు 78 కోట్ల పర్యాటక శాఖ నిధులను కేటాయించాం అని తెలిపారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తో కలిసి పెమ్మసాని గండికోట ప్రాంతాన్ని ఈరోజు పరిశీలించారు. శిథిలమైన నిర్మాణాలను, అద్భుతమైన శిల్పకళ నైపుణ్యాన్ని పరిశీలించిన ఆయన ఈ ప్రాంతాన్ని మరో గ్రాండ్ కెన్యాన్ గా పర్యాటక అభివృద్ధి దిశగా నడిపించాలని అన్నారు. ఇక, శ్రీకృష్ణదేవరాయలు హయాంలో భారతదేశం మొత్తంపై దండయాత్రలు



జరిగినా గండికోటను మాత్రం శత్రువులు చేదించలేకపోయారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. దాదాపు 200 ఏళ్లకు పైగా మనవాళ్లు ఈ కోటను, విజయనగర సామ్రాజ్యాన్ని కాపాడారు.. అందులో ప్రధాన పాత్ర పోషించిన చీఫ్ కమాండర్ పెమ్మసాని రామలింగ నాయుడు కవచంలా నిలబడ్డారని గుర్తు చేశారు. 1350వ సంవత్సరం నుంచి 1550వ సంవత్సరం వరకు అనేక మంది ఈ గండికోటను శత్రు దుర్భేధ్య కోటగా నిర్మించడంతో పాటు- పాలించారని వెల్లడించారు. విజయనగర సామ్రాజ్య యుద్ధాలలో మెలకువలు తెలిసిన సైనికులను తయారు చేయడంలోనూ, సైనిక శిక్షణ ఇవ్వడంలోనూ ఈ ప్రాంతం పేరుగాంచింది.. శత్రువులు కోట లోపలకు అడుగు పెట్టడానికి వీలు లేకుండా అప్పట్లోనే అద్భుతమైన ఆర్కి-టె-క్చర్ తో ఈ కట్టడాలు నిర్మించారని పెమ్మసాని పేర్కొన్నారు. అయితే, శ్రీకృష్ణదేవరాయలు అనంతరం ఇక్కడి కట్టడాలు బాగా పాడుబడ్డాయని కేంద్రమంత్రి పెమ్మసాని అన్నారు. ఇంతటి ఘన చరిత్ర, మన భావితరాలకు తెలియ జేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది.. అమెరికాలోని గ్రాండ్ కెన్యాన్ కూడా ఇలాగే ఉంటు-ంది.. కానీ అక్కడ గ్రాండ్ కెన్యా న్ కి గండికోటలో లాగా నది ప్రవాహం ఉండదు.. ప్రకృతి అద్భుత నిర్మితమైనటు-వంటి కొండలు ఉన్నటు-వంటి ఈ ప్రాంతాన్ని అద్భుతంగా అభివృద్ధి చేయవచ్చు అన్నారు. ఈ ప్రాంతం మా పూర్వీకులకు చెందినది కాబట్టి.. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోని ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేశాం.. కేంద్ర టూరిజం శాఖ మంత్రితో మాట్లాడి సుమారు రూ. 78 కోట్ల నిధులను గండికోట అభివృద్ధి కోసం కేటాయింపు చేసుకున్నాం.. కాంట్రాక్ట్ -టె-ండర్లని తుది దశలో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.. ఎమ్మెల్యే కూడా చొరవ చూపి పనులు త్వరగా పూర్తయ్యేలా చేస్తామని భరోసా ఇచ్చారు.. సీఎం చంద్రబాబు శ్రీకృష్ణదేవరాయలు 100 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు-చేస్తామని మాట ఇచ్చారు.. కూటమి ప్రభుత్వం రాయలసీమ ప్రజలకు నిత్యం అందుబాటు-లో ఉంటు-ందనడానికి ఇదే నిదర్శనమని కేంద్రమంత్రి చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు.

# రాష్ట్రం పునర్నిర్మాణమే లక్ష్యం

**విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా పయనం**

**ఒక్కో ఇటుక పేరుస్తూ వస్తున్నాం**

**సంపద సృష్టించడమే తెలుగుదేశం పార్టీ విధానం**

**గొడ్డలిపోటు రాజకీయాలకు టిడిపి దూరం**

**కష్టాలు చూసి బెదిరలేదు.. సవాళ్లకు పారిపోలేదు.**

**ఉగ్రవాదులనే కాదు..ఆర్థిక ఉగ్రవాదులను తరిమి కొట్టాల్సిందే**

**రాజకీయాల ముసుగులో ల్యాండ్, శాండ్, మైన్స్ దోపిడీ**

**డ్రగ్స్, గంజాయి అమ్మితే అదే చివరి రోజు**

**ఆడబిడ్డల జోలికి వస్తే అవే వారికి అంతిమ ఘడియలు**

**కలసికట్టుగా సాగితే వైకాపా మటుమాయం తప్పదు**

**కడప మహానాడు బహిరంగ సభలో చంద్రబాబు ఉద్వేగ పూరిత ప్రసంగం**

కడప,మే29(సాక్ష్యం):
విధ్వంసానికి గురైన రాష్ట్రం పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఒక్కో ఇటుక పేరుస్తూ పునర్నిర్మాణానికి అంకితమై పనిచేస్తున్నామని తెలుగుదేశం అధినేత, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వైనాట్ గొడ్డలిపోట్లు అనేవి మన విధానం కాదు. ప్రతిక్షణం కష్టపడి పనిచేయడం మన విధానం. కష్టాలు చూసి బెదిరిపోలేదు.. సవాళ్లు చూసి పారిపోలేదు. క్లైమోర్ మైన్లకే భయపడలేదు.. సమస్యలకు భయపడతానా అంటూ వ్యాఖ్యానించారు. ఇటుక, ఇటుక పేర్చుతూ విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం. పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం నా జీవిత ఆశయం. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నా కష్టం నాకోసం కాదు.. నన్ను నమ్మిన జనం కోసం పాటుపడుతున్నానని అన్నారు. మూడ్రోజుల కడప మహానాడు ముగింపు సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో చంద్రబాబు ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. దేశానికి ఉగ్రవాదుల వల్ల చాలా నష్టం. రాష్ట్రంలో



ఆర్థిక ఉగ్రవాదుల వల్ల కూడా అంతే నష్టం. ఆర్థిక ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. రాజకీయాల ముసుగులో ల్యాండ్, శాండ్, మైన్స్ దోచేశారు. డ్రగ్స్, గంజాయి అమ్మితే అదే చివరి రోజని హెచ్చరిస్తున్నా. ఆడబిడ్డల జోలికి వస్తే అవే వారికి అంతిమ ఘడియలు అని హెచ్చరించారు. మనం కలిసికట్టుగా ఉంటే.. వైకాపా అడ్రస్సే ఉండదని చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవుని గడపలో తొలి మహానాడు సూపర్ హిట్ అయిందని చంద్రబాబు అన్నారు. కడప..తెలుగుదేశం పార్టీ అడ్డా అన్నారు. అది నిరూపించేందుకే ఇక్కడ మహానాడు నిర్వహించామన్నారు. అన్ని దారులు కడపవైపే ఉన్నాయి.. పార్టీ శ్రేణులతో కడప దిగ్బంధమైంది. కడప గడపలో మార్పు కనిపిస్తోంది. అహంకారంతో విర్రవీగే వారికి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. వైకాపాకు రాయలసీమలో 7 సీట్లు వస్తే.. కడప జిల్లాలోనే కూటమి 7 గెలిచింది. 2029 ఎన్నికల్లో ఉమ్మడి కడపలో పదికి పది స్థానాలు గెలవాలి. తెదేపా కార్యకర్తలే నా బలం, బలగం. మొన్నటి విజయం వెనుక కార్యకర్తల పోరాటం, త్యాగం, కష్టం ఉంది. గత పాలనలో హింసా రాజకీయాలు, కేసులు, అణచివేతలు రాజ్యమేలాయి. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిస్తామని తెదేపా, జనసేన, భాజపా కూటమి ఏర్పాటు- చేసి ప్రజలముందుకొచ్చాం. 94 శాతం స్ట్రయిక్ రేట్‌తో అదిరిపోయే విజయం సాధించాం అని వివరించారు. ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. జూన్ 12 నాటికి 500 సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయి. వాట్సప్‌లో హాయ్ అని పెడితే పనులు జరుగుతాయి. 2027 డిసెంబరు



నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. గత పాలనలో భూతానికి పరిశ్రమలు వెనకడుగు వేశాయి. భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేస్తున్నామని హామీ ఇచ్చా. రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత నాది. రాయల సీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తాం. రాయలసీమ అభివృద్ధికి బ్లూప్రింట్ ఉంది. ఆరు నెలల్లో కడప హజ్‌హౌస్ పూర్తి చేస్తాం. కర్నూలుకు హైకోర్టు బెంచ్ తప్పకుండా వస్తుంది. జూన్ 12లోగా కడపలో రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తామని చంద్రబాబు ప్రకటించారు. జన సముద్రంతో కడప నిండిపోయింది అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మంచి చేస్తే ప్రజలు అండగా ఉంటారని కడప ప్రజలు నిరూపించారు.. ఉదయం నుంచి అన్ని దారులు కడప వైపే చూస్తున్నాయి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జరిగిన మొదటి మహానాడు సూపర్ హిట్ అయింది.. కడప గడపలో మార్పు వస్తుందని ఆనాడే చెప్పాను.. అహంకారంతో విర్రవీగే వారికి కడప జిల్లా ప్రజలు బుద్ధి చెప్పారు.. 2029లో పదికి పది సీట్లు సాధించడానికి మీరు సిద్ధమా.. సార్వత్రిక ఎన్నికల్లో రాయలసీమ ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు.. రాయలసీమలో వైసీపీకి ఏడు సీట్లు- వస్తే, కూటమికి అధిక సీట్లు- వచ్చాయి.. ఓడిపోయిన పార్టీ ఇప్పటికీ అర్థం చేసుకోలేదు అర్థం చేసుకోదు కూడా.. ప్రజల జీవితాల్లో మార్పు తేవడానికి పుట్టిన పార్టీ టీడీపీ.. ప్రపంచంలోనే ఒక కేస్ స్టడీ వైసీపీ అని చంద్రబాబు మండిపడ్డారు. ఇక, ఎన్నికల్లో గెలుపులు ఓటములు కొత్త కాదు.. కార్యకర్తలే నా బలం బలగం అని సీఎం చంద్రబాబు అన్నారు. జనసేన, బీజేపీతో కలిసి కూటమి ఏర్పాటు- చేసాం.. దాని ప్రభావం అంతా ఇంతా కాదు.. 83 మంది ఎమ్మెల్యేలకు 30 వేల మెజార్టీ వచ్చింది అన్నారు. ముగ్గురికి 90 వేల పైన మెజార్టీ వచ్చింది.. గొడ్డలి పోటుమన రాజకీయం కాదు.. ప్రతి క్షణం కష్టపడి పని చేయడం మన విధానం.. అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణ చేశాం.. ఎస్సీలకు సామాజిక న్యాయం చేసింది.. ఇక, టీడీపీకి వెన్నెముక బీసీలు.. బీసీలకు నేను సామాజికంగా ఆర్థికంగా పెద్దపీట వేస్తాను అన్నారు. రూ. 47,756 కోట్లు కేటాయించాం.. ఎస్సీ, ఎస్టీలకు రుఫ్టాప్ సోలార్ ఏర్పాటుకు ఉచితంగా డబ్బులు ఇస్తాం.. బీసీలకు మూడు కిలోవాట్ల వరకు 98,000 సబ్సిడీ ఇస్తాం అని హామీ ఇచ్చారు. శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా చేపడతాం అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసింది టీడీపీ.. కూటమి ప్రభుత్వం రాకుండా ఉండి ఉంటే మీ భూములు గోవిందా అయ్యేవి.. ఇక, రాబోయే మహానాడు నాటికి భూ సమస్యలు లేకుండా చూస్తానని చంద్రబాబు అన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో 10 నిమిషాల్లో టెర్రరిస్టుల స్థావరాలను మన సైన్యం ధ్వంసం చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అలాగే, డ్రగ్స్, గంజాయితో యువత నిర్వీర్యమైపోయింది.. ఎవరైనా సరే గంజాయి, డ్రగ్స్ అమ్మితే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. మా ఆడబిడ్డల జోలికి వస్తే ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి అన్నారు. ఇక, పోలవరం రాష్ట్రానికే ఒక వరం.. కేంద్రానికి చెప్పి పోలవరాన్ని ఒక గాడిన పెట్టాం.. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తాం.. గత పాలనలో మూడు ముక్కలు ఆట ఆడి రాజధాని లేకుండా చేశారు అని సీఎం చంద్రబాబు ఆరోపించారు.

# రాయలసీమ అడ్డా..టిడిపి గడ్డ

**దేవుని గడపలో మహానాడు సూపర్ సక్సెస్**

**వైనాట్ 175 అంటే..ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు**

**తాడేపల్లి ప్యాలెస్‌కే జగన్‌ను పరిమితం చేశారు**

**ఇచ్చిన హామీలు అమలు చేస్తూ పోతాం**

**త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం**

**అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా తయారు చేసిన జగన్**

**రెడ్‌బక్ అంటేనే వణికిపోతున్న నేతలు**

**కడప బహిరంగ సభలో లోకేశ్ ఘాటు వ్యాఖ్యలు**

కడప,మే29(సాక్ష్యం):
దేవుని కడపలో మహానాడు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. తిరుమల తొలి గడప.. దేవుని కడప. దేవుని కడప, ఒంటిమిట్ట, అమీన్‌పీర్ దర్గా ఉన్న పుణ్యభూమి. పౌరుషం, ఆత్మీయత, మహిళలను గౌరవించడం నేర్చుకోవాల్సిన గడ్డ ఇది. మాస్ జాతర మహానాడు అదిరిపోయింది. పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెప రెపలాడుతోందని అన్నారు. మహానాడు బహిరంగ సభలో తన ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపారు. 2024లో మాస్ విక్టరీ మనందరం చూశాం. 94 శాతం స్ట్రయిక్ రేట్‌తో చరిత్రను తిరగరాశాం. ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటు దెబ్బ. జెండా పీకేస్తాం అన్నారు, పార్టీ లేకుండా చేస్తామన్నారు.. కానీ వారే అడ్రస్ లేకుండా పోయారు. వై నాట్ 175 అన్నారు.. వారికి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని నారా లోకేశ్ అన్నారు. 175 నియోజకవర్గాలకు గాను 164 సాధించాం ఇది ఆల్ టైం రికార్డ్ అని పేర్కొన్నారు. జెండా పీకేస్తాం అన్నారు.. ఇప్పుడు వాళ్ళ పార్టీ ఆఫీసుకు టూలెట్ బోర్డు పెట్టారని ఆరోపించారు. మన బొమ్మలు పెట్టి బాక్సింగ్ చేశారు.. ప్రజలు ఇప్పుడు ఫుట్‌బాల్ అడుకునే పరిస్థితి వచ్చింది. ఏ తప్పూ చేయని మన అధినేత చంద్రబాబును జైల్లో పెడితే.. ప్రజలు జగన్‌ను తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టి లాక్ చేశారు. మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరు.. ట్రెండ్ సెట్ చేస్తారు. అది సినిమా స్క్రీన్ అయినా..పొలిటికల్ స్క్రీన్ అయినా.. ఆయన ఒక లెజెండ్. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు.. ఒక ప్రభంజనం. ఆయనే రాముడు, కృష్ణుడు, అర్జునుడు, భీముడు,




కర్ణుడు అంటూ గంభీరఉపన్యాం ఇచ్చారు. సీబీఎన్ అంటే ప్రజలందరికీ ధైర్యం. అభివృద్ధి వికేంద్రీకరణ అనేది మన అజెండా. గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ప్రదేశ్‌గా మార్చింది. కొత్త పరిశ్రమలు తీసుకురాకపోగా..పక్క రాష్ట్రానికి పంపారు. ప్రమాదకర మద్యంతో 30వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. గత ప్రభుత్వం మద్యం ద్వారా రూ.వేల కోట్లు లూటీ చేసింది. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు కూటమి ఏర్పడింది. ప్రజలు కూటమిని ఆశీర్వదిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నాం అని లోకేశ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.అప్పుడు హైటెక్ సిటీ ఇప్పుడు క్వాంటం హాలీ అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఇక, నా పైన కూడా 23 కేసులు పెట్టారు.. తగ్గేదే లేదు అని ఆనాడే చెప్పాం.. విధ్వంసం పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది.. ఒక్క కంపెనీ తీసుకురాక పోగా ఉన్న కంపెనీలను పక్క రాష్ట్రాలకు వెళ్లేలా చేశారు.. జే బ్రాండ్ లిక్కర్ పేరుతో మద్యం కంటే విషం పంచారని ఆరోపించారు. అయితే, పవన్ కళ్యాణ్ నాకు అన్నతో సమానం.. జెండాలు, అజెండాలు పక్కన పెట్టి పవన్ కళ్యాణ్ మన కోసం పని చేశారని చెప్పుకొచ్చారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సులలో ఫ్రీబస్ ను నా అక్కా చెల్లెమ్మలకు కల్పిస్తున్నాం అన్నారు. అలాగే, 16 వేల మందితో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం.. గత ఎన్నికల్లో ప్రభుత్వ ఉద్యోగులందరూ కూటమి ప్రభుత్వానికి సహకరించారు.. ఉద్యోగుల సమస్యలన్నింటినీ ఒక పద్ధతి ప్రకారం కూటమి సర్కార్ పరిష్కరిస్తుంది.. 8 లక్షల కోట్ల పెట్టుబడులు ఒప్పందాలు కుదిరాయి, దీని ద్వారా 6 లక్షల ఉద్యోగాలు వస్తాయని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.అలాగే, వైసీపీ హయాంలో ఇబ్బంది పడ్డ కుటుంబాలను కలుస్తున్నాను అని మంత్రి లోకేష్ తెలిపారు. వైసీపీ కార్యకర్తల్లారా ఏనాడైనా మీ నాయకుడు కలిశారా?.. 25 ఎంపీ స్థానాల్లో కూటమి 21 స్థానాల్లో గెలిచింది..
దీంతో కేంద్ర ప్రభుత్వం మనతో కలిసి పని చేస్తుంది.. మూడు పార్టీలు కలిసి ఉన్నప్పుడు చిన్న చిన్న సమస్యలు సహజం.. మిస్ ఫైర్లు, క్రాస్ ఫైర్లు, విడాకులు ఉండకూడదు.. ఈగోలు వదిలి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. ఇక, తల్లిని చెల్లిని గెంటింది ఎవరు?.. బాబాయినీ చంపింది ఎవరు?.. జే బ్రాండ్ అమ్మి ప్రజల రక్తం పీల్చింది ఎవరు?.. అందరూ రెడ్ బుక్ రెడ్ బుక్ అంటున్నారు.. ఎందుకయ్యా అంత భయం.. రెడ్ బుక్ అనగానే ఒకడికి గుండెపోటు-, ఇంకొకడికి బాత్ రూంలో కాలు విరిగింది, మరొక్కడు ఎక్కడ ఉన్నాడో తెలియదు.. అర్థ మైందా రాజా.. రాయలసీమ గడ్డా టీడీపీ అడ్డా అని నారా లోకేష్ వ్యాఖ్యానించారు.

## ఆదివారాల్లోనూ రేషన్ పంపిణీ

జూన్ 1 నుంచే అమలుకు నిర్ణయం
పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి,మే29(సాక్ష్యం): జూన్ 1 నుంచి దివారాల్లోనూ రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తామని పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రజల ఇబ్బందులు గుర్తించి రేషన్ షాపుల ద్వారా పంపిణీకి శ్రీకారం చుట్టాం అని, రైస్ స్మగ్లింగ్ అనేది లేకుండా చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. పనులు మానుకుని రేషన్ వ్యాన్ కోసం ఎదురు చూసే విధానానికి స్వస్తి



పలికామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రజల కోసం పని చేస్తున్నాయని చెప్పారు. మార్కెట్‌లో ధరల పెరుగుదల ఉంటే.. సబ్సిడీపై రేషన్ షాపుల ద్వారా ఇస్తామని స్పష్టం చేశారు. ప్రతి నెల 1 నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో కూడా రేషన్ షాపులు పని చేస్తాయని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. జూన్ ఒకటి నుంచి రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీకి ప్రభుతం అన్ని ఏర్పాట్లు చేసింది. దాదాపు 29,760 రేషన్ డిపోల ద్వారా ఇచ్చేలా పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు- పూర్తి చేసింది. విజయవాడ మధురానగర్‌లోని 218 రేషన్ షాపులో అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. మంత్రి నాదెండ్ల మనోహర్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ స్వయంగా పరిశీలించారు. ఈపోస్ మిషన్, ఎలక్ట్రానిక్ కాటా పని తీరును దగ్గరుండి మరీ చెక్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... 'జూన్ 1 నుంచి రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తాం. 29,760 షాపుల్లో అన్ని ఏర్పాట్లు-చేశాం. గత ప్రభుత్వం ఇంటింటికీ రేషన్ పేరుతో మాయ చేసింది. వేల కోట్లు-దుర్వినియోగం అయ్యేలా చేశారు. ప్రజల ఇబ్బందులు గుర్తించి రేషన్ షాపుల ద్వారా పంపిణీకి శ్రీకారం చుట్టాం. రైస్ స్మగ్లింగ్ అనేది లేకుండా చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఈకేవైసీ 96 శాతం పూర్తి చేశాం.. దేశంలోనే ఇది ఒక రికార్డు. పనులు మానుకుని రేషన్ వ్యాన్ కోసం ఎదురు చూసే విధానానికి స్వస్తి పలికాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రజల కోసం పని చేస్తున్నాయని చెప్పారు. 'కోటి 46 లక్షల రేషన్ కార్డులు ఏపీలో ఉన్నాయి. జూన్ ఒకటి నుంచి 4.40 లక్షల మందికి సరుకులు ఇస్తున్నాం. మార్కెట్‌లో ధరలు పెరుగుదల ఉంటే సబ్సిడీపై రేషన్ షాపుల ద్వారా ఇస్తాం. ప్రతి రేషన్ షాపు ఫొటో తీసి యాప్ ద్వారా ఆన్ లైన్లో ఉంచాం. అన్ని షాపులకు ఈ సాయంత్రానికి సరుకులు చేరుతాయి. ఈపోస్ మిషన్, కాటా, సర్వీసింగ్ ఉచితంగా చేయిస్తున్నాం. నేడు రాష్ట్ర వ్యాప్తంగా ట్రయల్ రన్ నిర్వహించాం. 218 షాపు డీలర్ పసుపులేటి శివప్రసాద్ ముప్పై యేళ్లుగా డీలర్‌గా ఉన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు వారి ఇళ్లకే వెళ్లి సరుకులు అందజేస్తాం. అన్ని విధాలా డీలర్లను కూడా ఇందుకు సన్నద్ధం చేశాం. 1 నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో కూడా రేషన్ షాపులు పని చేస్తాయి. ఎండియూలు పది శాతం డబ్బులు కట్టారు. మిగతా డబ్బు కార్పొరేషన్ ద్వారా కట్టి.. వాహనాలు వారికే ఇస్తున్నాం. ప్రజలు కూడా రేషన్ షాపుల ద్వారానే ఇవ్వాలని కోరుతున్నారు. 15 రోజుల్లో వారికి వీలున్న సమయాల్లో సరుకులు తెచ్చుకుంటారు. 29,760 రేషన్ షాపుల్లో సరుకులు పంపిణీ ఉంటు-ంది. మార్కెట్లో పెరిగే వస్తువులను బట్టి.. రేషన్ షాపుల్లో తక్కువ ధరకే అందిస్తాం. ప్రతి కుటు-ంబానికి ఆహార భద్రత కల్పించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశం' అని మంత్రి నాదెండ్ల తెలిపారు.

# సిపిఐ మండల కార్యదర్శిగా హనుమంతరావు ఎన్నిక

## సహాయకార్యదర్శిగా రాజేశ్వరరావు



కోదాడ మే 29 (సాక్ష్యం) కోదాడ పట్టణంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో పోతురాజు సత్యనారాయణ అధ్యక్షతన గురువారం నాలుగవ సిపిఐ మండల మహాసభను నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శిగా బత్తినేని హనుమంతరావు సహాయ కార్యదర్శిగా పోతురాజు రాజేశ్వరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ ,గ్రామాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు , కోదాడ మండలంలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి నాయకుల పూర్తి సహాయ సహకారాలతో బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు వీరితోపాటు ఏడుగురు సభ్యుల మండల కార్యవర్గం బత్తినేని హనుమంతరావు, పోతురాజు రాజేశ్వరరావు, బొల్లు ప్రసాదు, మాతంగి ప్రసాదు , కొండా కోటేశ్వరరావు ,కంబాల స్వామి, పస్తం సుందరయ్య ,గోసు నగేష్ మధ్యానపు హైమావతి ఆహ్వాన కమిటీ సభ్యులుగా గొట్టెముక్కల కోటి నారాయణ, పోతురాజు సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

# కామ్రేడ్ రఘుపాల్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ : మే 29 హైదరాబాద్ ఉప్పల్‌లోని శుభం హాల్‌లో గురువారం రోజున నిర్వ హించిన మాజీ సీపీఎం హైదరాబాద్ నగర కార్యదర్శి, పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ గంగసాని రఘుపాల్ దశదిన కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా రఘుపాల్ చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళు లర్పించారు. కామ్రేడ్ రఘుపాల్ కార్మిక వర్గ ఉ ద్యమం కోసం జీవితాంతం పోరాడిన సమర్థవంతమైన నాయకుడని, ఆయన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలా పూడికతీత పనులను

# పర్యవేక్షించిన కార్పొరేటర్ మేకల సునీతరామ్ యాదవ్

మల్కాజిగిరి మే 29 (సాక్ష్యం న్యూస్) వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నాల పూడికతీత పనుల కోసం మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి 27 లక్షల నిధులను మంజూరు చేయించినట్లు కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ తెలిపారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమాన్ పేట్, జ్యోతి నగర్ ప్రాంతాలలో నాలాలలో పేరుకుపోయిన పూడికతీత పనులను ఆమె గురువారం సర్కిల్ ఏఈ దివ్య జ్యోతి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాళాలలో పేరుకున్న చెత్త, వ్యర్థాలతోపాటు కూడికతీత ను సకాలంలో తొలగించి వర్షపు నీరు సజావుగా వెళ్లిపోవడానికి అధికారులు సిబ్బంది చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, సిద్ధిరాములు మర్రి శీను, వాసుదేవరావు, హబీబ్, వర్క్ ఇన్స్పెక్టర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యువ నేతాజీ ఫౌండేషన్

# ఆధ్వర్యంలో 401వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్ మే29(సాక్ష్యం న్యూస్ ) : యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కు చెందిన మిట్టపల్లి గోవింద్ - ఝాన్సీ దంపతుల కుమారుడు " రిత్విక్ చంద్ర " పుట్టనరోజు సందర్భంగా మిట్టపల్లి గోవింద్ - ఝాన్సీ దంపతుల సహకారంతో ములుగు రోడ్డు, హనుమకొండ లోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలోనీ వృద్ధులకు 401వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి గోవింద్ - ఝాన్సీ, రిత్విక్ చంద్ర, వర్శిని, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చిదిద్దేందుకు

# ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు



మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 29 మే ఐడీవోసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చదువుపైనే దృష్టి సారించాలన్నారు.మాదక ద్రవ్యాల వినియోగం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలని, గంజాయి, మత్తు పదార్థాలు దరి చేరకుండా కళాశాల యాజ మాన్యాలు, తల్లి దండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, ఆరోగ్య పరిస్థితుల గురించి వైద్యాధి కారులతో అవగా హన కార్య క్రమాలు నిర్వహిం చాలన్నారు. కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు గురించి తెలియజేసేలా పోలీస్ యంత్రాంగం తరపున కృషి చేస్తున్నామన్నారు. నిరంతర తనిఖీలు నిర్వహించి గంజాయి మత్తు పదార్థాల రవాణాను అరికడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ రెవిన్యూ ,పోలీస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సాయిబాబా మందిరంలో పూజలు, అన్నదానం



కోదాడ 29 ( సాక్ష్యం) మండల పరిధిలో నల్లబండగూడెం రామాపురం క్రాస్ రోడ్డు వద్ద శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం విశేషమైన పూజలు అన్నదానము నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని అన్నదానాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ చైర్మన్ నలపాటి నరసింహారావు అర్చకులు సాయి శర్మ తదితరులు పాల్గొన్నారు

### జై హింద్ జై భారత్ యాత్రకు తరలి వెళ్లిన వెంకటాపురం

## డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

అల్వాల్ సర్కిల్ మే 29 (సాక్ష్యం న్యూస్) నిజాంపేట్, బాచుపల్లి లో కొలను గోపాల్ రెడ్డి కన్వెన్షన్ హాల్లో జరగనున్న జైహింద్ జై భారత్ యాత్ర సభకు మల్కాజ్గిరి నియోజకవర్గంలోని వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు భాస్కర్, కాంటస్టేడ్ కార్పొరేటర్ టిఎన్ సంజీవ్ కుమార్, ఆధ్వర్యంలో జైహింద్ జై భారత్ యాత్ర సభకు తరలి వెళ్లిన వెంకటాపురం డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు. పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా పరామర్శ






జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: మే 29 చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త, మాజీ వార్డ్ మెంబెర్ బొడ్డు వీరేష్ గురువారం గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి అక్కడికి చేరుకొని పార్థివా దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గొట్టుకున్న చరవానీలను బాధితులకు అందజేసిన సీఐ

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ : పలుచోట్ల వివిధ కారణాలవల్ల పోగొట్టుకున్న చరవాణి లను ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ గురువారం బాధితులకు అందజేశారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా బాధితుల ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టి, పోయిన సెల్ ఫోన్ లను రికవరీ చేసి బాధితు తులు01. మహిపాల్02. హరికృష్ణ03. మొహమ్మద్ షయాద్ 04. అయ్యార్ 05.నరసింహులు06. నవీన్07. శ్యామల లు తమ చరవాణి లను అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

### శ్రీ రేణుక ఎల్లమ్మ ప్రతిష్టాపన మహోత్సవానికి

## ప్రజాప్రతినిధులకు ఆహ్వాన పత్రిక అందజేత!



సాక్ష్యం న్యూస్ , శివంపేట శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన శ్రీ రేణుక ఎల్లమ్మ నూతన ఆలయ నిర్మాణ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా బీసీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ నాయకత్వంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగింది. అలాగే కాసాల యాదన్న కొల్చారం మండల్ మాజీ వైస్ ఎంపీపీ సావిత్రి రెడ్డి ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం .బుర్ర పోచ గౌడ్ ,బొందిలా శ్రీనివాస్ గౌడ్ ,బుర్ర మహేష్ గౌడ్,బుర్ర తిరుపతి గౌడ్, బుర్ర రమేష్ గౌడ్ ,బుర్ర ఆంజనేయులు గౌడ్ బుర్ర సత్యం గౌడ్ కర్రె రమేష్ గౌడ్ ,బాసంపల్లి శ్రీధర్ గౌడ్ , నరేష్ గౌడ్ ,బి జి ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉప సర్పంచ్ రెడ్యాకు

# నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



ఖానాపురం మే 29( సాక్ష్యం న్యూస్ ) : ఖానాపురం మండలం లోని రాగంపేట గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సీనియర్ రాజకీయ నాయకుడు భూక్యా రెడ్యానాయక్ అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు , ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య లు రెడ్యా మృత దేహంపై పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాగంపేట మాజీ సర్పంచ్ భాష బోయిన ఐలయ్య ,రాజేశ్వరరావు, గుండం రామకృష్ణ ,గుగులోతు కిషన్ ,గుగులోతు రమేష్ , భూక్య జితేందర్ , స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!



సాక్ష్యం న్యూస్ ,శివంపేట. శివంపేట మండల పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మరియు శివంపేట గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గం సభ్యులు వంజరి కొండల్ పెళ్లిరోజు సందర్భంగా శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా పెళ్లిరోజు శు భాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్, శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ రాజి పేట పద్మ వెంకటేశ్వర్ ముదిరాజ్, మరియు శివంపేట గ్రామపంచాయతీ తాజా మాజీ పాలకవర్గం సభ్యులు, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## ఖేడ్ ఎస్ఐ విద్యాచరన్ రెడ్డి






నారాయణఖేడ్ మే 29( సాక్ష్యం న్యూస్ ) నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఉన్న ఎరువుల దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని నారాయణఖేడ్ ఎస్సై చరణ్ రెడ్డి తెలిపారు. నారాయణఖేడ్ పట్టణంలో ఎరువుల ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ దుకాణాలలో మరియు గోదాములలో నారాయణఖేడ్ ఏవో శంకర్ తో కలిసి గురువారం తనిఖీలు నిర్వహించారు. విత్తనాల అమ్మకాలలో రైతులకు మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట వ్యవసాయ అధికారులు పోలీసు సిబ్బంది ఉన్నారు.

## నర్సాపూర్ ఆర్డిఓ ఎమ్మార్వోలకు

# విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానం





సాక్ష్యం న్యూస్ ,శివంపేట. శ్రీ గురు పీటం చారిటబుల్ ట్రస్ట్ గూడూర్ గ్రామం శివంపేట మండలం మెదక్ జిల్లా తెలంగాణలో మొట్టమొదటిసారిగా నిర్మించిన జగద్గురు శ్రీ దత్తాత్రేయ మహాస్వామి కలియుగ అవతార్ల మరియు గురుపరంపర అద్భుత దేవాలయము ఆది వృక్షాల సహిత పంచవటి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో జూన్ 3 నుండి 5 వరకు జరిగే దివ్యమూర్తుల ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి రావలసిందిగా నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి తహసిల్దార్ శ్రీనివాస్ శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సభ్యులు జి శ్రీనివాస్ గౌడ్, రాజ్యం బిక్షపతి జిల్లా రైతు రక్షణ సమితి నాయకులు మిరియాల చంద్రశేఖర్ కలిసి ఆహ్వానించడం జరిగినది. నర్సాపూర్ ఆర్డీఓ స్పందిస్తూ తప్పకుండా జూన్ 5 నాడు జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వస్తామని తెలియజేశారు.

# టీజేఎఫ్ సభకు జర్నలిస్టులు భారీగా తరలిరావాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 29 (సాక్ష్యం న్యూస్) హైదరాబాదులోనే జలవిహార్ లో ఈ నెల 31న జరగనున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం సభకు జర్నలిస్టులు భారీగా తరలి రావాలని టి యు డబ్ల్యూ జె హెచ్ 143 జిల్లా కో కన్వీనర్ గాడి పల్లి శేఖర్ పిలుపునిచ్చారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహములో వాల్ పోస్టర్లను మాజీ సర్పంచ్ పానుగోతు రామ్ లాల్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఏర్పాటయి 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా రజతోత్సవ సభ నిర్వహిస్తు న్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంచు అశోక్ కుమార్ గౌడ్, రిపోర్టర్లు గండి విష్ణు గౌడ్, మారం అనంత రాములు, బోడ నాగేందర్, బోడ పట్ల సతీష్, కరుణాకర్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**సికింద్రాబాద్, సాక్ష్యం, మే 29...** నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ఎన్టీఆర్ చిత్ర.పటానికి టిడిపి శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సికింద్రాబాద్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు కాత విజయ్ కుమార్,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నాలుబందు శ్రీనివాస్,టిటీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సంధ్య పోగు రాజశేఖర్ , విక్రమ్ , రామారావు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

### – అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి వెంకటేశ్వర్లు ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, సాక్ష్యం న్యూస్ 29 మే** ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం గోపాలపేట, ఎదుట్ల గ్రామాల్లోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ధాన్యం ఎగుమతి, మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో జరుగుతున్న జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రవాణా కాంట్రాక్టర్‌ను పిలిపించి లారీల సంఖ్యను పెంచాలని తద్వారా ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం గోపాలపేటలోని వెంకటేశ్వర ఇండస్ట్రీస్‌ను సందర్శించి ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. గోపాలపేట గోదాముకు వెళ్లి, ధాన్యం నిల్వ అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. తదనంతరం శ్రీరంగపూర్ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్, అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. కొనుగోలు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శ్రీరంగపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై తహసీల్దార్‌తో చర్చించారు. ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీసీఎస్ఓ విశ్వనాథ్, డీఎం జగన్మోహన్, శ్రీరంగపూర్ తహసీల్దార్ రాజు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## టాటా ఏసీని ఢీకొన్న లారీ





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 29 (సాక్ష్యం న్యూస్)** టాటా ఏసీని లారీ ఢీకొట్టిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నేతావత్ తండా శివారులో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. మరిపెడ బంగ్లాకు చెందిన కృష్ణ క్లాత్ స్టోర్ యజమాని రామకృష్ణ స్థానికంగా ఓ క్లాత్ స్టోర్ నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో టాటా ఏసీలో పలు షాపుల్లో క్లాత్స్ స్టోర్స్ లో డిస్ట్రిబ్యూల్ చేసి వస్తుండగా లారీ ఢీ కొట్టింది. అతడి పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మంలోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# రైతులు ఎలాంటి ప్రలోభాలకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### – రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్, యంత్రాంగం ప్రత్యేక చర్యలు

### – తడిసిన వడ్లను కూడా రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుంది

### – జిల్లా పౌరసరఫరాల అధికారి...ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి





**సాక్ష్యం న్యూస్ మే 29 దంతాలపల్లి ప్రతినిధి** వివిధ దినపత్రికలలో ధాన్యం కొనుగోళ్లపై వచ్చిన కాళ్లు మొక్కుతాము సార్..,దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల లో ధాన్యం కాంట పెట్టరా..అనే శీర్షికల పై గురువారము వివరంగా నివేదిక తెలిపిన జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ మరియు డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి నరసింహులపేట కొనుగోలు కేంద్రం కు సంబంధించి 1712 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా 1648 మెట్రి టన్నుల ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడం జరిగిందనీ, ఇంకను 67. మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే మిగిలి ఉంది. అట్టి ధాన్యాన్ని మిల్లులకు వెంటనే తరలించడం జరుగుతుందనీ, ఈట్టి కొనుగోలు కేంద్రంలో రోజు వారిగా రెండు నుండి మూడు వాహనాలు పంపడం జరుగుతుందనీ, ప్రభుత్వ సూచనలు ప్రకారం ధాన్యాన్ని పక్కగా కొనుగోలు చేస్తామని, ఐతే ధాన్యం మాచ్యూర్ రావడం లేదని 20 నుండి 24 వరకు వస్తుందని దానివల్ల మిల్లుకు పంపడం ఆలస్యం అవుతుందన్నారు, దంతాలపల్లి మండలం కుమ్మరి కుంట్ల కొనుగోలు కేంద్రంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం వలన వెంకన్న అనే రైతు వడ్లు తడిచాయి, తడిచిన కారణంగా రైతు ఆందోళన చెంది తన వడ్లు కొనుగోలు చేయరేమో అనుకొని, కొందరి ప్రలోబాల మాటలు నమ్మి ధర్నా చేస్తే అతని వడ్లు కొనుగోలు చేస్తారని ఊహించుకొని అట్టి చర్యలకు పాల్పడ్డారు, ఇందులో ఎలాంటి వాస్తవము లేదు తడిసిన వడ్లను కూడా రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని, ఇంకా 107 ధాన్యం బస్తాలు మాత్రమే ఉన్నాయని అవి కూడా వెంటనే తరలించడం జరుగుతుందఅన్నారు,కానీ రైతులు అకాల వర్షాల గురించి ఆందోళన చెంది సెంటర్ ఇన్చార్జిల మీద ఒత్తిడి పెంచి తమ వడ్లను మిల్లులకు పంపమని కోరుచున్నారు, లేనియెడల ధర్నాలు, రాస్తారోకోలకు ఉపక్రమిస్తామని బెదిరించి అలాగే ధర్నాలకు రాస్తారోకోలకు పాల్పడుతున్నారు, ఈ విధంగా చేస్తే త్వరగా లారీలు సమకూరుస్తారని ఈ చర్యలకు పాల్పడుతున్నారు, వాస్తవానికి ఈ కేంద్రాలకు సంబంధించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడం పూర్తి అయ్యిందని, ఇకపై వచ్చే దాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని రైతులు ఎలాంటి ప్రలోభాలకు ఆందోళనలకు చెందాల్సిన అవసరం లేదని, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్ట్యా అన్ని వసతులు కల్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్, యంత్రాంగం ప్రత్యేక అధికారులను నియమించి వెంటవెంటనే ధాన్యం తరలించడానికి చర్యలు తీసుకుంటుందని వారు అన్నారు.

## నవోదయ కళాశాలకు ఎంపికైన టి హరిత



**మహబూబ్ నగర్ సాక్ష్యం న్యూస్ 29 మే** కోయిలకొండ మండల పరిధిలోని పారుపల్లి గ్రామ సమీపంలో ఉన్న శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ విద్యార్థిని టి. హరిత నవోదయ కళాశాలకు ఎంపికైందని పాఠశాల చైర్మన్ డి.నరేందర్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నవోదయ ప్రవేశ పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. నవోదయ కళాశాలకు ఎంపికైన టి. హరితను కోయిలకొండ ఎస్సై తిరుపాజి, మండల విద్యాధికారి వెంకట్. జి శాలువాలతో ఆమెను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి. హరిత విద్యారంగంలో ఇంకా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుహారా.ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు హరితను అభినందించారు.

# కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలింపుకు వాహనాలను ఏర్పాటు

### – కాంటా పెట్టి సిద్ధంగా ఉన్న కొనుగోలు కేంద్రానికి వెహికల్స్ పంపించి ధాన్యం తరలిస్తున్నాం



**సాక్ష్యం న్యూస్ మే 29 తొర్రూరు ప్రతినిధి** **తొర్రూరు తహసిల్దార్..జి.శ్రీనివాస్.** కొనుగోలు కేంద్రాలలో కాంటాలు పెట్టి సిద్ధంగా ఉన్న చోటుకు వాహనాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించడం జరుగుతుందని తొర్రూరు తహసిల్దార్ జీ. శ్రీనివాస్ తెలిపారు. గురువారం రెవెన్యూ సిబ్బంది ఆర్టీవో సిబ్బంది సంయుక్తంగా పాల కేంద్రం దగ్గర తిష్ట వేసి ఖాళీగా వచ్చే వాహనాలను ఆపి కొనుగోలు కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా తొర్రూరు తహసిల్దార్ మాట్లాడుతూ తొర్రూరు మండలం లోని పలు గ్రామాలలోనీ కొనుగోలు కేంద్రాలలో వాహనాలు కొరత ఉండడంతో పాలకేంద్రం చోట తిష్ట వేసి ఖాళీగా వచ్చే వాహనాలను ఆపి అవసరం ఉన్న కొనుగోలు కేంద్రానికి తరలించి రైతుల ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నామని అన్నారు. గురువారం చీకటాయపాలెం, వెలికట్ట, చర్లపాలెం, అమ్మాపురం, గుర్తూరు, గోపల గిరి, నాంచారి మడూర్, హరిపిరాల గ్రామాలకు 15 లారీలు రెండు డీసీఎంలను తరలించి కాంటాలు పెట్టిన ధాన్యాన్ని మిల్లులకు తరలించామన్నారు. పాల కేంద్రం దగ్గర ఆర్టీవో సిబ్బందితో తిష్ట వేసి ఖాళీగా వస్తున్న లారీలు డీసీఎంలను కొనుగోలు కేంద్రాలకు తరలించామని సహకరించిన డీసీఎం లారీ డ్రైవర్లు ఓనర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఏ కొనుగోలు కేంద్రంలోనైనా కాంటాలు పెట్టి సిద్ధంగా ఉండి వాహనాలు లేకపోతే వెంటనే మాకు తెలియజేస్తే వాహనాన్ని అరేంజ్ చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) బషీర్, రెవెన్యూ సిబ్బంది యశ్వంత్, దూగుంట్ల శ్రీనివాస్, ప్రశాంత్, సుధాకర్, రమేష్, ఆర్టీవో సిబ్బంది వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం

### – జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల సాక్ష్యం న్యూస్ 29 మే**ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, ఉద్యోగ ధర్మాన్ని నిజాయితీగా నిర్వర్తించినప్పుడే శేష జీవితంలో అది ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పదవీ విరమణ పొందుతున్న ముఖ్య ప్రణాళిక అధికారి(సిపిఓ)లక్ష్మణ్,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని సరోజలకు జిల్లా యంత్రాంగం తరఫున పదవీ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ,ఉద్యోగ బాధ్యతలలో భాగంగా మన సర్వీసులో నిబద్ధతతో పనిచేసి,ఉన్నతాధికారుల మన్ననలు పొందడం పదవీ విరమణ సమయంలో ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని అన్నారు.35 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా వివిధ హోదాలలో ఉత్తమ సేవలు అందించడం జరిగిందని,వీరిని ఆదర్శంగా తీసుకొని వచ్చే జనరేషన్ అధికారులకు మీ సూచనలు సలహాలు ఎంతో అవసరం అని అన్నారు.పదవి విరమణ పొందినప్పటికిని సిపిఓ గారి సేవలను రాబోవు రోజులలో నిర్వహించే సెన్సెస్ పనులకు ఉపయోగించుకుంటామని అన్నారు.తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని,అదేవిధంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆసక్తి ఉన్న సామాజిక కార్యక్రమాలలో ముందుకు సాగాలని కలెక్టర్ తెలిపారు.పదవి విరమణ సందర్భంగా వీరిని జిల్లా కలెక్టర్ పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావు వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలి

### – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, సాక్ష్యం న్యూస్ 29 మే** వనపర్తి పట్టణం నుండి పెబ్బేరు, పాన్ గల్ వెళ్ళే రహదారుల విస్తరణ పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో రోడ్డు విస్తరణ పై సంబందించిన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో రోడ్డు విస్తరణ పనులు చాలా జాప్యం జరుగుతుందని, ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా పనులు ప్రారంభించాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న భవన నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయే వారికి టి.డి.ఎస్ (ట్రాన్స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్) బాండ్ లు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో నాలుగింతలు లాభం ఉంటుందని అందువల్ల టి.డి.ఆర్ పై అవగాహన కల్పించాలని సూచించారు. టి.డి. ఆర్ అనేది భూమి కోల్పోయే యజమానులకు బాండ్ రూపంలో ఇప్పుడు మార్కెట్ విలువను బట్టి ఇస్తారని ఇది మార్కెట్ పెరిగే కొద్ది విలువ పెరుగుతూ నాలుగింతలు లాభం ఉంటుందని వివరించారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న యజమానులతో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ ను సూచించారు. రోడ్డు విస్తరణ పనులు మాత్రం తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, రోడ్లు భవనాల కార్య నిర్వాహక ఇంజనీర్ దేశ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విరాట్‌కు ఏది ఉత్తమమో తెలుసు

### మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్

టీమ్ఇండియా సూపర్ స్టార్ విరాట్ కోహ్లి టెస్టు రిటైర్మెంట్ ప్రకటనతో యావత్ క్రికెట్ ప్రపంచం షాక్‌కు గురైంది. అకస్మాత్తుగా ఎందుకు రిటైర్ అయ్యాడని మాజీలు సైతం ఆశ్చర్యపోయారు. అయితే విరాట్ నిర్ణయం క్రికెట్ ఫ్యాన్స్ తోపాటు మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్ 8ఏళ్ల కూతురు హినయాను కూడా బాధించిందట! అవును, ఈ విషయాన్ని భజ్జీనే స్వయంగా వెల్లడించాడు. ఇటీవల బాలీవుడ్ మీడియాతో మాట్లాడిన హర్భజన్, విరాట్‌తో జరిగిన సంభాషణను రివీల్ చేశాడు.టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం తాను విరాట్ కోహ్లితో మాట్లాడినట్లు చెప్పాడు. ఎందుకు ఇలా చేశావు అని కూడా అడిగానని అన్నాడు. అయితే ఇదే విషయంపై తన కూతురూ కూడా మాట్లాడిందట. 'డాడీ, విరాట్ ఎందుకు రిటైర్ అయ్యాడు' అంటూ తనను అడిగిందట. అంతటితో ఆగకుండా, తనే స్వయంగా విరాట్‌కు మెసేజ్ చేసిందని భజ్జీ చెప్పాడు.'నేను విరాట్‌ను అడిగాను, ఎందుకిలా చేశావని. అయితే విరాట్ ఎందుకు రిటైర్ అయ్యాడని నా కూతురు హినయ నన్ను ప్రశ్నించింది. అలాగే ఏకంగా విరాట్‌కే మెసేజ్ చేసింది. 'దిస్ ఈజ్ హినాయ. విరాట్, నువ్వు ఎందుకు రిటైర్ అయ్యావు?' అని అడిగింది, దీనికి విరాట్ కూడా స్పందించాడు. 'బేటా, ఇట్స్ టైం' అని రిప్లై ఇచ్చాడు. విరాట్‌కు ఏది ఉత్తమమో తెలుసు' అని హర్భజన్ పేర్కొన్నాడు.అలాగే టీమ్ఇండియా కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గురించి కూడా హర్భజన్ మాట్లాడాడు. ఇది సరైన ఎంపికేనని అన్నాడు. కానీ, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి లేని ఇంగ్లాండ్ పర్యటన యువ భారత్‌కు కఠిన సవాల్ విసురుతుందని చెప్పాడు. 'ఇంగ్లాండ్ టూర్ కఠిన సవాళ్లతో కూడుకున్నది. రోహిత్, విరాట్ లేకండా సిరీస్ నెగ్గడం యువ జట్టుకు అంత ఈజీ కాదు. అయితే కొందరికి నేనిచ్చే సలహా ఏంటంటే, పర్యటన ఇంకా ప్రారంభం కాలేదు. అందుకే ఇప్పుడే ఓ అంచనాకు రాకూడదు. ఒకవేళ మ్యాచుల్లో ఓడినా ఫర్వాలేదు. ఎందుకంటే వారు నేర్చుకుంటారు. కానీ గిల్, పంత్ బృందం అద్భుతంగా ఆడుతుందని అనుకుంటున్నా' అని భజ్జీ వ్యాఖ్యానించాడు.




## ధోనీ సరైన మూడ్‌లో లేకపోతే మాట్లాడడానికి ఆలోచిస్తా

### ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఆసక్తికర వ్యాఖ్యలు

చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్ ఐపీఎల్‌లో ప్లేఆఫ్స్‌కు చేరడంలో విఫలమైంది. పేలవ ప్రదర్శనతో ఆ జట్టు లీగ్ దశలోనే నిష్క్రమించింది. లీగ్ మధ్యలో లెజెండరీ ప్లేయర్ మహేంద్రసింగ్ ధోనీ జట్టు పగ్గాలు చేపట్టినా, చెన్నై ఆటతీరు మారలేదు. ఈ క్రమంలో ధోనీ నాయకత్వంపై ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రీసెంట్‌గా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ యూట్యూబ్ ఛానెల్ పాడ్ కాస్ట్‌లో మాట్లాడిన జడ్డూ, ధోనీని తొలిసారి కలిసిన సందర్భం, అతడి కెప్టెన్సీ గురించి కొన్ని విషయాలు షేర్ చేసుకున్నాడు.'ధోనీని నేను 2005లో తొలిసారి చెన్నైలో కలిశాను. అప్పుడు ఛాలెంజర్స్ ట్రోఫీ జరుగుతుంది. అప్పుడు నేను ఫ్లైట్‌లో ముంబయి నుంచి వస్తున్నాను. అదే విమానంలో ధోనీ కూడా ఉన్నాడు. అయితే నాది ఎకానమీ క్లాస్, తనది బిజినెస్ క్లాస్. అయితే ధోనీ ఈ విమానంలో ఉన్నాడంటూ అక్కడ అందరూ మాట్లాడుకున్నారు. కానీ నేను అతడిని కలవడానికి సంకోచించాను. ఇప్పటికీ ధోనీ సరైన మూడ్‌లో లేకపోతే నేను తనతో మాట్లాడడానికి ఆలోచిస్తాను. అతడు ఏమీ అనడు. కానీ, తాను మాట్లాడే మూడ్‌లో లేడని ధోనీ ముఖం చూస్తే తెలిసిపోతుంది'అని జడేజా చెప్పుకొచ్చాడు.అలాగే ధోనీని తొలిసారి కలిసినప్పుడు ఏం జరిగిందో కూడా జడేజా వివరంగా చెప్పాడు. అప్పుడు ధోనీ ఫోన్ పోయిందట. అలా జరగడం వల్ల ధోనీ నుంచి తాను తప్పించుకున్నానని అన్నాడు. 'విమానంలో ధోనీని చూసినప్పుడు, నేను చిన్నవాడిని. అప్పుడు అతడు పొడవైన జుట్టుతో ఉన్నాడు. ఇక ఎయిర్‌పోర్ట్‌లో దిగాక, మేమంతా ధోనీతో కలిసి హోటల్‌కు వెళ్లాలని మా మేనేజర్ చెప్పాడు. అంతే నాకు కాస్త బెరుకుగా అనిపించింది. నేను ధోనీతో ఎలా వెళ్లాలి అనుకున్నా. ఎంతైనా అతడు ధోనీ అని చాలా ఆలోచించా"కానీ, అదృష్టవశాత్తూ అప్పుడే ధోనీ తన ఫోన్‌ను పారేసుకున్నాడు. దాని కోసం అతడు అక్కడే వెయిట్ చేస్తున్నాడు. అతడిని తప్పించుకొని అక్కడి నుంచి వెళ్లిపోవడానికి ఇదే కరెక్ట్ టైమ్ అని అనుకున్నా. మరి ఆ సమయంలో నేను ధోనీతో ఏం మాట్లాడాలి? అని ఆలోచించేవాణ్ని' అని జడేజా తొలిసారి ధోనీని కలిసిన సందర్భంగా గురించి చెప్పాడు.నీ తన పర్సనల్ రికార్డ్స్ గురించి మాట్లాడడం నేనెప్పుడూ వినలేదు. అతడు పర్సనల్ రికార్డ్స్ కోసం కాదు, జట్టు కోసమే ఆడుతాడు. 'ధోనీ పర్సనర్ రికార్డ్స్ గురించి మాట్లాడడం నేనెప్పుడూ వినలేదు. తను సెంచరీ, హాఫ్ సెంచరీల గురించి అస్సలు ఆలోచించడు. ఎల్లప్పుడూ జట్టులోని 10 మంది గురించే ఆలోచిస్తాడు' అని జడ్డూ పేర్కొన్నాడు.కాగా, ధోనీ- జడేజా అటు టీమ్ఇండియా, ఇటు ఐపీఎల్‌లో చాలా ఏళ్లపాటు కలిసి ఆడారు. ధోనీ కెప్టెన్సీలో జడేజా టీమ్ఇండియాతో పాటు, చెన్నై జట్టు డ్రెస్సింగ్ రూమ్ షేర్ చేసుకున్నాడు. ధోనీ కెప్టెన్సీలో చెన్నై ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది. కానీ, ఈసారి పేలవ ప్రదర్శన వల్ల లీగ్ దశలోనే నిష్క్రమించింది.

## చరిత్రకు అడుగు దూరంలో విరాట్ కోహ్లి

ఐపీఎల్ 2025లో విరాట్ కోహ్లి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు చాలా బాగా రాణిస్తోంది. విరాట్ కోహ్లి జట్టుకు కెప్టెన్ కాకపోయినా జట్టు బాధ్యత ఇప్పటికీ ఆయన భుజాలపైనే ఉంది. విరాట్ కోహ్లి కూడా ఈ బాధ్యతను చాలా బాగా నిర్వర్తిస్తున్నాడు. ఈ సీజన్‌లో కోహ్లి మంచి దూకుడుతో బ్యాటింగ్ చేస్తున్నాడు. విరాట్ కోహ్లి బ్యాటింగ్ చూస్తుంటే చాలా త్వరగా టీ20 ఇంటర్నేషనల్ నుంచి రిటైర్ అయినట్లు అనిపిస్తుంది. ఇంతలో విరాట్ గొప్ప రికార్డుకు చాలా దగ్గరగా వచ్చాడు. కోహ్లి వెస్టిండీస్ దిగ్గజం కీరన్ పొలార్డ్, పాకిస్తాన్ జట్టుకు చెందిన షోయబ్ మాలిక్ రికార్డులను అధిగమించే అవకాశం ఉంది. టీమిండియా, ఆర్సీబీ రన్ మెషీన్ విరాట్ కోహ్లి టీ20 క్రికెట్‌లో గొప్ప బ్యాటర్లలో ఒకడు. విరాట్ కోహ్లి టీ20 క్రికెట్‌లో 412 మ్యాచ్‌లు ఆడాడు. ఈ కాలంలో విరాట్ కోహ్లి 42.01 సగటు, 134.75 స్ట్రైక్ రేట్‌తో 13488 పరుగులు చేశాడు. అత్యధిక టీ20 పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో విరాట్ కోహ్లి 5వ స్థానంలో ఉన్నాడు. అదే సమయంలో వెస్టిండీస్‌కు చెందిన కీరన్ పొలార్డ్ 13537 పరుగులతో నాల్గవ స్థానంలో, పాకిస్థాన్ జట్టుకు చెందిన షోయబ్ మాలిక్ 13571 పరుగులతో ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. విరాట్ కోహ్లి ఇంకా ఐపీఎల్‌లో మూడు మ్యాచ్‌లు ఆడగలడు. ఈ జాబితాలో ఈ ఇద్దరు బ్యాటర్లను విరాట్ కోహ్లి సులభంగా




అధిగమించగలడు.కీరన్ పొలార్డ్‌ను అధిగమించడానికి విరాట్ కోహ్లీకి 50 పరుగులు, షోయబ్ మాలిక్‌ను అధిగమించడానికి 84 పరుగులు అవసరం. విరాట్ కోహ్లి ప్రస్తుత ఫామ్‌ను చూస్తే ఈ లక్ష్యం విరాట్ కోహ్లీకి చాలా సులభం అనిపిస్తుంది. విరాట్ కోహ్లి మే 29న పంజాబ్ కింగ్స్ జట్టుతో జరిగే ఐపీఎల్ మొదటి క్వాలిఫయర్ మ్యాచ్‌లో ఆడతాడు. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లి మంచి ఇన్నింగ్స్ ఆడితే వారిద్దరినీ అధిగమించే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఏ భారతీయుడు ఈ స్థానాన్ని సాధించలేకపోయాడు. విరాట్ కోహ్లి అలా చేసిన మొదటి భారతీయుడు అవుతాడు. పంజాబ్ కింగ్స్ జట్టుపై విరాట్ కోహ్లి మరో 30 పరుగులు చేస్తే ఆ జట్టుపై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా రికార్డులకెక్కుతాడు. ఇప్పటివరకు పంజాబ్ కింగ్స్ జట్టుపై విరాట్ కోహ్లి 1104 పరుగులు చేశాడు. ప్రస్తుతం ఈ రికార్డు ఆస్ట్రేలియా దిగ్గజం డేవిడ్ వార్నర్ పేరిట ఉంది. డేవిడ్ వార్నర్ పంజాబ్ కింగ్స్ జట్టుపై 1134 పరుగులు చేశాడు. ఒక ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక హాఫ్ సెంచరీలు నమోదు చేసిన డేవిడ్ వార్నర్ రికార్డును సమం చేసేందుకు విరాట్ కోహ్లి అడుగుదూరంలో నిలిచాడు. ఈ మ్యాచ్ లో విరాట్ కోహ్లి అర్ధ శతకం సాధిస్తే డేవిడ్ వార్నర్ సరసన చేరుతాడు. విరాట్ కోహ్లి ఈ ఐపీఎల్ సీజన్లో ఇప్పటివరకు 8 హాఫ్ సెంచరీలు చేశాడు. 2016 ఐపీఎల్ సీజన్లో డేవిడ్ వార్నర్ 9 ఫిఫ్టీలు సాధించాడు.విరాట్ కోహ్లి ఐపీఎల్ 2025లో 13 ఇన్నింగ్స్‌లలో 60.20 సగటు, 147.91 స్ట్రైక్ రేట్‌తో మొత్తం 602 పరుగులు చేశాడు. ఈ సారి ఆర్సీబీ విజయంలో విరాట్ కోహ్లి చాలా కీలక పాత్ర పోషించాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లి ఫైనల్ వరకు ఈ ఫామ్‌ను కొనసాగించాలనుకుంటున్నాడు. ఐపీఎల్ 2025లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లి ప్రస్తుతం 5వ స్థానంలో ఉన్నాడు. విరాట్ కోహ్లి ఆరెంజ్ క్యాప్ గెలుచుకునే రేసులో కూడా ఉన్నాడు.

### బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతోనే బౌలింగ్ ఎంచుకున్నా

**ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పటీదార్**

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరుగుతున్న క్వాలిఫయర్-1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పటీదార్ అన్నాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. పిచ్ చూడటానికి చాలా కఠినంగా కనిపిస్తోంది. పిచ్ పూర్తిగా గడ్డితో కవర్ చేసింది ఉంది. వీలైనంత వరకు ఆరంభ ఓవర్లలోనే ఈ అడ్వాంటేజ్‌ను వాడుకోవడానికి ప్రయత్నిస్తాం. గత మ్యాచ్‌లో ప్రతీ ఒక్కరు 100 శాతం కంటే ఎక్కువ ఎఫర్ట్ పెట్టారు. జితేశ్, సాల్ట్, కోహ్లి అసాధారణ ప్రదర్శన కనబర్చారు. తుది జట్టులో ఒక మార్పు చేశాం. నువాన్ తుషారా స్థానంలో హాజెల్ వుడ్ తిరిగొచ్చాడు.'అని రజత్ పటీదార్ చెప్పుకొచ్చాడు.మరోవైపు టాస్ గెలిచినా తాము ముందుగా బ్యాటింగ్ చేసేవాళ్లమని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. 'మేం ముందుగా బ్యాటింగే చేయాలనుకున్నాం. ఇక్కడి రికార్డ్స్ ముందుగా బ్యాటింగ్ చేసిన జట్లకే అనుకూలంగా ఉన్నాయి. కాబట్టి మాకు విజయం దక్కుతుందనే ఆశతో ఉన్నాను. ప్రేక్షకుల నుంచి మద్దతు అవసరం. వారి అరుపులు మాకు శక్తినిస్తాయి. మా ఓపెనర్ల ఫియర్‌లెస్ గేమ్ అద్భుతం. మార్కో జాన్సెన్ స్థానంలో అజ్మతుల్లా ఆడుతున్నాడు.'అని శ్రేయస్ అయ్యర్ తెలిపాడు.తుది జట్లు:

పంజాబ్ కింగ్స్: ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, జోష్ ఇంగ్లిస్(కీపర్), శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), నెహాల్ వధేరా, శశాంక్ సింగ్, మార్కస్ స్టోయినిస్, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, హర్‌ప్రీత్ బ్రార్, అర్ష్‌దీప్ సింగ్, కైల్ జేమీసన్

ఆర్‌సీబీ: విరాట్ కోహ్లి, ఫిలిప్ సాల్ట్, రజత్ పాటిదార్(కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టోన్, జితేష్ శర్మ(కీపర్), రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, యష్ దయాల్, జోష్ హేజిల్‌వుడ్, సుయాష్ శర్మ.

## శ్రేయస్ కు తీవ్ర అన్యాయం

### మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్


ఇంగ్లాండ్ పర్యటన కోసం ఎంపిక చేసిన భారత జట్టుపై పలు ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా కొంతమంది ప్లేయర్లను ఎంపిక చేయకపోవడం, సర్ప్రైజింగ్ గా మరికొంతమందిని ఎంపిక చేయడం విచిత్రంగా ఉంది. అసలు ఆటగాళ్లను ఇంత ముఖ్యమైన పర్యటనకు ఏ బేస్ పై ఎంపిక చేశారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా అటు దేశవాళీల్లోనూ, ఇటు వన్డేల్లో, ఐపీఎల్లో చక్కగా రాణిస్తున్న శ్రేయస్ అయ్యర్ ను పక్కన పెట్టడంపై మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. అన్ని ఫార్మాట్లలో శ్రేయస్ బాగా ఆడుతున్నాడని, అలాంటి ఆటగాడిని పక్కన పెట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నాడు. ఇక ఏ గణాంకాలు తీసుకుని శ్రేయస్ ను పక్కన పెట్టారని అడుగుతున్నాడు. అదే సమయంలో జట్టులోకి నూతనంగా ఎంపికైన గుజరాత్ టైటాన్స్ బ్యాటర్ సాయి సుదర్శన్ పై చర్చను లేవనెత్తాడు. నిజానికి సుదర్శన్ చాలా మంచి ఆటగాడని, ఐపీఎల్లో సత్తా చాటి ఆరెంజ్ క్యాప్ ను సొంతం చేసుకున్నాడని కైఫ్ గుర్తు చేశాడు. కేవలం ఐపీఎల్ ప్రదర్శననే ఇంగ్లాండ్ టూరుకు గీటురాయిగా తీసుకోవద్దని, అతని రెడ్ బాల్ ఫార్మాట్ ప్రదర్శనను కూడా చూడాలని హితవు పలికాడు. ఒకవేళ ఐపీఎల్ ప్రదర్శనే గీటురాయి అనుకుంటే శ్రేయస్ కూడా బాగా రాణించాడని, అటు పంజాబ్ కెప్టెన్ గా వ్యవహరించి, 11 ఏళ్ల తర్వాత ప్లే ఆఫ్స్ కు తీసుకొచ్చిన విషయాన్ని స్పష్టం చేశాడు.




అసలు సెలెక్టర్లు ఏ బేసిస్ పై ఆటగాళ్లను ఎంపిక చేస్తున్నారని ప్రశ్నించాడు. బీసీసీఐ, సెలెక్టర్లు ద్వంద్వ వైఖరితో నిర్ణయాలు తీసుకున్నారని దుయ్యబట్టాడు.ఇక 11 ఏళ్ల తర్వాత ఐపీఎల్ ప్లే ఆఫ్స్ కు క్వాలిఫై అవడంపై పంజాబ్ జట్టు కెప్టెన్ శ్రేయస్ అనందం వ్యక్తం చేశాడు. ముఖ్యంగా హెడ్ కోచ్ రికీ పాంటింగ్ తనకు కావాల్సినంత ఫ్రీడమ్ ఇవ్వడంతోనే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నాడు. నిర్ణయాలను సొంతంగా తీసుకునే స్వేచ్ఛను ఇచ్చాడని, దీంతో తను చాలా ఫ్రీగా పని చేశానని పేర్కొన్నాడు. మరోవైపు ఈ సీజన్ లో అదరగొట్టిన పంజాబ్.. 9 విజయాలతో ఓవరాల్ గా 19 పాయింట్లతో లీగ్ టేబుల్లో టాప్ లో నిలిచింది. దీంతో క్వాలిఫయర్ 1కు అర్హత సాధించింది. గురువారం జరిగే క్వాలిఫయర్ 1లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు ఫైనల్ చేరగా.. మరో జట్టు క్వాలిఫయర్ 2 ఆడుతుంది. ఇక ఎలిమినేటర్ మ్యాచ్ లో భాగంగా ఈనెల 30న ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమిస్తుండగా, గెలిచిన జట్టు క్వాలిఫయర్ 2 ఆడుతుంది. ఇక ప్లే ఆఫ్స్ కు చేరిన నాలుగు జట్లలో ముంబై ఇండియన్స్ ఐదుసార్ల చాంపియన్ గా నిలవగా, గుజరాత్ టైటాన్స్ ఒక్కసారి టైటిల్ కొట్టింది. మూడుసార్లు ఆర్సీబీ, ఒక్కసారి పంజాబ్ కింగ్స్ రన్నరప్ తోనే సరిపెట్టుకున్నాయి.

## ఎస్ఆర్‌హెచ్ నుంచి 5గురు ఔట్..

ఐపీఎల్ 2025 సీజన్ ముగిసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ (%బా=ఎ%) జట్టు నిరాశాజనకమైన ప్రదర్శన తర్వాత, 2026 మెగా వేలానికి ముందు జట్టులో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. జట్టు కూర్పును బలోపేతం చేసుకోవడానికి, కొంతమంది ఆటగాళ్లను విడుదల చేయాలని జట్టు యాజమాన్యం భావిస్తోంది. గత సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించని లేదా అధిక ధర పలికిన ఆటగాళ్లను రిలీజ్ చేసే అవకాశం ఉంది. పీఎల్ 2025 వేలంలో షమీని సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 10 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలు, గత సీజన్‌లో పేలవమైన ప్రదర్శన కారణంగా అతను ఆశించిన ప్రభావం చూపలేకపోయాడు. 9 మ్యాచ్‌లలో 6 వికెట్లు మాత్రమే తీసి, 11.23 ఎకానమీ రేటుతో పరుగులు సమర్పించుకున్నాడు. అతని అధిక ధర, ప్రస్తుత ఫామ్ దృష్ట్యా, %బా=ఎ% అతనిని విడుదల చేసి, యువ భారతీయ పేసర్లపై పెట్టుబడి పెట్టాలని చూస్తోంది. ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆడమ్ జంపాను %బా=ఎ% రూ. 2.40 కోట్లకు కొనుగోలు చేసింది. స్పిన్ విభాగాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో జంపాను తీసుకున్నప్పటికీ, అతను ప్రభావం చూపలేకపోయాడు. 2025లో కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడి, 8 ఓవర్లలో 94 పరుగులు ఇచ్చి 2 వికెట్లు



మాత్రమే తీశాడు. అతను త్వరగా గాయపడటం, అతని పేలవమైన ఫామ్ జట్టుకు భారంగా మారాయి. తీష్ కుమార్ రెడ్డిని %బా=ఎ% రూ. 8 కోట్లకు అట్టిపెట్టుకుంది. అతను గత సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శన చేసినప్పటికీ, 2025 సీజన్‌లో మాత్రం నిలకడగా రాణించలేకపోయాడు. బ్యాటింగ్‌లో 11 మ్యాచ్‌లలో 178 పరుగులు మాత్రమే చేసి, బంతితో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అతని అధిక రిటెన్షన్ ధరను పరిగణనలోకి తీసుకుంటే, జట్టు బలోపేతం కోసం నితీష్‌ను విడుదల చేసే అవకాశం ఉంది.వికెట్ కీపర్-బ్యాటర్ ఇషాన్ కిషన్ ను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 11.25 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, అతను 2025 సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఒక మ్యాచ్‌లో సెంచరీ మినహా, మిగిలిన మ్యాచ్‌లలో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. అతని అధిక ధర, అస్థిరమైన ఫామ్ కారణంగా, %బా=ఎ% అతనిని విడుదల చేసి, కొత్త ఓపెనింగ్ లేదా వికెట్ కీపింగ్ ఆప్షన్ కోసం వెతికే అవకాశం ఉంది.

బ్యాట్స్‌మెన్ అభినవ్ మనోహర్‌ను %బా=ఎ% రూ. 3.2 కోట్లకు కొనుగోలు చేసింది. అతను 2025 సీజన్‌లో 7 మ్యాచ్‌లలో కేవలం 61 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మధ్యకాలంలో అతని ప్రదర్శన అంతగా ఆకట్టుకోలేదు.

కాబట్టి, సన్‌రైజర్స్ హైదరాబాద్ అతని స్థానంలో మెరుగైన ప్రత్యామ్నాయాలను అన్వేషించే అవకాశం ఉంది. ఈ ఆటగాళ్లను విడుదల చేయడం ద్వారా %బా=ఎ% తమ పర్స్‌ను పెంచుకొని, 2026 మెగా వేలంలో జట్టును మరింత బలోపేతం చేసుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా భారతీయ బౌలర్లు, ఆల్‌రౌండర్లపై దృష్టి సారించే అవకాశం ఉంది.

## ఏంచేసినా పంజాబ్ ని మాత్రం ఓడించలేరు!

### మాథ్యూ హేడెన్ కీలక వ్యాఖ్యలు

ముఖ్యమైన క్వాలిఫయర్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడేందుకు సిద్ధంగా ఉన్న పంజాబ్ కింగ్స్ జట్టు, 11 సంవత్సరాల తర్వాత తొలిసారి ఐపీఎల్ ప్లేఆఫ్స్‌లో అడుగుపెడుతోంది. ఈ భారీ పోరుకు ముందు పంజాబ్ కింగ్స్ విజయంపై చాలా మంది విశ్లేషకులు విశ్వాసం వ్యక్తం చేస్తుండగా, ప్రముఖ క్రికెట్ కామెంటేటర్, ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ మాథ్యూ హేడెన్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. పంజాబ్ కింగ్స్ జట్టు ప్రస్తుతం అత్యుత్తమ సమన్వయంతో ఆడుతోందని, వారి బ్యాటింగ్, బౌలింగ్ లైనప్స్ రెండూ సమతుల్యంగా ఉండటమే విజయాలకు కారణమని హేడెన్ అభిప్రాయపడ్డాడు. హేడెన్ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ టైమ్స్ ఆఫ్ ఇండియాకు రాసిన కాలమ్‌లో, పంజాబ్ జట్టు ఇప్పుడు ఉత్సాహంతో కాకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో క్వాలిఫయర్ మ్యాచ్‌కు అడుగుపెడుతోందని పేర్కొన్నాడు. ముఖ్యంగా ఢిల్లీపై పొందిన గెలుపు, పంజాబ్ సీజన్‌లోని మిగిలిన జట్లతో పోలిస్తే అత్యుత్తమ ప్రదర్శన చూపించిందని హేడెన్ స్పష్టం చేశాడు. "వారి ఓపెనర్లు చాలా ప్రభావవంతంగా ఆడుతున్నారు, బౌలింగ్ యూనిట్ ఫామ్‌లో ఉంది, జట్టు మొత్తం సమర్థవంతంగా ముందుకెళ్తోంది" అంటూ హేడెన్ ప్రశంసలు కురిపించాడు. పంజాబ్‌ను వెనక్కి నెట్టడం నిజంగా చాలా కష్టమని ఆయన అభిప్రాయపడ్డాడు. ఇక శ్రేయస్ అయ్యర్ నాయకత్వాన్ని కూడా హేడెన్ ప్రత్యేకంగా ప్రశంసించాడు. "శ్రేయస్ జట్టుతో గొప్ప సమన్వయం కలిగి ఉన్నాడు. యువ ఆటగాళ్లను చక్కగా



నిర్వహిస్తున్నాడు. అతని నాయకత్వంలో జట్టు మంచి నిర్ణయాలు తీసుకుంటోంది" అని ఆయన అన్నాడు. పంజాబ్ జట్టులోని ఆటగాళ్లు వ్యక్తిగతంగా కూడా అత్యుత్తమ స్థాయిలో ఉన్నారని హేడెన్ అభిప్రాయపడ్డాడు.ఈ నేపథ్యంలో, %ఖూ% 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ కి ఆర్‌సిబి మధ్య జరిగే మొదటి క్వాలిఫయర్ మ్యాచ్ ఈ రోజు (మే 29, గురువారం నాడు) సాయంత్రం 7:30 గంటలకు ముల్లన్‌పూర్‌లో ప్రారంభం కానుంది. ఈ పోరులో విజేత నేరుగా ఫైనల్‌కు అర్హత పొందనుండగా, ఓడిపోయిన జట్టు క్వాలిఫయర్ 2 కోసం మరొక మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది. మాథ్యూ హేడెన్ అభిప్రాయం ప్రకారం, ప్రస్తుతం ఉన్న ఫామ్, సమతుల్య సమన్వయం, శక్తివంతమైన లైనప్ ఇవన్నీ పంజాబ్ ను గెలుపు దిశగా నడిపించగలవు. %=జదీ% జట్టుకు ఇది ఒక కఠిన పరీక్షగా మారనుందని స్పష్టంగా కనిపిస్తోంది.

# 'షష్టిపూర్తి' కథను నమ్మాను.. అందుకే మ్యూజిక్ ఇచ్చాను - మ్యూజిక్ మ్యాస్ట్రో, ఇసైజ్ఞాని ఇళయరాజా

మ్యూజిక్ మ్యాస్ట్రో, ఇసైజ్ఞాని ఇళయరాజా ఓ సినిమాను ఒప్పుకుని సంగీతాన్ని అందించడమే ఓ గొప్ప విషయం. అలాంటి ఇసైజ్ఞాని ప్రస్తుతం 'షష్టిపూర్తి' సినిమాకు పని చేశారు. ఇక తన సంగీతంతో సినిమా స్థాయిని పెంచిన ఇళయరాజా ప్రస్తుతం ప్రమోషన్స్ కూడా చేస్తుండటం విశేషం. 'షష్టిపూర్తి' కోసం ఇళయరాజా ఓ స్పెషల్ ఇంటర్వ్యూ ఇచ్చారు. మా ఆయి (MAA AAIE) ప్రొడక్షన్స్ పతాకంపై డా. రాజేంద్ర ప్రసాద్, అర్చన, రూపేశ్, ఆకాంక్ష సింగ్ ప్రధాన పాత్రలుగా రూపేశ్ నిర్మించిన ఈ చిత్రానికి పవన్ ప్రభ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని మే 30న విడుదల చేయబోతోన్నారు. ఈక్రమంలోనే లిరిసిస్ట్ చైతన్య ప్రసాద్ ఇసైజ్ఞాని ఇళయరాజాతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ క్రమంలో ఇళయరాజా, చైతన్య ప్రసాద్, దర్శకుడు పవన్ ప్రభ, నిర్మాత రూపేశ్ ఏం చెప్పారంటే..

చైతన్య ప్రసాద్ : ఇన్నేళ్ల సినీ ప్రయాణం.. ఎన్నో వేల పాటలు అందించారు.. పైగా సింఫనీ కూడా చేశారు? సింఫనీ అంటే ఏంటి? అసలు ఆ ఆలోచన ఎలా వచ్చింది?

ఇళయరాజా : సింఫనీ అంటే ఏంటి? అనేది ఎవ్వరూ చెప్పలేరు.. సింఫనీ అనే ఓ అనుభూతి. దాన్ని ఎక్స్‌పీరియెన్స్ చేస్తేనే తెలుస్తుంది. త్వరలోనే నేను చేసిన ఆ ప్రయోగం వస్తుంది. అప్పుడు వినండి.. ఆస్వాధించండి.. అనుభూతి చెందండి. ఓ సినిమాకు సంగీతం చేయమని మాత్రమే దర్శక, నిర్మాతల నా వద్దకు వస్తుంటారు. నా పాండిత్యాన్ని వినియోగించి ఓ సింఫనీ చేయమని అడగరు. అందుకు నాకు నేనుగా, నాకోసం అన్నట్టుగా ఈ సింఫనీ చేస్తున్నాను.

చైతన్య ప్రసాద్ : ఎక్కడో కుగ్రామం నుంచి వచ్చారు.. ఇంతటి స్థాయికి ఎదిగారు.. మీ ప్రయాణం, యాత్ర గురించి చెప్పండి?

ఇళయరాజా : నేను ఎక్కడో చిన్న గ్రామంలో పుట్టాను. ఆ కుగ్రామంలో సంగీతాన్ని నేర్పించేవారు కూడా ఉండరు. అలాంటి చోట నుంచి ఈ స్థాయికి వచ్చాను. మీరు నా ప్రయాణాన్ని యాత్ర అన్నారు. యాత్ర అంటే ప్రారంభ స్థలం ఉండాలి.. ఓ దారి ఉండాలి.. ఓ గమ్యస్థానం ఉండాలి. కానీ నాకు ప్రారంభం లేదు.. గమ్యస్థానం లేదు. అందుకని మీరు యాత్ర అని చెప్పొద్దు.

చైతన్య ప్రసాద్ : మీ మ్యూజిక్ మీద ఎలా ఇంట్రెస్ట్ ఏర్పడింది? మీరు ఈ రంగంలోకి ఎలా వచ్చారు?

ఇళయరాజా : చిన్నప్పుడు మా అన్న గారు పాటలు పాడుతుండేవారు. అలా ఆ పాటలు వింటూ వింటూ నాకు కూడా పాటల మీద మక్కువ ఏర్పడింది. మా అన్న పాటలు వింటూ నేను ఏదో ఒకటి వాయిస్తూ ఉండేవాడిని. ఈ ప్రపంచంలో నాలాంటి వాళ్లు ఎవ్వరూ ఉండరు. గతంలోనూ లేరు.. భవిష్యత్తులోనే రారు. ఎందుకంటే నేను ఎవ్వరి దగ్గర సంగీతాన్ని నేర్చుకోలేదు. నాకు సంగీతంలో ఓనమాలు కూడా తెలియవు. కానీ ఈ ప్రపంచంలో ఏ ఫేమస్ మ్యూజిషియన్‌ను అయినా తీసుకోండి.. వారు సంగీతాన్ని నేర్చుకుని ఉంటారు.. లేదా ఎవరి వద్దైనా శిష్యరికం చేసి ఉంటారు. కానీ నేను మాత్రం ఎవ్వరి దగ్గర సంగీతాన్ని నేర్చుకోలేదు. నాకు ఆ దేవుడు ఈ వరాన్ని ఇచ్చినట్టుగా అనిపిస్తుంది. అసలు నాకు సంగీతం ఎలా వచ్చింది? నా నుంచి పాటలు ఎలా ఉద్భవిస్తాయో నాకు కూడా తెలియదు.

చైతన్య ప్రసాద్ : మ్యూజిక్ డైరెక్టర్ అవ్వాలని, పాటల్ని కంపోజ్ చేయాలని ఎప్పుడు అనిపించింది?

ఇళయరాజా : మా అన్న గారు పాటలు పాడుతుంటే వాటికి మధ్యలో మ్యూజిక్ వాయించేవాడిని. అప్పుడు అందరూ చప్పట్లు కొడుతుండేవారు. ఆ చప్పట్లు వింటుంటే నాకు అలా గర్వం పెరుగుతూ వచ్చేది. అయితే వాళ్లు చప్పట్లు కొట్టేది నేను వాయించినందుకా? ఆ సంగీతానికా? అని అనుకునే వాడిని. కచ్చితంగా సంగీతానికి చప్పట్లు కొడుతున్నారు. అంటే అది కంపోజ్ చేసిన ఎంఎస్‌వి గారి కోసం చప్పట్లు కొడుతున్నారని అర్థమైంది. మనకు కూడా ఈ చప్పట్లు కావాలంటే.. మనం కూడా మ్యూజిక్ కంపోజ్ చేయాలి అని అలా కంపోజింగ్ మీద దృష్టి సారించాను.

చైతన్య ప్రసాద్ : ప్రస్తుతం ఉన్న ట్రెండ్‌ను ఎలా ఫాలో అవుతుంటారు?.. ఇక ఏఐ కూడా మ్యూజిక్ ఇండస్ట్రీని శాసిస్తుందని అంటున్నారు?

ఇళయరాజా : అసలు ఈ ట్రెండ్ అనే మాటే నాకు అర్థం కాదు. పాట బాగుంటే ఎప్పుడైనా వింటారు. మనం చేసే పాట జనాలకు నచ్చాలంతే. అందులో ట్రెండ్ అనేది ఏం ఉంది. ఏఐ అనేది స్వతాహాగా ఏం చేయలేదు. మనిషి మెదడు లక్ష ఏఐలతో సమానం. ఏఐ ఏం చేసినా కూడా అందులో జీవం ఉండదు. ముందే మనం ఫీడ్ చేసిన ఇన్‌స్ట్రక్షన్స్‌తో ఏఐ పని చేస్తుందంతే. మనిషి ఏఐని కనిపెట్టాడు.. కానీ ఓ ఏఐ మనిషిని గానీ, మానవ మెదడుని గానీ సృష్టించలేదు.

చైతన్య ప్రసాద్ : మీలాంటి వారు ఇలాంటి కొత్త టీం కోసం ముందుకు వచ్చారు. 'షష్టిపూర్తి'లో మీకు నచ్చిన అంశం ఏంటి?

ఇళయరాజా : నా కెరీర్ ఆరంభం నుంచి కూడా కొత్త వారిని ఎంకరేజ్ చేస్తూనే ఉన్నాను. భారతీరాజా, మణిరత్నం ఇలా అందరూ అప్పట్లో కొత్త వాళ్లే. నాతో సినిమాలు చేసిన తరువాత వారికి ఆ స్టార్డం, గుర్తింపు వచ్చింది. వాళ్లని వాళ్లు నిరూపించుకుని ఆ స్థాయికి వెళ్లారు. అలా కొత్తగా వచ్చే వారిని ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశంతోనే 'షష్టిపూర్తి'ని ఒప్పుకున్నాను. ఇందులో మేం చేసిన పని ఎలా ఉంది? అనేది ఆడియెన్స్ చెప్పాలి. మంచి కథ ఉందా? లేదా? అన్నదే నేను చూస్తాను. స్టార్స్ ఉన్నారా? లేదా? అన్నది నేను పట్టించుకోను.

చైతన్య ప్రసాద్ : మీరు ఎప్పుడూ ఇళయరాజా గారి పాటలే వింటుంటారు. అసలు మీ తొలి ప్రాజెక్ట్‌కి ఆయనతోనే చేస్తాను అని ఎలా అనుకున్నారు?

పవన్ ప్రభ : నేను 80వ దశకంలో పుట్టాను. నాకు ఇళయరాజా గారి పాటలే ప్రపంచం. నాకు అవి పాటలు కాదు.. కీర్తనలు. నేను దేవుడికి దండం పెట్టడం అయినా మర్చిపోతాను కానీ ఇళయరాజా గారి పాటలు వినడం మాత్రం మర్చిపోను. నేను ఇళయరాజా గారితోనే చేయాలని గుడ్డిగా ఫిక్స్ అయ్యాను. ముందు ఆయన్నే అడుగుదాం. ఆయన కుదరదు అంటే చూద్దాంలే అని అనుకునేవాడ్ని. కానీ నా ఈ కలను మా నిర్మాత రూపేశ్ గారు నిజం చేశారు. ఇదే కథను చాలా వద్దకు తీసుకెళ్లి వినిపించాను. కానీ రాజా గారు నీ కోసం ఎందుకు వస్తారు? అని అంతా అడిగేవారు. కానీ రూపేశ్ మాత్రం ప్రయత్నిద్దాం అని అన్నారు. నేను రాజా గారికి రెండు నిమిషాలు కూడా కథ చెప్పలేదు. ఆయన వెంటనే ఓకే అన్నారు. అసలు నేను చెప్పిందాంట్లో ఆయనకు ఏం అర్థమైందో ఆ దేవుడికే తెలియాలి. ఈ భూమ్మీద ఉన్న దర్శకుల్లోనే నేనే చాలా లక్కీ పర్సన్ అని అనిపిస్తుంటుంది. 'షష్టిపూర్తి' చిత్రం ఎప్పటికీ అలా నిలిచిపోతుంది. ఈ చిత్రంలో ఎంతో అద్భుతమైన మ్యూజిక్ ఉంది. ఈ చిత్రానికి రాజా గారే హీరో. ఇదొక మ్యూజికల్ ఫిల్మ్. ఈ మూవీలో ఆరు పాటలు అద్భుతంగా వచ్చాయి. రాజా గారితో పని చేసిన ఈ అనుభవాన్ని జీవితాంతం గుర్తు పెట్టుకుంటాను.

చైతన్య ప్రసాద్ : రాజా గారితో పని చేసిన అనుభవం మీ మాటల్లో చెప్పండి?

హీరో, నిర్మాత రూపేశ్ : రాజా గారి వద్దకు వెళ్తున్నామంటేనే చాలా భయంగా అనిపించింది. మా లాంటి కొత్త వారిని కూడా ఎంతో గొప్పగా ప్రేమించి సపోర్ట్ చేశారు. ఆయనతో పని చేయడం మా అదృష్టం. మా ఈ 'షష్టిపూర్తి' జర్నీని ఎప్పటికీ మర్చిపోలేను.

చైతన్య ప్రసాద్ : 'షష్టిపూర్తి' కూడా రాజా గారి స్టూడియోలోనే ప్రారంభమైంది కదా?

పవన్ ప్రభ : నాకు రాజా గారి స్టూడియో అంటే గుడి. అలాంటప్పుడు గుడిలోనే కదా నా సినిమాను ప్రారంభించాలి. నా సినిమాకు మ్యూజిక్ ఇస్తానని రాజా గారు వరం ఇచ్చారు.

చైతన్య ప్రసాద్ : రాజా గారి బాణీకి కీరవాణి గారితో పాట రాయించారు.. ఆ అనుభవం గురించి చెప్పండి?

పవన్ ప్రభ : 'షష్టిపూర్తి' చిత్రంలో ఓ క్లిష్టమైన సందర్భం ఉంటుంది. ఒకే సారి మంచి చెప్పాలి.. చెడు గురించి చెప్పాలి. అలాంటి ఓ సందర్భానికి కీరవాణి గారు పాట రాస్తే బాగుంటుందని నాకు అనిపించింది. రాజా గారు ఇచ్చిన బాణీని, ఆ స్థాయికి తగ్గట్టుగా రాయడం కీరవాణి గారి వల్ల సాధ్యం అవుతుందని నేను అనుకున్నాను. కీరవాణి గారు రాసిన పాటల్లో 'కన్నా నిదురించరా' అనే పాట నాకు చాలా ఇష్టం. నేను ఈ 'షష్టిపూర్తి' సినిమాలోని ప్రతీ రీల్‌ను రాజా గారితోనే చూశాను. ఆ అదృష్టం నాకే దక్కినట్టుంది.

చైతన్య ప్రసాద్ : మీరు ఒకే ట్యూన్ ఇస్తారని.. మీరు చాలా నిరంకుశంగా ఉంటారనే ప్రచారం జరుగుతుంటుంది.



కానీ మాకు మాత్రం ఎప్పుడూ అలా అనిపించలేదు? ఆ ప్రచారం ఎందుకు వచ్చింది?

ఇళయరాజా : 'దళపతి' టైంలో మణిరత్నంకి 'సుందరి నేనే నువ్వంటా' అనే పాటకి ట్యూన్ ఇచ్చాను. మణిరత్నం ఏమనుకున్నాడో ఏమో గానీ.. ఇంకో ట్యూన్ ట్రై చేద్దామా? అని అడిగాడు. మణి ఈ ట్యూన్‌ను మాత్రం అస్సలు మిస్ అవ్వకు అని చెప్పాను. అంతే అంటారా? అని మణిరత్నం అన్నారు. అంతే అని అని నేనూ అన్నాను. అలా ఎప్పుడైనా జరిగి ఉండొచ్చు. ఒకే ట్యూన్ ఇస్తాడని ప్రచారం జరిగి ఉండొచ్చు. కానీ ఓ గొప్ప ట్యూన్, కలకాలం నిలిచే పాట మిస్ అవ్వొద్దని అలా చెబుతుంటాను.

చైతన్య ప్రసాద్ : ఒకే సారి మీరు పదుల చిత్రాలకు పని చేస్తుండేవారు? ఆ ఒత్తిడిని ఎలా భరించేవారు?

ఇళయరాజా : దీపావళి సీజన్ వస్తుందంటే డజన్ చిత్రాలు రిలీజ్ అవుతుండేవి. ఆ డజన్ చిత్రాలకి కూడా నేనే మ్యూజిక్ ఇస్తుండేవాడ్ని. ఇక రీ రికార్డింగ్, బీజీఎం పనులన్నీ కూడా మూడు రోజుల్లోనే పూర్తి చేసేవాడ్ని. అలా ఒకసారి మూడు చిత్రాలను పూర్తి చేయాల్సి వచ్చింది. అందుకోసం మూడు స్టూడియోల్ని బుక్ చేశాను. మూడు టీంలను పెట్టుకుని ప్రాక్టీస్ చేయించాను. మూడు డిఫరెంట్ జానర్ చిత్రాలను.. మూడు రోజుల్లోనే ఫినిష్ చేశాను. ఇప్పటికీ ఆ మూడు సినిమాలు చూస్తే ఒక దాంట్లోని మ్యూజిక్ ఇంకో దాంట్లో కనిపించదు.

పవన్ ప్రభ : మీరు మొదటి సారిగా రాజా గారి సంగీతాన్ని పాటను రచించారు కదా? ఆ అనుభూతిని చెప్పండి?

చైతన్య ప్రసాద్ : నేను లిరిసిస్ట్‌గా కెరీర్ ప్రారంభించినప్పటి నుంచీ రాజా గారికి పాట రాయాలని అనుకుంటూ ఉండేవాడిని. కానీ మీరు కథ చెప్పడానికి వచ్చినప్పుడు.. రాజా గారి సంగీతసారథ్యం అని చెప్పినప్పుడు నేను నమ్మలేదు. అలా నా వద్దకు చాలా మంది చెప్పారు కానీ అవేవీ జరగలేదు. మీరు టికెట్ వేసి చెన్నైకి తీసుకెళ్లి ఆయన ముందు కూర్చోబెట్టినప్పుడు నమ్మాను. రాజా గారి స్టూడియోలోకి వెళ్తుంటే గర్భ గుడిలోకి వెళ్లినట్టు అనిపించింది. రాజా గారికి చరణ్ గారు, యువన్ గారు మొదటి సారిగా పాటలు పాడారు. 'షష్టిపూర్తి' టీం నాకు ఇచ్చిన వరం ఇది

# గద్దర్ అవార్డుల్లో సత్తా చాటిన 'కమిటీ కుర్రోళ్లు'

## సంతోషం వ్యక్తం చేసిన నిహారి కొణిదెల, యదు వంశీ

నటి, నిర్మాత నిహారిక కొణిదెలకు సినిమా పట్ల ఉండే అభిరుచి అందరికీ తెలిసిందే. నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా ఆగస్టు 9, 2024న విడుదలై మంచి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. థియేటర్, ఓటీటీ ఇలా అన్ని చోట్లా 'కమిటీ కుర్రోళ్లు' చిత్రానికి మంచి ఆదరణ లభించింది. తాజాగా ఈ చిత్రం మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. తెలంగాణ ప్రభుత్వం ఈరోజు ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో రెండు ప్రతిష్టాత్మకమైన అవార్డులను గెల్చుకుంది.

'కమిటీ కుర్రోళ్ళు' చిత్రానికి జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డు వచ్చింది. అంతే కాకుండా దర్శకుడు యధు వంశీ ఉత్తమ తొలి దర్శకుడి అవార్డును కూడా అందుకున్నారు. 14 ఏళ్ల తరువాత తెలంగాణ ప్రభుత్వం ఇలా రాష్ట్ర అవార్డుల్ని ప్రకటించింది. గద్దర్ పేరిట ఇవ్వనున్న ఈ అవార్డుల్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.

అంతా కొత్త వారితో ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా నిహారి కొణిదెల 'కమిటీ కుర్రోళ్లు' సినిమాను అద్భుతంగా నిర్మించారు. నిర్మాణం పట్ల, సినిమా పట్ల ఆమె అంకితభావాన్ని ఈ చిత్రం చాటి చెప్పింది. ఈ చిత్రం ఆమె కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచింది. ఇలా తన చిత్రం రెండు రాష్ట్ర అవార్డుల్ని సాధించడంతో నిహారిక కొణిదెల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఈ మేరకు నిహారిక మాట్లాడుతూ .. 'మా చిత్రం 'కమిటీ కుర్రోళ్లు' గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2024లో రెండు అవార్డులను గెలుచుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. మా సినిమాను గుర్తించినందుకు గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, సినిమాటోగ్రఫీ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్రెడ్డి గారు, మొత్తం జ్యూరీకి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే మిగతా విజేతలందరికీ హృదయపూర్వక అభినందనలు' అని అన్నారు.



తొలి చిత్రంతోనే దర్శకుడిగా యదు వంశీ తన మార్క్ క్రియేట్ చేసుకున్నారు. స్నేహం, కుల వివక్ష, సామాజిక న్యాయం అనే ఇతివృత్తాలను తీసుకుని ఓ చక్కటి ఆహ్లాదకరమైన సినిమాను తెరకెక్కించారు. ఈ సున్నితమైన అంశాలను ఆకర్షణీయంగా, ఆలోచింపజేసే రీతిలో ప్రజంట్ చేయగల అతని సామర్థ్యమే అతనికి ఉత్తమ డెబ్యూ దర్శకుడిగా అవార్డును తెచ్చిపెట్టింది.

ఈ విజయంపై యదు వంశీ స్పందిస్తూ .. 'సినిమా రంగంలో యువ, నూతన ప్రతిభను ప్రోత్సహించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ అవార్డులు నిస్సందేహంగా చాలా మంది యువ నటులు, చిత్రనిర్మాతలు, నిర్మాతలు, సాంకేతిక నిపుణుల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. నాకు, నా బృందానికి ఈ గౌరవాన్ని అందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి గారు, జయసుధ గారు, గౌరవనీయులైన జ్యూరీ సభ్యులందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదాలు. ఈ గుర్తింపు మాకు చాలా ప్రేరణనిస్తుంది, ఇంకా అర్థవంతమైన కథలను చెబుతూనే ఉండటానికి స్ఫూర్తినిస్తుంది. మిగతా విజేతలందరికీ మరోసారి అభినందనలు' అని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి ప్రాంతం నేపథ్యంలో తీసిన 'కమిటీ కుర్రోళ్ళు' అక్కడి ప్రేమ, ఆప్యాయతలు, అనుబంధాలను చక్కగా చూపిస్తుంది. ఈ చిత్రంలో సందీప్ సరోజ్, త్రినాథ్ వర్మ, పి. సాయి కుమార్, గోపరాజు రమణ, రాధ్య, ప్రసాద్ బెహరా, మణికంఠ పరసు, లోకేష్ కుమార్ పరిమి, యస్వంత్ పెండ్యాల వంటి వారు కీలక పాత్రల్లో నటించి మెప్పించారు.

పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్లపై పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక ఈ మూవీని నిర్మించారు. ఎదురురోలు రాజు సినిమాటోగ్రఫర్‌గా, అనుదీప్ దేవ్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పని చేశారు. మన్యం రమేష్ ప్రొడక్షన్ వ్యవహారాల్ని చూసుకున్నారు. కమిటీ కుర్రోళ్లు బృందం మొత్తం తెలంగాణ ప్రభుత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రభావవంత మైన చిత్రాలను అందిస్తూ తమ ప్రయాణాన్ని కొనసాగిస్తామని టీం హామీ ఇచ్చింది.

# 'దాసి' చిత్రమే ఓ అనుభవం

చైతన్య ప్రసాద్ : 'దాసి' చిత్ర అనుభవాల్ని పంచుకుంటారా?

అర్చన : 'దాసి' చిత్రమే ఓ అనుభవం. అది చాలా బోల్డ్ సినిమా, బోల్డ్ కారెక్టర్. ఘడిల్లో దాసి అనే వాళ్లు ఉండేవారు. కోడళ్లుగా వచ్చే వారు దాసిలని తెచ్చుకునేవారు. అలా వచ్చిన దాసిలపై అక్కడి మగవాళ్లంతా అత్యాచారాలు చేస్తుండేవారు. దాసి జీవితం అనేది చాలా భయంకరంగా ఉండేది. ఆ పాత్రను చాలా బోల్డ్‌గా చేయాల్సి వచ్చింది. బి. నర్సింగ్ రావు గారు సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు. ఆ టైంలో దర్శకులు ఏం చెబితే అది కళ్లు మూసుకుని చేసేవాళ్లం.

చైతన్య ప్రసాద్ : మీరు జాతీయ ఉత్తమ నటి, పెద్ద హీరోయిన్ కదా.. సెట్స్‌లో ఎలా ఉండేవాళ్లు?

అర్చన : హీరోయిన్ అవ్వకంటే ముందు నేను ఒక సాధారణ వ్యక్తిని. నేను మిడిల్ క్లాస్ నుంచి వచ్చాను. ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌కి వెళ్లాలంటే రెండు బస్సులు మారి వెళ్లేదాన్ని. హీరోయిన్‌గా మారిన తరువాత కూడా అదే పద్దతిని అవలభించాను. నేను లైఫ్ స్టైల్‌ని ఎప్పుడూ మార్చుకోలేదు. అవార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి.. సక్సెస్ వస్తుంది.. పోతుంటుంది.. కానీ నేను నా ఐడెంటిటీని ఎప్పుడూ వదులుకోలేదు. ఈ ప్రపంచంలో నేనేమీ గొప్పదాన్ని కాదు.

చైతన్య ప్రసాద్ : మీ హాబీస్ ఏంటి?

అర్చన : నాకు మ్యూజిక్ అంటే ఇష్టం. ఇప్పుడిప్పుడు మళ్లీ నటన మీద ఫోకస్ పెడుతున్నాను. ఇది ఏమీ నేను రీ ఎంట్రీ అనుకోవడం లేదు. నాకు నచ్చిన పాత్రలను మాత్రమే చేస్తున్నారు. ప్రస్తుతం తమిళంలో నాలుగైదు ప్రాజెక్టులు చేస్తున్నాను.

చైతన్య ప్రసాద్ : మీ అసలు పేరు ఏంటి?

అర్చన : నా అసలు పేరు సుధ. నేను ఇండస్ట్రీలోకి వచ్చే సరికి జయ సుధ అక్క చాలా పాపులర్ హీరోయిన్. తెలుగులో ఆమె స్టార్ హీరోయిన్. అందరూ ఆమెను సుధ అని పిలుస్తుండేవారు. సుధా అనే పేరుతో మళ్లీ నేను ఇండస్ట్రీలోకి రావాలని అనుకోలేదు. అంత ఫేమస్ అయిన సుధక్క పేరులో నాకు ఓ భాగం వద్దు అని, నాకంటూ గుర్తింపు ఉండాలని బాలు మహేంద్ర గారిని పేరు విషయం గురించి అడిగాను. నా మాటలతో ఆయన కదిలిపోయారు. నీ సీనియర్ ఆర్టిస్ట్ మీద ఇంత గౌరవం ఉంది అని బాలు మహేంద్ర గారు చాలా గ్రేట్‌గా ఫీల్ అయ్యారు. ఆ తరువాత నాకు అర్చన అని బాలు మహేంద్ర గారు కొత్త పేరు పెట్టారు. జయసుధ గారికి జాతీయ అవార్డు రావాలని అనుకుంటే.. ఇప్పటికే ముప్పై, నలభై అవార్డులు వచ్చి ఉండాలి. ఆవిడ సహజనటి. ఆమె మన గుండెల్లో ఎప్పటికీ నిలిచే ఉంటారు.

చైతన్య ప్రసాద్ : బాలు మహేంద్ర గారి వర్కింగ్ స్టైల్ ఎలా ఉండేది?

అర్చన : ఒక రోజు సెట్‌లో ఒక లైట్ రాలేదు. సహజంగా లైట్ ఎక్కడ వచ్చిందో.. అక్కడికే తీసుకెళ్లి షూటింగ్ చేశారు. 'వీడు' సినిమాలో ఇంటిని కట్టే సీన్‌లో పునాది వేయాలి. ఆ రోజు సీన్‌లో ఉదయం ఆరు గంటలకు ఎండ తీవ్రంగా స్టార్ట్ అయింది. ఏడున్నరకి మేఘాలు వచ్చాయి. చీకటి పడింది. సాయంత్రం ఆ రుగ ంట లు అన్నట్టుగా మారింది. వర్షం పడుతుంది.. ఇక షూటింగ్ ఉండదు అని తెలిసీ తెలియని చిన్నతనంలో అనేశాను. ఆయన కెరీర్‌లో మొదటి సినిమా అది. మొదటి రోజే అలా వర్షం పడింది. ఆ వర్షంలోనే సినిమాను సహజంగా తీశారు. ఆయన నేచర్‌తో మమేకమై సినిమాను తీస్తుంటారు.

చైతన్య ప్రసాద్ : జాతీయ అవార్డులు వచ్చినప్పుడు ఎలాంటి ఫీలింగ్ కలిగింది?

అర్చన : శ్యామ్ బెనెగళ్ అధ్యక్షుడిగా ఉన్న టైంలో నాకు జాతీయ అవార్డు వచ్చింది. అసలు ఈ జాతీయ అవార్డులు ప్రారంభించిన తరువాత మొదటి సారి నాకు 'వీడు'

> నా అసలు పేరు సుధ. నేను ఇండస్ట్రీలోకి వచ్చే సరికి జయ సుధ అక్క చాలా పాపులర్ హీరోయిన్. తెలుగులో ఆమె స్టార్ హీరోయిన్. అందరూ ఆమెను సుధ అని పిలుస్తుండేవారు.

సినిమాకు, కమల్ హాసన్‌కు 'నాయగన్'కు ఉత్తమ నటి, ఉత్తమ నటుడు అవార్డులు వచ్చాయి. అవన్నీ ఓ రికార్డులు. అప్పటికే కమల్ హాసన్ ఎన్నో వందల సినిమాలు చేశారు. నేను మాత్రం ఐదారు చిత్రాలు చేసే ఉన్నాను. గొప్ప గొప్ప ఆర్టిస్టులున్నా కూడా నాకు జాతీయ అవార్డు వచ్చింది.

చైతన్య ప్రసాద్ : మీలాంటి గొప్ప వారితో కలిసి పని చేసే అవకాశం నాకు వచ్చింది. ఇలాంటి గొప్ప సినిమాను రూపేశ్ అద్భుతంగా నిర్మించాడు. ఆయనకు సక్సెస్ రావాలని ఆశీర్వదించండి

అర్చన : రూపేశ్‌కు సినిమా పట్ల చాలా ప్యాషన్ ఉంది. నాకు రూపేశ్ ఓ కొడుకులా మారిపోయాడు. అలాంటి వ్యక్తికి ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలి. మంచి లాభాలు రావాలి.

నిర్మాత, హీరో రూపేశ్ : ఈ చిత్రంతో మా అమ్మ అర్చన గారికి మూడో సారి జాతీయ అవార్డు వస్తుంది.



# మైత్రీ మూవీ మేకర్స్, ఫణీంద్ర నర్సెట్టి & అనంతిక సనీల్‌కుమార్ '8 వసంతాలు' జూన్ 20న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8



వసంతాలు' ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్-సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని,వై రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోందని ప్రోమోలు ప్రామిస్ చేశాయి. మేకర్స్ ఈ మాన్సూన్ సీజన్‌లో సినిమాని థియేటర్స్ లోకి తీసుకురావడానికి సిద్ధమయ్యారు. జూన్ 20న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. హృదయాన్ని కదిలించే ప్రేమ గాథ మరో మూడు వారాలలో ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని పంచబోతోంది.

రిలీజ్ డేట్ పోస్టర్‌లో అనంతిక సనీల్‌కుమార్ బ్యూటీఫుల్ గా వున్నారు. అద్భుతమైన చీరలో ఆమె ఎలిగెంట్ గా కనిపించారు. ఆమె జుట్టులో గులాబీ ఆమె లుక్, క్యారెక్టర్ నేచర్ ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది.

వరుస మ్యూజికల్ హిట్స్ ని అందిస్తున్న హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ చిత్రానికి మ్యూజిక్ సమకూరుస్తున్నారు. ఈ చిత్రానికి మ్యూజిక్ పరంగా చాలా ప్రాముఖ్యత ఉంటుంది. విశ్వనాథ్ రెడ్డి డీఓపీ గా వర్క్ చేస్తున్నారు. అరవింద్ ములే ప్రొడక్షన్ డిజైన్‌ను, శశాంక్ మాలి ఎడిటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. మేకర్స్ రెగ్యులర్ అప్‌డేట్స్ తో దూకుడుగా ప్రమోషన్స్ చేయడానికి రెడీ అవుతున్నారు.

# యాష్ vs రణబీర్: రామాయణంలో భారీ యాక్షన్ మొదలైంది

భారతీయ సినీ ప్రపంచంలో అతి ప్రతిష్టాత్మకంగా మారిన మైతీహాసిక చిత్రం 'రామాయణం' ఇప్పుడు మరింత అంచనాలను పెంచింది. ప్రముఖ నటుడు, నిర్మాత 'రాకింగ్ స్టార్ యాష్' ఈ భారీ ప్రాజెక్టులో రావణుని పాత్రలో కనిపించబోతుండగా, హాలీవుడ్‌కు చెందిన ప్రఖ్యాత స్టంట్ డైరెక్టర్ గై నోరిస్‌తో కలిసి యాక్షన్ సన్నివేశాలపై పని చేస్తున్నారు.


గై నోరిస్ గతంలో 'మాడ్ మ్యాక్స్: ఫ్యూరీ రోడ్', 'ది సుసైడ్ స్క్వాడ్' వంటి హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ చిత్రాలకు స్టంట్ దర్శకత్వం వహించారు. ఇప్పుడు ఆయన 'రామాయణం' కోసం ప్రత్యేకంగా భారతదేశానికి వచ్చి యాక్షన్ సన్నివేశాల రూపకల్పనలో నిమగ్నమయ్యారు. ఈ చిత్రం, భారతీయ పౌరాణిక గాథను ప్రపంచస్థాయిలో ఆవిష్కరించేందుకు రూపొందించబడుతోంది.

యాష్ ఈ సినిమాలో నటుడిగా మాత్రమే కాకుండా సహనిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. చిత్రీకరణ మొదలైనప్పటి నుంచే యాష్ సృజనాత్మకంగా పూర్తిగా చొరవ చూపుతూ, ప్రతి అంశంలో భాగస్వామిగా మారారు. ఆయన పాత్ర యాక్షన్‌తో నిండినది, మరియు రామాయణంలోని రావణుడిని మరింత శక్తివంతంగా, కొత్త కోణంలో చూపించేందుకు ప్రత్యేక శ్రమ తీసుకుంటున్నారు.

తాజాగా విడుదలైన సెట్స్ ఫోటోల్లో యాష్ ఒక శక్తివంతమైన, యుద్ధ సిద్ధంగా కనిపిస్తూ ఆకట్టుకున్నారు. ఆయన శారీరక రూపాంతరం రావణుని పాత్రకు పూర్తి న్యాయం చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఈ మైతీహాసిక చిత్రానికి నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా, నమిత్ మల్హోత్రా (ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్) మరియు యాష్ (Monster Mind Creations) కలిసి నిర్మిస్తున్నారు. రణబీర్ కపూర్ కూడా ఇందులో ముఖ్య పాత్రలో కనిపించనున్నారు.'రామాయణం – పార్ట్ 1' దీపావళి 2026లో విడుదల కానుండగా, రెండవ భాగం దీపావళి 2027లో ప్రేక్షకుల ముందుకు రానుంది. భారతీయ సినిమాకు ఇది ఒక మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది.

సినిమా ఫ్యాన్స్‌కు ఇది ఒక గ్రాండ్ విజువల్ ట్రీట్‌గా మారనుంది!



# రామాయణం యాక్షన్ సీన్స్

భారతీయ సినీ ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఇతిహాసిక చిత్రం 'రామాయణం' . ప్రముఖ నటుడు, నిర్మాత రాకింగ్ స్టార్ యశ్ ఈ భారీ ప్రాజెక్టులో రావణుని పాత్రలో కనిపించబోతుండగా, రాముడిగా రణబీర్ సింగ్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా కోసం హాలీవుడ్‌కు చెందిన ప్రఖ్యాత స్టంట్ డైరెక్టర్ గై నోరిస్ యాక్షన్ సీన్స్ చిత్రీకరిస్తున్నారు. గై నోరిస్ గతంలో 'మాడ్ మ్యాక్స్: ఫ్యూరీ రోడ్', 'ది సుసైడ్ స్క్వాడ్' వంటి హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ చిత్రాలకు స్టంట్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పుడు ఆయన 'రామాయణం' కోసం ప్రత్యేకంగా భారతదేశానికి వచ్చి యాక్షన్ సన్నివేశాల రూపకల్పనలో నిమగ్నమయ్యారు. ఈ చిత్రం, భారతీయ పౌరాణిక గాథను ప్రపంచస్థాయిలో ఆవిష్కరించేందుకు రూపుదిద్దుకుంటోంది. యశ్ ఈ సినిమాలో నటుడిగా మాత్రమే కాకుండా సహనిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. చిత్రీకరణ మొదలైనప్పటి నుంచే యశ్ సృజనాత్మకంగా పూర్తిగా చొరవ చూపుతూ, ప్రతి అంశంలో భాగస్వామిగా మారారు. తాజాగా మేకర్స్ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించిన చిత్రీకరణ ఫోటోలను విడుదల చేశారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756